వరుసగా మూడవ ఏడాది..
"వైఎస్సార్ ఆసరా"
మూడవ విడతగా రూ. 6,419.89 కోట్ల ఆర్థిక సాయాన్ని నేటి నుండి ఏప్రిల్ 5 వరకు 10 రోజుల పాటు పండగ వాతావరణంలో అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి ఏలూరు జిల్లా దెందులూరులో నేడు శ్రీకారం చుట్టనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
25-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 53, పేజీలు : 12 వెల : 6.50

వరుసగా మూడవ ఏడాది..
"వైఎస్సార్ ఆసరా"
నేడు అందిస్తున్న రూ. 6,419.89 కోట్లతో కలిపి "వైఎస్సార్ ఆసరా" క్రింద ఇప్పటివరకు మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 19,178 కోట్లు..

## సంక్షేమం, సామాజిక న్యాయం, సాధికారత - జగనన్న ప్రభుత్వంలో మహిళలే మహారాణులు..

మాతృమూర్తులకు బిడ్డగా, ఆడపడుచులకు అన్నగా.. వేసే ప్రతి అడుగులోను, చేసే ప్రతి ఆలోచనలోనూ మహిళా పక్షపాతమే..

### వరుసగా మూడవ ఏడాది..

# "వైఎస్సార్ ఆసరా"





ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**

గత ప్రభుత్వం రుణాలు కట్టొద్దు పొదుపు సంఘాల తరపున మేమే చెల్లిస్తామని 2014లో హామీ ఇచ్చి ఎగ్గొట్టిన కారణంగా..

.. రాష్ట్రవ్యాప్తంగా చితికిపోయిన దాదాపు 7.98 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని సుమారు 78.94 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఊరటనిస్తూ.. 4 వాయిదాల్లో అదే అక్కచెల్లెమ్మలకు 2019 ఎన్నికల నాటికి SLBC తుది జాబితా ప్రకారం ఉన్న రూ. 25,571 కోట్ల రుణాన్ని తామే చెల్లిస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ, ఇప్పటికే 2 విడతల్లో రూ. 12,758 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించిన జగనన్న ప్రభుత్వం..

నేడు అందిస్తున్న రూ. 6,419.89 కోట్లతో కలిపి "వైఎస్సార్ ఆసరా" క్రింద ఇప్పటివరకు మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 19,178 కోట్లు

**ఇప్పుడు మూడవ విడతగా రూ. 6,419.89 కోట్ల ఆర్థిక సాయాన్ని నేటి నుండి ఏప్రిల్ 5 వరకు 10 రోజుల పాటు పండగ వాతావరణంలో 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమానికి ఏలూరు జిల్లా దెందులూరులో నేడు శ్రీకారం చుట్టనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..**

గత ప్రభుత్వం ఒక వైపు రుణాలు మాఫీ చేస్తామని చేయకపోగా, అక్టోబర్ 2016 నుండి సున్నా వడ్డీ పథకాన్ని సైతం ఎగ్గొట్టి రద్దు చేయడంతో అప్పులు తడిసి మోపెడయ్యాయి. సుమారు రూ. 3,036 కోట్ల వడ్డీని అక్కచెల్లెమ్మలే బ్యాంకులకు అపరాధ వడ్డీతో సహా చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడింది. తద్వారా "ఎ" గ్రేడ్ లో ఉన్న సంఘాలు కూడా "సి", "డి" గ్రేడ్ ల్లోకి పడిపోయాయి.. NPAలు 18.36 శాతానికి చేరాయి..

జగనన్న ప్రభుత్వంలో "వైఎస్సార్ ఆసరా", "వైఎస్సార్ సున్నావడ్డీ"ల ద్వారా లబ్ధి పొందిన అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాలు తిరిగి క్రియాశీలకంగా మారడంతో నిరర్థక ఆస్తులు (NPA) కూడా అప్పట్లో ఉన్న18.36 శాతం నుండి 0.45 శాతానికి తగ్గాయి.. 99.55 శాతం రికవరీతో అక్కచెల్లెమ్మల ముఖాల్లో మళ్లీ చిరునవ్వులు విరబూసాయి..




## అమ్మ కడుపులోని బిడ్డ నుండి...
## ఆప్యాయంగా ఆశీర్వదించే అవ్వల వరకు..
## అక్కచెల్లెమ్మలకు అన్ని దశల్లోనూ
## అండగా నిలచి ఆదుకొంటున్న జగనన్న ప్రభుత్వం..

- గర్భవతులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ కొరకు "వైఎస్సార్ సంపూర్ణ పోషణ" ద్వారా సంపూర్ణ పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం పంపిణీ..
- మనబడి "నాడు - నేడు" ద్వారా కౌమార బాలికల ఆత్మగౌరవం నిలబెట్టేలా పాఠశాలల్లో ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు రూపురేఖలు మారిన ప్రభుత్వ బడులు..
- "స్వేచ్ఛ" పథకం ద్వారా కిశోర బాలికలకు ఉచితంగా శానిటరీ నాప్ కిన్స్ పంపిణీ..
- మహిళల భద్రత కోసం దిశయాప్, దిశ పోలీస్ స్టేషన్లు, గ్రామ/వార్డు సచివాలయాలలో మహిళా పోలీసులు..
- పేద తల్లిదండ్రులు తమ పిల్లలను కనీసం 10వ తరగతి వరకు చదివించి, వారి వివాహాన్ని గౌరవ ప్రదంగా జరిపించేలా ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల ఆడపిల్లలకు "వైఎస్సార్ కళ్యాణమస్తు", ముస్లిం మైనార్టీ వర్గాల ఆడపిల్లలకు "వైఎస్సార్ షాదీ తోఫా" ద్వారా ఆర్థిక సాయం..
- అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా అక్కచెల్లెమ్మల పేరు మీదే ఇళ్లపట్టాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్లు.. ఇప్పటికే 30.76 లక్షల ఇళ్ల స్థలాల పంపిణీ. 22 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం.. తద్వారా ప్రతి అక్కచెల్లెమ్మకు రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు లబ్ధి..
- 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు పిల్లలను బడికి పంపే పేద తల్లులకు " జగనన్న అమ్మఒడి " ద్వారా ఏటా రూ.15,000 ఆర్థిక సాయం..
- ఆర్థికాభివృద్ధి, సాధికారతే లక్ష్యంగా "వైఎస్సార్ ఆసరా".. గత ప్రభుత్వం మాఫీ చేస్తానని ఎగ్గొట్టిన దాదాపు రూ. 25 వేల కోట్ల రుణ బకాయిలను నాలుగు వాయిదాల్లో చెల్లిస్తూ పొదుపు సంఘాల్లోని అక్కచెల్లెమ్మలను అప్పుల ఊబి నుండి బయటకు తీసుకొచ్చి, తమ కాళ్ల మీద తాము నిలబడేలా చేయూత అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..
- అక్కచెల్లెమ్మల రుణాలపై వడ్డీ భారాన్ని జగనన్న ప్రభుత్వమే భరిస్తూ "వైఎస్సార్ సున్నా వడ్డీ" పథకం..
- 45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద అక్కచెల్లెమ్మలకు ఏటా రూ.18,750 చొప్పున నాలుగేళ్ళలో అదే అక్కచెల్లెమ్మలకు రూ. 75,000 అందిస్తూ వారికి జీవనోపాధి అవకాశాలు కూడా కల్పించి వారి కాళ్ళపై వారు నిలబడేలా "వైఎస్సార్ చేయూత" ద్వారా తోడ్పాటు..
- 45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల్లోని పేద అక్కచెల్లెమ్మలకు 5 ఏళ్ళపాటు ఏటా రూ.15,000 చొప్పున రూ. 75,000 ఆర్థిక సాయం అందించే "వైఎస్సార్ కాపు నేస్తం"..
- "వైఎస్సార్ ఈబీసీ నేస్తం" ద్వారా 45 నుండి 60 ఏళ్లలోపు ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమ లతో పాటు ఇతర ఓసీ వర్గాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలకు (ఈబీసీ) 3 ఏళ్లపాటు ఏటా రూ. 15,000 చొప్పున రూ. 45,000 అందజేత..
- వితంతువులు, ఒంటరి మహిళలు, 60 ఏళ్లు పైబడిన అవ్వలకు "వైఎస్సార్ పెన్షన్ కానుక" అందిస్తున్నాం.. దేశంలో ఎక్కడా లేని విధంగా తోడుగా నిలబడుతూ..
- ఇవి కాక జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన ఆర్థిక సాయం తల్లుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా వారి బిడ్డల ఉజ్వల భవితకు భరోసా కల్పిస్తున్న జగనన్న ప్రభుత్వం..
- బెల్టు షాపుల రద్దు ద్వారా అక్కచెల్లెమ్మల కుటుంబాల్లో సుఖశాంతులు..

**ఇది జగనన్న ప్రభుత్వం.. మహిళా పక్షపాత ప్రభుత్వం...**

అక్కచెల్లెమ్మలు వారి కాళ్ళ మీద వారు నిలబడేటట్టుగా చేసి, వారి జీవనోపాధి మెరుగుపడేలా.. అమూల్, హిందూస్తాన్ యూనిలివర్, ఐ.టి.సి., పి & జి, అల్లానా, అజియో రిలయన్స్, గ్రామీణ వికాస కేంద్రం, టేనేజర్, కాల్‌గుడి, జియాన్, నినె, ఇర్మా, అయేకార్ట్, మహేంద్ర & ఖేతి వంటి వ్యాపార దిగ్గజాలతో, బ్యాంకులతో ఒప్పందాలు చేసుకొని వారికి చక్కటి వ్యాపార మార్గాలు చూపించడంతో పాటు ఆసరా, చేయూత, సున్నా వడ్డీ వంటి పథకాలతో సుస్థిరమైన ఆర్థికాభివృద్ధికి బాటలు వేసిన జగనన్న ప్రభుత్వం..

కార్పొరేట్ సంస్థలు, బ్యాంకులతో అనుసంధానం చేసి జగనన్న ప్రభుత్వం అందించిన సహకారంతో ఇప్పటి వరకు 9,86,616 మంది అక్కచెల్లెమ్మలు కిరాణా దుకాణాలు, ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకల పెంపకం, వస్త్ర వ్యాపారం తదితర వ్యాపారాలు చేపట్టి నెలకు రూ. 7,000 నుండి రూ.10,000ల వరకు అదనపు ఆదాయం పొందుతున్నారు..
అమూల్ తో ఒప్పందం కారణంగా మార్కెట్‌లో పోటీ పెరిగి లీటర్ పాలపై రూ. 5 నుండి రూ.15 వరకు అదనపు ఆదాయం...

### అక్కచెల్లెమ్మలకు ఉద్యోగ, రాజకీయ సాధికారత

- వాలంటీర్ ఉద్యోగాలు 2.65 లక్షల మందికి ఇస్తే వీరిలో 1.33 లక్షల మంది మహిళలే.. 1.34 లక్షల గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగాల్లో సైతం 51 శాతం మహిళలకే..
- రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు, కాంట్రాక్టుల్లో ఏకంగా చట్టం చేసి మరీ 50 శాతం మహిళలకే కేటాయింపు.. నామినేటెడ్ కార్పొరేషన్ చైర్‌పర్సన్లు గా 51 శాతం మహిళలకే.. డైరెక్టర్, మార్కెట్ యార్డు కమిటీ చైర్‌పర్సన్, రాజకీయ నియామకాల్లో 50% పైగా పదవులు అక్కచెల్లెమ్మలకే..
- శాసన మండలిలో తొలిసారిగా డిప్యూటీ చైర్‌పర్సన్‌గా మహిళకు అవకాశం.. కేబినెట్ లో ఉప ముఖ్యమంత్రిగా, హోం మంత్రిగా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు అవకాశం..
- జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, వార్డు మెంబర్, మున్సిపల్ చైర్‌పర్సన్, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ పదవుల్లో 50-60% పైగా మహిళలకే..

### వివిధ పథకాల ద్వారా అక్కచెల్లెమ్మలకు గత 45 నెలల్లో మన జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి...

| పథకం పేరు | మహిళా లబ్ధిదారులు | లబ్ధి మొత్తం (రూ. కోట్లలో) |
|---|---|---|
| **DBT (Direct Benefit Transfer)** | | |
| జగనన్న అమ్మ ఒడి | 44,48,865 | 19,674.34 |
| వైఎస్సార్ కాపు నేస్తం | 3,56,143 | 1,518.03 |
| వైఎస్సార్ చేయూత | 26,39,703 | 14,129.12 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ (SHG) | 1,02,16,410 | 3,615.28 |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 33,689 | 225.95 |
| వైఎస్సార్ ఆసరా | 78,94,169 | 19,178.17 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 41,77,406 | 40,094.15 |
| వైఎస్సార్ రైతు భరోసా | 22,00,177 | 11,366.08 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 6,68,348 | 1,030.80 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 7,38,760 | 183.46 |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 5,55,500 | 477.95 |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 2,398 | 8.45 |
| జగనన్న వసతి దీవెన | 22,57,094 | 3,363.05 |
| జగనన్న విద్యా దీవెన | 26,98,728 | 9,947.84 |
| వైఎస్సార్ వాహన మిత్ర | 30,736 | 87.97 |
| వైఎస్సార్ లా నేస్తం | 1,529 | 12.74 |
| MSME | 14,174 | 1,272.72 |
| అర్చకులు/ఇమామ్‌లు/మౌజమ్‌లు/పాస్టర్లు | 3,865 | 1.89 |
| జగనన్న చేదోడు (రజకులు, టైలర్లు, నాయీ బ్రాహ్మణులు) | 1,84,665 | 390.37 |
| వైఎస్సార్ బీమా | 68,172 | 1,026.66 |
| వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 9,23,331 | 503.33 |
| వైఎస్సార్ EBC నేస్తం | 3,93,537 | 595.86 |
| వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 10,41,191 | 3,361.30 |
| నవరత్నాలు పేదలందరికీ ఇళ్ళు | 21,31,564 | 9,151.79 |
| వైఎస్సార్ కళ్యాణమస్తు/షాదీ తోఫా | 4,536 | 38.18 |
| **DBT మొత్తం** | **4,36,84,690** | **1,41,255.48** |
| **Non - DBT** | | |
| జగనన్న తోడు | 11,79,137 | 1,902.09 |
| జగనన్న గోరు ముద్ద | 21,63,391 | 1,795.00 |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 17,67,200 | 2,992.08 |
| వైఎస్సార్ - జగనన్న ఇళ్ల పట్టాలు | 30,76,018 | 75,670.05 |
| 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు | 3,48,554 | 460.85 |
| జగనన్న విద్యా కానుక | 25,12,423 | 1,255.21 |
| **Non - DBT మొత్తం** | **1,10,46,723** | **84,075.28** |
| **మొత్తం (DBT + Non - DBT)** | **5,47,31,413** | **2,25,330.76** |

అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు వివిధ పథకాల ద్వారా అక్కచెల్లెమ్మలకు మన జగనన్న ప్రభుత్వం అందించిన లబ్ధి అక్షరాల రూ. **2,25,330.76** కోట్లు..

శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి
**వైఎస్సార్ ఆసరా - పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు బాసట**
శ్రీ. బూడి ముత్యాలనాయుడు, ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 25 మార్చి, 2023 నాడు ఉదయం 11 గంటలకు ఏలూరు జిల్లా, దెందులూరులో "వైఎస్సార్ ఆసరా" మూడవ విడత ఆర్థిక సాయాన్ని అక్కచెల్లెమ్మల పొదుపు సంఘాల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.. అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు...

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



శుక్రవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముకు అభివాదం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు నామా నాగేశ్వరరావు తదితరులు

# అనర్హత వేటు

ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా పరిగణించబడతారు. ప్రజాప్రతినిధులు దోషులుగా తేలినవేంటనే అనర్హులుగా పరిగణించాలని 2013లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుమేరకే లోక్‌సభ సచివాలయం నోటిఫికేషన్ జారీచేసినట్లు తెలుస్తోంది. కేరళలోని వాయనాడ్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి ఎన్నికైన రాహుల్‌గాంధీ ఆర్టికల్ 102(1)(4)లోని నిబంధనప్రకారం దోషిగా తేలిన తేదీనుంచి అనర్హుడైనట్లు లోక్‌సభ ప్రకటించింది. అయితే లోక్‌సభ సచివాలయానికి అధికారాలు లేవని, ఒక ఎంపిపై అనర్హత వేటు రాష్ట్రపతి ఎన్నికల కమిషన్‌తో సంప్రదించిన తర్వాతనే వేయాల్సి ఉంటుందని పార్టీ సీనియర్లు పేర్కొంటున్నారు. లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్‌ను కాంగ్రెస్ పార్టీ ట్వీట్‌చేసింది. రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. ఆయన మీకోసం, ఈ దేశం కోసం వీధులనుంచి పార్లమెంట్‌వరకూ నిరంతరపోరాటంచేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు సాధ్యమైన ప్రతి ప్రయత్నంచేస్తున్నారు, ఎన్ని కుట్రలు జరిగినా సరే ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ పోరాటం కొనసాగిస్తూనే ఉంటారని, న్యాయపరంగా ముందుకువెళతారని, పోరాటంకొనసాగుతుందని ట్వీట్‌చేసింది. ఈ ట్వీట్‌కు జతచేసిన లోక్‌సభలో రాహుల్‌ప్రదర్శించిన మోడీతో అదానీ ఉన్న ఓ చిత్రాన్ని జతచేసింది. ఇదిలా ఉంటే శుక్రవారం ఉదయం పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన పార్టీ ఎంపీల సమావేశానికి రాహుల్ హాజరయ్యారు. ఆ తర్వాత లోక్‌సభ ప్రారంభం కాగానే ఆ సమావేశంలో పాల్గొన్నారు.అయితే అదాని హిండెన్‌బర్గ్ వ్యవహారంపై జెపిసి దర్యాప్తుకోసం మళ్లీ విపక్షాలు పట్టు బట్టడం, ఆపై అధికారపక్ష సభ్యులు రాహుల్ లండన్‌లోచేసిన వ్యాఖ్యలపై క్షమాపణలుచెప్పాలని పట్టుబట్టిన క్రమంలో సభను స్పీకర్ వాయిదా వేసారు. దీంతో రాహుల్‌సభనుంచి నిష్క్రమించారు. తదనంతరం లోక్‌సభసచివాలయంనుంచి ఆయన్ను అనర్హుడిగాప్రకటిస్తూ నోటిఫికేషన్‌ను విడుదలచేసారు. రాహుల్‌పై అనర్హత వేటు నేపథ్యంలో దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. అత్యవసర సమావేశం నిర్వహించింది. వేటుపై అప్పీలుకు న్యాయకోవిదులతో సంప్రదింపులు జరుపుతోంది. పార్టీసీనియర్లతోపాటు అనేక మంది విపక్ష నేతలు సైతం అనర్హత వేటు అప్రజాస్వామికమని ఆగ్రహావేశాలు వ్యక్తంచేశారు.

## ఎలాంటి మూల్యం చెల్లించడానికైనా సిద్ధమే: రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 24:** పార్లమెంటు సభ్యుడిగా రాహుల్‌పై అనర్హత వేటు పడిన తర్వాత ఎఐసిసి మాజీ అధ్యక్షుడు స్పందిస్తూ ఎలాంటి పోరాటానికైనా తాను సిద్ధమేనని అన్నారు. భారత ప్రజల కోసమే తాను పోరాడుతున్నానని, ఇందుకు ఎలాంటి మూల్యం చెల్లించేందుకైనా తాను సిద్ధమే నని రాహుల్‌చేసిన ట్వీట్ వైరల్ అయింది. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కేరళలోనివాయనాడ్ స్థానాన్ని కూడా ఖాళీ అయినట్లు ప్రకటించింది. ఎన్నికల సంఘం ఇపుడు ఈస్థానం కోసం ప్రత్యేక ఎన్నికను నిర్వహించేందుకు సిద్ధం అవు తోంది. అంతే కాకుండా రాహుల్ నెలరోజులలోపు ఆయనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను కూడా ఖాళీచేయాల్సి ఉంటుంది. బిజెపి ఈ చర్య న్యాయబద్ధమైనదేనని ఒక స్వతంత్ర కోర్టు తీర్పు చెప్పిందని, ఒబిసి కులాలన్నింటినీ రాహుల్ కించపరిచారని బిజెపి వాదించింది. రాహుల్‌పై లోక్‌సభ వేటుపట్ల అన్ని విపక్ష పార్టీలు తీవ్రస్థాయిలో స్పందించాయి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని విమర్శించారు. ఇదంతా నియంతృత్వచర్యలకు నిదర్శనమని అన్నారు. అయితే రాహుల్‌గాంధీ టీమ్ దిగువకోర్టునిర్ణయాన్ని హైకోర్టులో సవాల్‌చేయనున్నది. అయితే రానున్న ఎనిమిదేళ్లపాటు రాహుల్ గాంధీ ఎన్నికల్లో పోటీచేయడానికి అర్హతను కోల్పోయారు.

# 77% పెరిగిన అంతర్గత రుణాలు

ఉన్నాయి.2021–22 ఆర్థికసంవత్సరంలో రెవెన్యూ ఖర్చులు 4.25శాతం మేర పెరిగాయి.మొత్తంగా రూ.26,380కోట్ల ఖర్చు చేయని నిధులు మురిగిపోయాయి. నిధులు ఖర్చుపెట్టకుండా రెవెన్యూ లోటు, ద్రవ్యలోటు తగ్గించి చూపేలా ప్రయత్నం జరిగింది.సామాజిక ఆర్థికాభివృద్ధి పథకాల కోసం రుణాలపై ఆధారపడకుండా అదనపు రెవెన్యూవనరుల కోసం ప్రయత్నించాలి.ఆస్తుల కల్పన–ఆర్థికాభివృద్ధి కోసం మూలధన వ్యయాన్ని గణనీయంగా పెంచాలి.ఆశించిన ప్రయోజనాలు పొందేందుకు నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేయాలి.హామీలు ఇచ్చే ముందు సంస్థల రుణాల తీర్చే సామర్థ్యాన్ని లెక్కించాల్సి ఉంది. ఎలాంటి బడ్జెట్ కేటాయింపులు లేకుండానే రూ.2812కోట్లు ఖర్చు చేసారు.రాష్ట్ర ప్రభుత్వం సీఎఫ్ఎంఎస్ ద్వారా ఆర్థిక కోడ్‌కు విరుద్ధమైన లావాదేవీలు అనుమతించింది.ఆర్థిక సంఘం గ్రాంట్లను పంచాయతీల విద్యుత్తు బకాయిల పేరుతో రూ.1351 కోట్లు మినహాయించారు. స్థానిక సంస్థలకు చెందిన నిధుల్లో ఆర్థిక శాఖ కోత విధించటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది.జీపీఎఫ్ ఖాతాల నుంచి రూ.413 కోట్ల డీఏ బకాయిలను డెబిట్ చేసారు.ఖజానా నియంత్రణను ఉల్లంఘించి సీఎఫ్ఎంఎస్ బ్యాక్ ఎండ్ ద్వారా ప్రత్యేక బిల్లులు,సర్దుబాట్లు నిలిపివేయాల్సి ఉంది. రాష్ట్రంలో 17 ప్రభుత్వరంగసంస్థలు, రూ.3,387 కోట్ల నష్టాన్ని చవి చూసాయి.ఏపీ డిస్కంలు గణనీయమైన నష్టాలను నమోదు చేసాయి. డిస్కమ్‌లకు,నీటి పారుదల ప్రాజెక్టులకు చెల్లించాల్సి బకాయిలు మరో రూ.17,804 కోట్లుగా ఉంది. వీటిని బడ్జెట్‌లో చూపక పోవడంతో కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనా నిధులపై శాసనసభ నియంత్రణ కోల్పోయేందుకు కారణమైంది.2021–22 ఆర్థిక సంవత్సరంలో ఏపీ 18.47శాతం జీఎస్‌డీపీ వృద్ధి రేటు నమోదు చేసింది. 2021లో ఏపీ ఎఫ్ఆర్‌బిఎం చట్టాన్ని సవరించింది.తద్వారా ఆర్థిక రుణపరిమితి పెంచుకునే ప్రయత్నం జరిగిందని కాగ్ రిపోర్ట్ పేర్కొంది. రూ.688 కోట్ల రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయమని తప్పుగా వర్గీకరించారు. నవరత్నాల్లో భాగంగా వైఎస్ఆర్ గృహవసతి పథకాన్ని మూలధన వ్యయంగా ప్రభుత్వం చూపించి. లబ్ధిదారులకు ఇచ్చే ఇళ్ల స్థలాలు ఇళ్లను రెవెన్యూ వ్యయంగా చూపాల్సి ఉంది. బడ్జెట్‌లో చూపని అదనపు రుణాలు పరిమితం కంటే అధికంగా ఉన్నాయని తెలిపింది.

# వైఎస్సార్సీకి షాక్ ఇచ్చిన 'ఎమ్మెల్సీ'లు

కీలకపాత్ర పోషించారు. మొత్తం 97 వార్డుల్లో పర్యటించి, బహిరంగ వేదికల్లోనే ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని అనంతరం జీవిఎంసి అధికారులను సమన్వయపరిచి కేవలం రోజుల వ్యవధిలోనే సమస్యలు పరిష్కరించి ప్రజల్లో మరింత విశ్వాసం పెంచారు.. అంతేకాదు వార్డుల వారీగా, ముఖ్యనాయకులతో సమావేశాలు నిర్వహించి దిశానిర్దేశం చేశారు. దీంతో తెదేపాకు కంచుకోటగా పేరొందిన జీవిఎంసిని తొలిసారిగా వైకాపా కైవసం చేసుకుని ఇటు పార్టీ నేతల్లోనూ, అటు కార్యకర్తల్లోనూ కొత్త జోష్ నింపారు.. ప్రతి గడపలోనూ అడుగుపెడుతూ, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ విశాఖ రూపురేఖలు మార్చేందుకు ఏమి చేయబోతున్నామనే విషయాన్ని వివరించి విజయం వైపు నడిపించారు. అనంతరం జరిగిన పరిణామాల్లో విజయ సాయిరెడ్డిని పార్టీ అనుబంధ సంఘాల రాష్ట్ర అధ్యక్షునిగా నియమించి కీలక బాధ్యతలను అప్పించారు.. ఆయన స్థానంలో పార్టీ అధిష్ఠానం శ్రీకాకుళం బాధ్యతలను బొత్స సత్యనారాయణకు, విశాఖ, విజయనగరం జిల్లాల కోఆర్డినేటర్ బాధ్యతలను తితిదే చైర్మన్ వైవి సుబ్బారెడ్డికి పార్టీ అధిష్ఠానం అప్పగించింది.. అయితే విజయసాయిరెడ్డి ఇన్‌చార్జిగా ఉన్న సమయంలో నిత్యం ప్రజల్లో కన్పిస్తూ , మరోవైపు ప్రజాదర్బార్ నిర్వహిస్తూ ప్రజల సమస్యలు పరిష్కరటించటంతో ఊపుమీదున్న కేడర్‌లో జోష్ అనంతరం జరిగిన పరిణామాలతో క్రమంగా తగ్గుతూ వచ్చింది.. మరోవైపు సమన్వయ కర్త లోపిస్తుందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.. ఇపుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వ్యతిరేక ఫలితం పార్టీలో మరింత నిరుత్సాహం కల్పించింది.. ఈ క్రమంలో విజయసాయిరెడ్డికి తిరిగి ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తే, పార్టీలో మునుపటి జోష్ కన్పిస్తుందని అంటున్నారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ అధినాయకత్వం ఈ దిశగా ఆలోచిస్తే ఉత్తరాంధ్రలో మరోమారు వైకాపా జెండా రెపరెపలాడుతుందని అంతేకాకుండా ఈ ప్రాంతం మరలా పార్టీకి కంచుకోటగా రూపుది ద్దుకోనుందని అం టున్నారు. ఇదిలా ఉండగా ఇదే వాదనను బలపరుస్తూ పార్టీ కార్యకర్తలు, అభిమానులు సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న పోస్టులు ఇపుడు వైరలై కూర్చున్నాయి..



శుక్రవారం వారణాసిలో 'వన్ వరల్డ్ టిబి సమ్మిట్'లో పాల్గొన్న ప్రధాని మోడీ, సిఎం ఆదిత్యనాథ్ తదితరులు

# మూడంచెల పోరాటం

తెలిపారు. ఇదిలా ఉంటే న్యాయపరమైన కసరత్తులుకూడా చేస్తున్నట్లు సీనియర్ న్యాయవాది కూడా అయిన అభిషేక్‌సింఘ్వి తెలిపారు. ఉన్నతన్యాయస్థానంలో రాహుల్ శిక్షను సవాల్‌చేస్తామని ఆయన పేర్కొంటూ ప్రస్తుత ప్రభుత్వంలో నియంతృత్వవైఖరి కొనసాగుతోందని, అందువల్లనే అప్రజాస్వామికంగా అనర్హత వేటు వేసారని ఆయన పేర్కొన్నారు. కాగా సమావేశంలో సీనియర్ నాయకులు కెసి వేణుగోపాల్, రాజీవ్‌శుక్లా, తారిక్ అన్వర్, సీనియర్ నాయకులు ఆనంద్‌శర్మ, అంబికాసోని, ముకుల్ వాస్నిక్; సల్మాన్‌కుర్షీద్, పవన్‌కుమార్ బన్సాల్ తదితరులు కూడా ఈ అత్యవసర సమావేశంలోపాల్గొన్నారు. తీర్పు వెలువడిన రోజునుంచే రాహుల్ అనర్హతకు లోనయినట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. దీనిపై రాహుల్‌కూడా స్పందించి భారత ప్రజల వాణివినిపించేందుకే నాపోరాటం అని ఎలాంటి మూల్యం చెల్లించేందుకు అయినా తాను సిద్ధమేనని తెలిపారు. అయితే వాస్తవానికి సూరత్‌కోర్టు తీర్పుపై గుజరాత్ జిల్లాకోర్టులో అప్పీలుచేయాల్సి ఉంటుంది. తీర్పు ఇచ్చిన కోర్టు ప్రధానిమోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లో ఉన్న సంగతి తెలిసిందే. అనేకమందిప్రాతీయ పార్టీలనాయకులుసైతం లోక్‌సభలో అనర్హతవేటు హడావిడిగా వేయడాన్ని తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. బిజెపి ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని వ్యతిరేకిస్తున్నందువల్లనే ఈ చర్యలు తీసుకున్నారని పలువురు విపక్షనాయకులుసైతం ఆరోపించారు. రాహుల్‌కేసుపై అప్పీలుకోసం పార్టీ సీనియర్లు ఇప్పటికే రాజ్యాంగనిపుణులు,సీనియర్ న్యాయవాదులు, న్యాయకోవిదులను సంప్రదిస్తున్నారు. ఈలోపు పార్టీకూడా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోను నిరసన ప్రదర్శనలకు సిద్ధం అయింది. పార్టీ స్టీరింగ్‌కమిటీ సభ్యులు, సిఎల్‌పి నాయకులు, ఇతరులతో సమావేశంకూడా నిర్ణయించింది. ప్రతిపక్షనపార్టీల నాయకులు కొందరు విజయ్‌చౌక్‌కు ర్యాలీ తీసి నిరసన తెలిపారు.

## ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చీకటి రోజు: తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి24:** రాహుల్‌గాంధీపై అనర్హత వేటుపై బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పందించారు. రాహుల్‌పై అనర్హత వేటు భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని, రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం నరేంద్రమోడీ దురంహంకారానికి, నియంతృత్వానికి పరాకాష్టని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధ సంస్థలను దుర్వి నియోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంట్‌ను సైతం తమ హేయమైన చర్యల కోసం మోడీ ప్రభుత్వం వినియోగించుకోవడం గర్హనీయమని తెలిపారు. ఇటువంటి చర్యల వల్ల ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు చేటుకాలం దాపురిం చిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీపై లోక్‌సభకు రాకుండా అనర్హత వేటు వేయడంతో మోడీ పాలన ఎమర్జెన్సీని మించి పోతుందని సిఎం కెసిఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులను వేధిం చడం పరిపాటిగా మారిపోయిందని, నేరస్తులు, దగాకో రుల కోసం ప్రతిపక్ష నాయకు లపై అనర్హత వేటు వేసి మోడీ పతనాన్ని కొనితెచ్చు కుంటున్నారు. పార్టీల మధ్య వుండే వైరుధ్యా లకు ఇది సందర్భం కాదు అని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం కోసం బిజెపి ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యలను ప్రజాస్వామ్యవాదు లందరూ ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు.

**మంత్రి కెటిఆర్ ట్వీట్:** అంతకు ముందు ఈ విషయంపై మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ట్విట్టర్ వేదికగా తన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

# ప్రజాప్రయోజనాలకే ప్రాధాన్యం

నేటి కంటే రేపు బాగున్నప్పుడే అభివృద్ధి అన్నారు.డిబిటి ద్వారా రూ.1,97,473 కోట్లు లబ్ధిదారులకు అందించామన్నారు. గడప, గడపుకు వెళ్లి మేం చేసిన మంచిని చెప్తున్నామన్నారు ఇంకా చేయాల్సిన, కావాల్సినవి అడుగుతున్నామన్నారు. రాష్ట్రంలో జిల్లాల పెంపుతో సేవలు మరింత చేరువయ్యాయన్నారు.సచివాలయాల్లో దాదాపు 600 సేవలను అందుతున్నాయన్నారు.ప్రతి 50 ఇళ్ళకు ఒక వాలంటీర్ సేవలందిస్తున్నా రన్నారు. 15004 గ్రామ/వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసామన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో 1.34లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ప్రతి ఇంటికి 2.60లక్షల మంది వాలంటీర్లు మంచి చేస్తున్నారన్నారు. రైతన్నలకు అండగా గ్రామ స్థాయిలో రైతు భరోసా కేంద్రాలు తీసుకుని వచ్చిన ఘనత మనదన్నారు.దేశంలో తొలిసారిగా 10,778 ఆర్బీకెలు ఏర్పాటు చేసామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు 98.8శాతం విజయాలను అందించారన్నారు.చంద్రబాబు కడుపు మంట, కుళ్ళుతో సంక్షేమ పథకాలను అపహస్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. రైతన్నలను చేయిపట్టుకుని నడిపించే వ్యవస్థ గ్రామ స్థాయిలో ఉందన్నారు. వైఎస్ఆర్ జలకళ కింద 18లక్షల మందికిపైగా రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. రూ.2,340 కోట్ల ఆర్థిక వ్యయంతో నాలుగు సంవత్సరాల వ్యవధిలో రెండు లక్షల ఉచిత బోరు బావులను వేయడానికి ప్రణాళిక రూపొందించ బడిందని వెల్లడించారు.2022–2 ఆర్థిక సంవత్సరంలో రూ.188,84 కోట్లు వ్యయంతో ఇప్పటి వరకు 6,931 బోరు బావులను తవ్వడం జరిగిందన్నారు,తద్వారా 9,629 మంది లబ్ధిదారు ప్రయోజనం పొందారని వివరించారు. పోలవరం, పూలసుబ్బయ్య, వెలిగొండ ప్రాజెక్టు,రాయలసీమ కరువు నియంత్రణ ప్రాజెక్టు,ఇతర ప్రాజెక్టులు పురోభివృద్ధిలో ఉన్నాయని గవర్నర్ తెలిపారు. జలయజ్ఞం కింద తలపెట్టిన నీటి పారుదల ప్రాజెక్టులలో 14 ప్రాజక్టులు పూర్తయినట్లు తెలిపారు. రెండు ప్రాజెక్టులు పాక్షికంగా పూర్తయ్యాయన్నారు. రాబోయే నాలుగు ఏళ్ళలో దశలవారిగా ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కార్యచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు.పోలవరం నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు.ప్రధాన డ్యాం పనులతో పాటు,కాలవల పనులు జరుగుతున్నట్లు వివరించారు, రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఇప్పటి వరకు అమ్మఒడి కింద రూ.19,617 కోట్లు మొత్తాన్ని వ్యయం చేసిందని తెలిపారు.అమ్మఒడి కింద తల్లులకు ఇస్తున్న రూ.15000లో రూ.1000 పాఠశాల నిర్వహణకు రూ.1000 టాయిలెట్ నిర్వహణకు తీసుకుంటున్నట్లు తెలిపారు. జీఎస్‌డీపీలో దేశంలోనే అ గ్రగామి రాష్ట్రంగా ఉన్నామన్నారు.పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యను అందిస్తున్నా మన్నారు.డిబిటీ ద్వారా నేరుగా లబ్ధిదారులకే నగదు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు.ఇందులోఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు.విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్ధిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. హాస్టల్,మెస్ చార్జీల కోసం రూ.20వేలు చెల్లిస్తున్నామన్నారు.ఈ పథకం కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు రూ.3,366 కోట్లు పంపిణీ చేసామన్నారు. కడపలో డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు చేస్తామన్నారు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేసామన్నారు.విజయనగరంలో జెఎన్టీయు–గురజాడ.ఒంగోలులో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఏర్పాటుచేసామన్నారు.కర్నూలులో కస్టర్ యూనివర్శిటీ,ఉన్నత విద్య కోసం 14 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు.వైద్యశాఖ ద్వారా 1.4కోట్ల హెల్త్‌కార్డులు,ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేసామన్నారు,వారం రెండు రోజుల వైద్యులు ఇంటికి సమీపంలోని విలేజీ క్లినిక్‌కు వస్తారన్నారు.పీహెచ్‌సీలో కచ్చితంగా ఇద్దరు డాక్టర్లు ఉంటారన్నారు.వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్ళు ఇస్తామన్నారు.మహిళల పేరిట 30.65లక్షల ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ చేస్తామన్నారు.వైఎస్సార్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు,81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్ల పంపిణీ, రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరా పథకం అమలు,జగనన్న చేదోడు ద్వారా 3,36లక్షల మందికి రూ.927,49కోట్లు పంపిణీ చేసామన్నారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు,నామినేషన్ పనుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు,మహిళలు భద్రత కోసం దిశ యాప్ ప్రారంభించామన్నారు.ఆపదలో ఉన్న మహిళల వద్దకు నిమిషాల్లో పోలీసులు అక్కడికి వస్తారన్నారు. రాష్ట్రంలో 56 కొత్త బీసీ కార్పోరేషను ఏర్పాటు, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు 4 డిప్యూటీ సీఎం పదవి ఇచ్చామన్నారు,ఎస్సీల కోసం మూడు,ఎస్టీల కోసం ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేసామన్నారు. చంద్రబాబు హయంలో అమరావతి నిర్మాణాల్లో భారీగా అవినీతి జరిగిందన్నారు. మొదటిసారిగా ఐటి సోదాలు షాపూర్‌జీ పల్లోంజి ప్రతినిధి మనోజ్ అనే వ్యక్తి మీద జరిగాయి. నవంబర్ 2019 జరిగాయి.అక్కడి నుంచి ఐటి శాఖకు సమాచారం దొరికిందన్నారు.ఆ తరువాతే చంద్రబాబు పీఏ శ్రీనివాస్‌పై ఐటీ దాడులు చేసిందన్నారు.పీఏ శ్రీనివాస్,చంద్రబాబు మనోజ్‌వాసుదేవ్‌తో డీల్‌పై చర్చించారన్నారు.బోగస్ కంపెనీలతో నిధులు మళ్ళించారన్నారు. ఎల్‌అండ్‌టీ నుంచి డబ్బులు ఇప్పించేందుకు మనోజ్ ప్రయత్నించాడన్నారు. మనోజ్ దుబాయ్‌లో సీబీఎన్‌కు రూ.15.14కోట్లు చెల్లించినట్లు తెలుస్తుందన్నారు.ఓ పత్రికాధిపతి కొడుకు వియ్యంకుడు రఘు కుడా దీంట్లో భాగస్వామి అని సీఎం జగన్ తెలిపారు.సీఎం జగన్‌కు ముందు ఈ చర్చను ఐటిశాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రారంభించి పలు విషయాలు వెల్లడిం చారు.ద్రవ్య వినిమయ బిల్లుపై ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం సభను స్పీకరు తమ్మినేని నిరవధికంగా వాయిదా వేసారు.

# దేవుడు అసలైన స్క్రిప్ట్ రాశాడు..

బాణాసంచా కాలి గాయపడిన వారికి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.వైద్యులతో మాట్లాడి,వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరామని చెప్పారు.మనకోసం వచ్చినవారికి అలా జరగడం నిజంగా చాలా బాధగా ఉందని చంద్రబాబు అన్నారు.

**వచ్చే ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలోని 10స్థానాలు టిడిపి గెలుస్తుంది: కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి**

తెలుగుదేశం కుటుంబంలో నన్ను భాగస్వామిని చేసిన చంద్రబాబుకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం చాలా అవసరం,అందరి సలహాలు,సూచనలు తీసుకున్నాకే టిడిపిలో చేరానన్నారు.నెల్లూరు జిల్లాలోని 10అసెంబ్లీ స్థానాలను వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### వారం - వర్జ్యం

**25-3-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కారి ఉత్తరాభాద్ర
చవితి సా.06-51; భరణి మ.03-46
వర్జ్యం తె.04-03 ల 05-41
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** వివాదాలకు దూరంగా వుండడం శ్రేయస్కరం.

**కర్కాటకం:** రుణాలు తీరుస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**సింహం:** క్రయ–విక్రయాలు లాభదాయకం. రుణాలు తీరుస్తారు.

**కన్య:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం చెప్పదగిన సూచన.

**తుల:** స్త్రీల వల్ల సమస్యలు వచ్చే సూచనలున్నాయి. వివాదాల జోలికి వెళ్లకండి.

**వృశ్చికం:** బంధు,మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. శుభకార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**మకరం:** వ్యాపారులు అధిక రుణాలు చేయాల్సి వస్తుంది. చర్చలు వాయిదా.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:24/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 964562
2nd Prize Rs.7000/- 49323
3rd Prize Rs.3500/-
02993 27539 32306 37595 51778
54098 68211 74343 77831 95165
4th Prize Rs.200/-
0524 3085 3969 5805 7987 8401 8451
9125 9446 9451
5th Prize Rs.100/-
0650 1187 1985 2588 3360 3535 3792
5443 7435 8984
6th Prize Rs.50/-
0007 2051 3500 5113 6167 7619 8633
0095 2185 3582 5251 6200 7751 8804
0413 2203 3695 5376 6544 7915 8806
0519 2275 3851 5404 6551 7931 9203
0763 2355 4149 5419 6703 8031 9354
1037 2508 4190 5469 6727 8069 9470
1060 2540 4206 5567 6737 8102 9563
1126 2698 4298 5676 6759 8123 9673
1307 2751 4327 5723 6762 8132 9822
1318 2835 4353 5753 7014 8185 9991
1551 2840 4641 5879 7015 8225
1588 3077 4763 5881 7023 8352
1677 3107 4874 5999 7236 8364
1890 3292 4973 6111 7407 8393
1955 3437 4983 6130 7410 8414

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 329241
2nd Prize Rs.7000/- 69733
3rd Prize Rs.3500/-
07131 13008 13584 22607 34009
34302 53385 59208 76454 95424
4th Prize Rs.200/-
0411 1885 3713 4648 5122 6494 8161
9223 9250 9601
5th Prize Rs.100/-
1335 3230 3563 3820 5073 5935 6888
8907 8955 9899
6th Prize Rs.50/-
0208 1263 3656 5028 6007 7837 8663
0264 1749 3720 5034 6070 7852 8669
0271 1771 3890 5061 6219 7856 9051
0282 1810 4073 5190 6356 7894 9285
0314 1949 4158 5257 6526 8052 9348
0338 2029 4196 5372 6583 8087 9760
0406 2198 4243 5419 6665 8152 9795
0434 2424 4543 5645 6666 8177 9838
0556 2497 4596 5661 6736 8224 9981
0578 2938 4597 5701 6822 8272 9996
0772 3141 4664 5725 6867 8340
0941 3189 4713 5783 7327 8389
0997 3201 4963 5820 7426 8441
1094 3210 4975 5830 7623 8514
1211 3449 4998 5895 7734 8629

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:24/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 532189
2nd Prize Rs.7000/- 25503
3rd Prize Rs.3500/-
18693 19957 34573 45749 63414
76001 80648 83913 88944 92268
4th Prize Rs.200/-
1305 2665 2739 4941 5121 6150 8691
8865 9228 9458
5th Prize Rs.100/-
0278 0584 1077 1451 4387 5157 6668
6683 7438 8815
6th Prize Rs.50/-
0016 2329 3448 4819 6048 7336 9179
0147 2648 3460 4859 6054 7437 9224
0338 2649 3463 4923 6102 7485 9226
0388 2733 3712 4938 6309 7552 9354
0419 2741 3734 4995 6431 7830 9574
0420 2829 3784 5230 6610 7961 9602
0616 2841 3878 5493 6732 8069 9715
1105 2960 4088 5541 6747 8195 9818
1179 3059 4099 5611 6857 8203 9830
1287 3086 4133 5629 6866 8386 9956
1721 3251 4196 5779 6959 8552
1794 3296 4347 5862 7004 8573
1972 3387 4679 5900 7090 8704
2072 3395 4732 5911 7124 8862
2090 3421 4747 6021 7277 9032

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 625624
2nd Prize Rs.7000/- 37174
3rd Prize Rs.3500/-
09717 27042 30536 42382 48068
56796 70868 83314 83991 89796
4th Prize Rs.200/-
0253 0592 1061 1271 1416 1792 2598
4358 4496 5083
5th Prize Rs.100/-
0678 3024 3265 3510 4037 4331 4902
6597 8318 9354
6th Prize Rs.50/-
0026 1875 2676 3889 5279 6865 8355
0029 1914 2708 4067 5302 6866 8519
0092 1926 2728 4125 5478 6968 8529
0119 1965 2733 4145 5792 6986 8679
0239 2160 2789 4274 5799 7031 8722
0264 2211 2804 4313 5952 7075 8837
0295 2296 2975 4570 6000 7541 8888
0625 2316 3204 4600 6045 7569 8971
0702 2379 3261 4607 6063 7815 9740
0823 2394 3357 4702 6066 7824 9875
1312 2474 3425 4763 6252 7846
1362 2489 3492 4813 6263 7937
1487 2542 3517 5038 6502 7982
1615 2620 3567 5132 6527 8056
1765 2656 3844 5252 6535 8064

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:24/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 423173
2nd Prize Rs.7000/- 63724
3rd Prize Rs.3500/-
12896 20071 31442 32802 45840
55841 61342 63307 72085 72414
4th Prize Rs.200/-
1020 1171 1867 3800 4025 5517 7117
7959 9055 9459
5th Prize Rs.100/-
1120 2974 3305 3522 5526 8028 8305
9027 9111 9825
6th Prize Rs.50/-
0140 1891 3252 4872 6011 7570 8939
0246 1926 3262 4920 6048 7585 8966
0258 2333 3366 4947 6145 7611 9139
0334 2336 3444 5072 6197 7786 9161
0364 2364 3511 5121 6222 7787 9252
0431 2434 3535 5130 6444 7842 9255
0453 2494 3907 5258 6793 7901 9426
0746 2509 3955 5417 6990 7994 9589
0824 2527 3956 5460 7039 8094 9821
0946 2765 3961 5496 7098 8249 9921
1105 2973 4028 5570 7252 8283
1191 3169 4309 5607 7262 8447
1411 3171 4316 5608 7326 8477
1607 3174 4589 5755 7364 8603
1869 3175 4753 5767 7463 8816

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 272437
2nd Prize Rs.7000/- 21083
3rd Prize Rs.3500/-
11311 11702 12719 15313 15616
23730 30547 50847 53704 67501
4th Prize Rs.200/-
1094 2105 2533 4058 5666 5958 6333
7909 8677 9718
5th Prize Rs.100/-
3940 4143 4296 4491 4492 4952 6485
9455 9468 9775
6th Prize Rs.50/-
0128 1714 3701 4854 5836 6998 8541
0416 1891 3791 4870 5864 7099 8681
0557 1938 3929 4895 5973 7181 8735
0584 2261 4018 5054 5979 7189 8739
0666 2390 4020 5264 6008 7277 8817
0715 2406 4067 5298 6022 7452 9533
0782 2539 4080 5301 6462 7479 9546
0861 2687 4256 5443 6463 7633 9548
0912 2859 4279 5522 6552 7729 9629
0922 3046 4304 5542 6561 7808 9932
0942 3087 4433 5549 6668 7813
1066 3279 4600 5638 6671 7851
1375 3414 4641 5651 6804 8239
1406 3470 4809 5785 6815 8469
1631 3664 4828 5805 6901 8537

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:24/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 267235
2nd Prize Rs.7000/- 74252
3rd Prize Rs.3500/-
05651 06446 17478 30588 39702
62364 79756 80018 81623 98487
4th Prize Rs.200/-
0872 1004 1306 1811 3187 3432 4047
4756 5537 6664
5th Prize Rs.100/-
2201 2767 3043 4096 5037 5300 8341
8446 8671 9194
6th Prize Rs.50/-
0263 2207 3204 4429 5716 7399 8601
0271 2215 3211 4484 5947 7709 8645
0347 2358 3214 4517 6009 8017 8888
0473 2401 3357 4527 6015 8046 8905
0800 2436 3404 4692 6047 8081 9182
0880 2468 3437 4708 6077 8251 9241
0942 2574 3737 4790 6188 8268 9555
1043 2599 3747 4886 6354 8294 9728
1131 2818 3860 5075 6648 8296 9783
1224 2844 3975 5141 6691 8325 9787
1323 2885 4040 5331 6815 8363
1372 2894 4137 5478 6877 8372
1724 2937 4281 5481 6912 8412
1916 3131 4327 5576 7119 8534
2050 3140 4379 5682 7363 8546

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 882169
2nd Prize Rs.7000/- 48873
3rd Prize Rs.3500/-
02130 03281 04083 21664 22132
41442 43175 49861 64088 81961
4th Prize Rs.200/-
1025 2253 3867 4154 4366 5350 6355
7579 9187 9619
5th Prize Rs.100/-
0710 1462 1889 2006 2212 2671 2842
4358 5130 9318
6th Prize Rs.50/-
0066 1562 3073 3923 5587 7485 8982
0094 1897 3077 3932 5789 7543 8996
0257 1970 3091 4174 5927 7572 9061
0267 2015 3112 4180 5948 7600 9165
0347 2196 3159 4495 6236 7664 9350
0518 2307 3409 4701 6391 7870 9399
0546 2382 3424 4719 6455 8009 9492
0906 2437 3525 4866 6478 8080 9502
1215 2442 3585 4918 6645 8334 9608
1217 2463 3604 4973 6743 8430 9927
1324 2551 3613 5013 7128 8485
1357 2698 3734 5075 7157 8603
1428 2783 3743 5125 7270 8632
1458 2957 3783 5161 7430 8678
1512 3047 3810 5496 7472 8875

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:24/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 353967
2nd Prize Rs.7000/- 76587
3rd Prize Rs.3500/-
07059 10072 19739 21033 23297
41552 46518 47787 87472 97372
4th Prize Rs.200/-
1237 2285 2637 3935 4664 4954 6671
7434 8257 8579
5th Prize Rs.100/-
3706 4091 4196 4822 5572 6055 6220
9211 9556 9581
6th Prize Rs.50/-
0034 1485 3603 5665 6465 7692 9122
0207 1788 3669 5790 6516 7808 9217
0247 2092 3810 5800 6517 7942 9319
0480 2169 3971 5842 6670 8016 9419
0738 2185 4026 5864 6831 8046 9521
0760 2394 4330 5903 6876 8298 9624
0818 2463 4464 6115 7011 8312 9784
0943 2634 4724 6141 7177 8313 9846
1054 2955 4864 6153 7188 8401 9849
1071 3015 4872 6272 7386 8511 9875
1270 3030 5171 6307 7500 8630
1284 3225 5471 6347 7544 8717
1289 3449 5538 6365 7553 8831
1324 3450 5594 6377 7644 8888
1365 3544 5603 6457 7678 9091

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 432351
2nd Prize Rs.7000/- 27594
3rd Prize Rs.3500/-
03951 28427 43134 43768 44647
54769 60248 63596 88633 96395
4th Prize Rs.200/-
0969 1357 1470 2218 7434 7507 8348
8523 8626 9902
5th Prize Rs.100/-
0593 1399 1483 3640 4681 6134 6298
6504 6777 9498
6th Prize Rs.50/-
0256 1379 3103 4495 6219 8007 9052
0260 1556 3168 4536 6322 8034 9075
0313 1629 3212 4626 6486 8065 9107
0327 1674 3226 4630 6807 8109 9128
0361 1978 3406 4826 6853 8176 9147
0478 2184 3411 4831 6960 8219 9312
0488 2283 3482 4929 6994 8307 9490
0749 2289 3819 5034 7075 8566 9510
0757 2316 3845 5064 7145 8645 9574
0824 2519 4016 5283 7184 8678 9775
0910 2561 4019 5324 7270 8705
1148 2565 4044 5430 7337 8919
1150 2700 4123 5844 7918 8927
1165 2939 4175 5926 7921 8932
1187 3061 4353 6203 7985 8945

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:24/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 173948
2nd Prize Rs.7000/- 37589
3rd Prize Rs.3500/-
13232 29702 31689 42355 53795
68421 75239 83506 89453 96311
4th Prize Rs.200/-
2126 3718 3940 4614 4681 6108 6717
8461 8899 9032
5th Prize Rs.100/-
0119 1086 3206 4839 6449 6688 7068
7322 8053 8299
6th Prize Rs.50/-
0108 1376 3820 4571 5847 7329 9018
0123 1451 3872 4607 5915 7400 9095
0398 1507 3968 4720 5929 7407 9105
0404 1553 3978 4909 6137 7692 9179
0442 1824 4008 5018 6171 7760 9187
0485 1951 4013 5121 6315 7839 9321
0566 2038 4057 5128 6382 7895 9516
0778 2619 4061 5134 6431 7961 9631
0807 2797 4076 5135 6678 8154 9711
0895 2829 4097 5145 6866 8301 9891
0966 2860 4137 5325 6996 8332
0981 3153 4308 5420 7015 8383
1051 3174 4395 5686 7147 8507
1328 3369 4407 5804 7223 8903
1372 3807 4499 5827 7249 9014

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 237258
2nd Prize Rs.7000/- 14769
3rd Prize Rs.3500/-
19307 28950 35896 52791 58326
63422 63524 72542 89464 95358
4th Prize Rs.200/-
0010 4153 4612 5672 7273 7850 8119
8632 9698 9745
5th Prize Rs.100/-
2699 2701 3008 3882 4664 5226 5474
9042 9270 9383
6th Prize Rs.50/-
0124 1375 2874 4176 6168 8051 9190
0131 1874 2901 4334 6300 8136 9219
0174 1878 2952 4379 6346 8230 9431
0198 1888 2981 4484 6420 8307 9510
0471 1925 3140 4500 6660 8310 9654
0482 1979 3285 4649 6832 8379 9696
0749 2117 3366 4916 6911 8447 9743
0923 2148 3510 4922 7051 8463 9768
1016 2255 3605 4966 7104 8493 9864
1025 2442 3750 5106 7185 8506 9937
1049 2489 3825 5145 7285 8559
1050 2497 3836 5267 7359 8695
1132 2501 3837 5331 7437 8807
1133 2730 3860 5512 7497 8972
1319 2795 4161 5634 7769 9052



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

25-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 53, పేజీలు : 12 వెల : 6.50


రేపు 'షార్'నుంచి బాహుబలి రాకెట్ ప్రయోగం 5లో

రూ. 45 లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌కు ఆమోదం

## ఎంపిగా రాహుల్ గాంధీపై

# అనర్హత వేటు

## లోక్‌సభ సెక్రటేరియట్ ప్రకటన

పరువు నష్టం కేసులో ముందురోజు రెండేళ్ల జైలు శిక్ష విధించిన సూరత్ కోర్టు

దానిపై చర్య తీసుకున్న లోక్‌సభ

కేరళలోని వాయనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాహుల్

ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రగా అభివర్ణించిన కాంగ్రెస్



**న్యూఢిల్లీ, మార్చి 24:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు, వాయనాడు ఎంపి రాహుల్ గాంధీపై అనర్హతవేటు పడింది. గుజరాత్‌లోని సూరత్‌కోర్టు ఆయనకు రెండేళ్లపాటు జైలుశిక్ష జరిమానా విధిస్తూ ముందురోజు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రాహుల్‌పై లోక్‌సభ సచివాలయం కార్యదర్శి ఉత్పల్‌కుమార్‌సింగ్ అనర్హత వేటు వేస్తూ నోటిఫికేషన్ జారీచేసారు. క్రిమినల్ పరువునష్టం కేసులో సూరత్‌కోర్టు ఇచ్చిన తీర్పు కాపీని పరిశీలించిన అనంతరం ఈనిర్ణయం తీసుకున్నట్లు లోక్‌సభ సచివాలయం ప్రకటించింది. దొంగలందరికీ మోడీ అనే ఇంటిపేరే ఎందుకు ఉంటుందో అంటూ 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా కర్ణాటకలోని కోలార్‌లో రాహుల్ వ్యాఖ్యానించారని గుజరాత్‌లోని బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్‌మోడీ సూరత్ కోర్టులో దాఖలుచేసిన పరువునష్టంకేసులో కోర్టు తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. 30రోజులపాటు శిక్షను సస్పెండ్‌చేసిన కోర్టు అప్పీలుకుకూడా అవకాశం కల్పించింది. ఈలోపే లోక్‌సభ సచివాలయం కార్యదర్శి ఈ ఉత్తర్వులు జారీచేయడం పార్టీకి పెద్ద షాక్ తగిలింది. దాదాపు నాలుగేళ్ల తర్వాత వెలువరించిన ఈతీర్పుపై ఇపుడు అప్పీలుచేయాల్సి ఉంటుంది. అయితే ఈలోపే వెనువెంటనే అనర్హత వేటు వర్తిస్తుందన్న ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్లను అనుసరించి లోక్‌సభ సచివాలయం ఉత్తర్వులు జారీచేసింది. జైలు శిక్షాకాలంతోపాటు మరో ఆరేళ్లపాటు అంటే ఇపుడు ఎనిమిదేళ్లపాటు ≫2

## మూడంచెల పోరాటం

### ఎఐసిసి అత్యవసర సమావేశంలో నిర్ణయం

**న్యూఢిల్లీ,మార్చి 24:** సూరత్‌కోర్టు విధించిన రెండేళ్ల జైలుశిక్ష తీర్పుతో అనర్హత వేటుకు గురయిన రాహుల్‌గాంధీ భవిష్యత్తు కార్యాచరణ కోసం ఎఐసిసి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీతోపాటు కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, కేంద్ర మాజీ మంత్రి పి.చిదంబరం, ఇతర సీనియర్లు పాల్గొన్నారు. రాహుల్ అనర్హతవేటు అప్రజాస్వామికమని ఒపక్క విపక్షాలు సైతం రాహుల్‌కు మద్దతుగా నిలిచాయి. పార్టీ నిర్వహించిన అత్యవసర సమావేశంలో జాతీయ స్థాయిలో ఒక ఉద్యమంగా నిరసనలు తెలపాలని కాంగ్రెస్ అగ్రనేతల సమావేశం నిర్ణయించింది. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా మూడంచెల ఉద్యమం నిర్వహిస్తామని, ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని కాంగ్రెస్ నేతలు అభిషేక్‌మనుసింఘ్వి, జైరామ్‌రమేష్‌లు తెలిపారు. పార్టీపరంగానే కాకుండా భావసారూప్యతకలిగిన, కలిసి వచ్చే ప్రతిపక్ష పార్టీలన్నింటినీ కలుపుకుని ఉద్యమం నిర్వహించాలని నిర్ణయించారు. అంతేకాకుండా ఇందుకోసం ముగ్గురు సీనియర్లతో కమిటీని కూడా ఏర్పాటుచేయనున్నారు. భవిష్యత్ కార్యాచరణ వివరాలను మరో రెండురోజుల్లో వెల్లడిస్తామని జైరామ్ రమేష్ ≫2

### మాది ప్రజాస్వామ్యంకోసం రక్తం ధారపోసిన కుటుంబం: ప్రియాంక



**న్యూఢిల్లీ, మార్చి 24:** వాయనాడు ఎంపి లోక్‌సభ సభ్యుడు రాహుల్‌గాంధీపై అనర్హత వేటువేస్తూ లోక్‌సభ సచివాలయం తీసుకున్న నిర్ణయంపై ఆయన సోదరి కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. దేశ ప్రజాస్వామ్యం కోసం తమ కుటుంబం రక్తాన్ని ధారబోసిందని, అలాంటి ప్రజాస్వామ్యాన్ని నేడు మోడీ సర్కారు అణిచివేస్తోందని మోడీ ఒకనియంతలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మోడీజీ అమరవీరుడైన ఓ ప్రధాని కుమారుడిని దేశద్రోహి అంటూ మీవాళ్లు విమర్శించారు. రాహుల్‌లాంటి నిజమైన దేశభక్తుడు ఈ కుంభకోణాలగురించి ప్రశ్నించారు. తరతరాలుగా నిజం కోసం పోరాడుతోంది. అదే రక్తం మా నరనరాల్లోప్రవహిస్తోందని ఆమె పేర్కొన్నారు.



ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి

## నలుగురు ఎమ్మెల్యేలపై

# వైఎస్సార్సీ వేటు

### ఆనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి సస్పెన్షన్

### క్రాస్ ఓటింగ్ వల్లనే వారిపై చర్య: సజ్జల

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్రాస్‌ఓటింగ్ పాల్పడ్డారన్న కారణంగా అనుహ్యంగా నలుగురు ఎమ్మెల్యేలపై అధికార వైకాంగ్రెస్‌పార్టీ క్రమశిక్షణ చర్యలకు దిగింది. ఆనం రామనారాయణరెడ్డి, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఉండవల్లి శ్రీదేవిలను పార్టీ నుంచి వైకాంగ్రెస్‌పార్టీ సస్పెండ్ చేసింది. ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఈ విషయాన్ని శుక్రవారం సాయంత్రం మీడియాకు వెల్లడించారు. ఈ మేరకు వైకాంగ్రెస్‌పార్టీ క్రమశిక్షణ కమిటీనిర్ణయం తీసుకుందని చెప్పారు. పార్టీ అధ్యక్షులు, సీఎం జగన్‌తో చర్చించిన తరువాతనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఒక్కో ఎమ్మెల్యేకు రూ.10నుంచి రూ.15కోట్లు ఇచ్చి చంద్రబాబు కొనుగోలు చేపారని బలమైన సమాచారం తమ దగ్గరుందన్నారు. ఇలాంటి కొనుగోలు వ్యవహారాలు ఏ పార్టీకైనా నష్టమేనన్నారు. రోగకారణాన్ని తక్షణం గుర్తించి ఇలాంటి వాటిని తొందరగా తొలిగించుకోవాలన్నారు. అందుకే మా పార్టీ అధ్యక్షుడు సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. విశ్వాసం లేనప్పుడు పార్టీలో ఉంచడం అనవసరమన్నారు. అందుకే వారితో అవసరంలేదని తొలిగించామన్నారు. పార్టీ విప్‌ను ఉల్లంఘించి ఆ నలుగురు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారని పార్టీ నమ్మింది కాబట్టే వారిని సస్పెండ్ చేసామన్నారు. కేవలం అసంతృప్తి వల్ల బయటకు వెళ్లి పోక ప్రలోభాలకు గురి చేస్తేనే వారు క్రాస్ ఓటింగ్ చేసారన్నారు.

చంద్రబాబుకు నైతిక విలువలు ఎక్కడున్నాయన్నారు. ఆయన గతంలో తమ పార్టీ ఎంఎల్ఏలను కొనుగోలు చేసిన పరిస్థితి గమనించే ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారన్నారు. సస్పెండ్ అయిన శాసనసభ్యులు తమ పదవులకు రాజీనామా చేస్తారని చెప్పలేమన్నారు. వారి పనితీరు బాగోలేనందునే సీఎం జగన్ మార్చుకోమన్నారన్నారు. డబ్బుతో పాటు వచ్చే ఎన్నికల్లో సీటు ఇస్తామని టీడీపీ వారిని ప్రలోభ పెట్టిందన్నారు. ఎప్పటికప్పుడు సీఎం శాసనసభ్యుల, మంత్రుల పనితీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారన్నారు. పార్టీ నుంచి గెలిచి, తమకు ఏదో గొప్పతనం ఉందని, ఆ పదవి రాలేదని భ్రమలో పడటం వారి అవివేకమన్నారు. తెలుగుదేశం నుంచి వచ్చిన వాళ్లు మాపై అభిమానంతో వచ్చారన్నారు. తెలుగుదేశం నుంచి బయటకు రావడానికి పార్టీలో అసంతృప్తే కారణం అన్నారు.

## 11మంది టిడిపి సభ్యులు

# మళ్లీ సస్పెన్షన్

### అసెంబ్లీలో రభసరభస

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో శుక్రవారం 11 మంది టీడీపీ సభ్యులు సస్పెండయ్యారు. ఏపీ శాసనసభా బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన రోజు దగ్గరనుంచి శాసనసభనుంచి టీడీపీ సభ్యులు సస్పెండ్ అవుతున్నారు. ఈ పరిస్థితుల నడుమ స్పీకరు కొత్త రూలింగ్ తీసుకుని వచ్చారు. స్పీకరు పోడియం చుట్టూ రెడ్ లైన్ ఏర్పాటు చేసారు. ఈ లైన్‌దాటిన సభ్యులు ఆటోమెటిక్‌గా సస్పెండ్ అవుతారు. నేడు జీవో నెంబర్ 1పై వాయిదా తీర్మానాన్ని కోరుతూ రెడ్‌లైన్ ఇవతలే నిలబడి ఆందోళన చేసారు. టీడీపీ సభ్యుల ఆందోళన మధ్య ప్రశ్నోత్తరాల కార్యక్రమం ముగిసింది. సభలో ఇతరంశాలపై చర్చకు వస్తున్నప్పుడు టీడీపీ సభ్యులు జీవోనెంబరు1పై వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని పట్టుబట్టారు. రెడ్‌లైన్ దాటి వారు పోడియంకు హద్దు చేస్తూ వేసిన రెడ్‌లైన్‌ను దాటారు. దాంతో వారు ఆటోమెటిక్ సస్పెండయినట్లు స్పీకర్ తమ్మినేని సీతారామ్ స్పష్టం చేసారు. వారు రెడ్‌లైన్ దాటడంతో పాటు పోడియం మీదకు రావడాన్ని స్పీకరు తమ్మినేని సీతారామ్ తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. వెలగపూడి రామకృష్ణ, బెండాళం అశోక్, గద్దె రామ్మోహన రావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అచ్చెన్నాయుడు, గొట్టిపాటి, నిమ్మకాయల, ఏలూరు సాంబశివరావు, చిన రాజప్ప, డోలస్వామి, మంతెన రామరాజులను సభ నుంచి సస్పెండ్ చేసారు.

# ప్రజాప్రయోజనాలకే ప్రాధాన్యం

### వ్యవస్థలో పారదర్శకత తెచ్చాం

### క్యాలెండర్‌ను అనుసరించి సంక్షేమ పథకాలు అమలు: సిఎం జగన్

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ ఒక నిర్దిష్టమైన విధానంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అమరావతిలో చంద్రబాబు హయంలో జరిగిన, నిర్మాణాల్లో భారీ అవినీతి జరిగిందన్నారు. చంద్రబాబు హయంలో జరిగిన అవినీతి, ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చల్లో సీఎం జగన్ మాట్లాడుతూ రాజకీయమే కీలకమని తమ ప్రభుత్వం భావించలేదన్నారు. రాజకీయాలకతీతంగా అందరికి సంక్షేమం అందాలని ప్రభుత్వం ఆశించిందన్నారు, ఇచ్చిన వాగ్దానాలన్నింటిని నేర వేర్చేందుకు ప్రతి బడ్జెట్‌లో నిధులు కేటాయించామన్నారు. అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లును ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రూపొందించి ప్రవేశపెట్టారు. అక్కచెల్లెమ్మలు, రైతన్నలు, గ్రామ స్వరాజ్యం కోసం నిర్దేశించిన బడ్జెట్ తమదన్నారు. రాష్ట్రంలో సంక్షేమం అందని పేద కుటుంబాలు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సుమారు 32లక్షల మందికి ఉచితంగా నివేశన స్థలాలు, వారికి రెండు దశలో ఇళ్ళ నిర్మాణం చేస్తున్నామన్నారు. ఏ నెల్లో ఏ సంక్షేమ కార్యక్రమం నిర్వహిస్తామో అవి ముందుగానే వెల్ఫేర్ క్యాలెండరు ద్వారా వెల్లడిస్తామన్నారు. వైఎస్సార్ ఆసరా కార్యక్రమం రేపటన్నుంచి మొదలవుతుందన్నారు. ఏప్రిల్ 5 వరకు వైఎస్సార్ ఆసరా కార్యక్రమం జరుగుతుందన్నారు. మేలో వైఎస్సార్ భరోసా, రైతు కిసాన్ కార్యక్రమం జరుగుతాయన్నారు. అదే నెలల్లో వైఎస్సార్ విద్యాదీవెన, కల్యాణలక్ష్మి, మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ ఇస్తామన్నారు. జూన్‌లో జగనన్న అమ ఒడి కార్యక్రమం జరుగుతుందన్నారు. వ్యవస్థలో పారదర్శకత తీసుకుని వచ్చే విధంగా నాలుగేళ్ల పాలన సాగిందన్నారు. దళిత క్రైస్తవులను ఎస్సీలు. బోయ/వాల్మీకి కులాలను ఎస్టీలు గుర్తించే విషయంలో తీర్మానం చేసామన్నారు. దీనిపై నియమించిన కమిషన్ రాయలసీమ తదితరప్రాంతాల్లో పర్యటించి ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నా మన్నారు. ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలు 98.5 శాతం అమలు చేసామన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీని చూడకుండా పథకాలు అమలు చేశామన్నారు. విలువలు, విశ్వసనీయతే పునాదులుగా పని చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఇది తాను మనస్ఫూర్తిగా చెప్పగలుగుతున్నానన్నారు. లంచాలకు ,అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారులకు మేలు జరుగుతుందన్నారు. నిన్నటి కంటే నేడు, ≫2



శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం జగన్

# వైఎస్సార్సీకి షాక్ ఇచ్చిన 'ఎమ్మెల్సీ'లు

### నిరుత్సాహంలో పార్టీ కేడర్, సమన్వయ లోపమంటూ వ్యాఖ్యలు!

### అధికారంలోకి వచ్చాక తొలిసారి వ్యతిరేక ఫలితం!

### రానున్న సార్వత్రిక 'సమరం'లో విజయానికి అధిష్టానం దృష్టి సారించాలని కేడర్ వినతి!

**అమరావతి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు అధికార పార్టీ నేతలకు ఏమాత్రం మింగుడు పడటం లేదు. ముఖ్యంగా ఉత్తరాంధ్రలో ఈ పరిస్థితి విపరీతంగా ఉందని అంటున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో ఏ మాత్రం పోటీ ఇవ్వలేనిస్థితిలో ఉందని భావిస్తున్న తెలుగుదేశం పార్టీకి పట్టభద్రుల ఎమ్మెల్సీ విజయం కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. తూర్పు, ఉత్తర రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో పోలిస్తే ఉత్తరాంధ్ర టిడిపి అభ్యర్థి అధికార పార్టీ అభ్యర్థిపై భారీ ఆధిక్యంతో గెలుపొందడం ఉత్తరాంధ్ర వైకాపా నేతలను ఆత్మరక్షణలో పడేసింది. గతంలో తెదేపాకు కంచుకోటగా ఉన్న ఉత్తరాంధ్ర సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తన చరిష్మాతో వైకాపాకు కంచుకోటగా మార్చారు. దీంతో ఉత్తరాంధ్రలో తెదేపాకు నామమాత్రం ప్రాతినిధ్యం మాత్రమే దక్కింది. అయితే సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత విశ్వాసపాత్రుడు, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి పార్టీ ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించటం కూడ పార్టీ విజయాల్లో కీలక అంశంగా నిలిచింది. ఆయన రాజకీయ చతురత, సమన్వయ సామర్థ్యం పార్టీ నాయకులు, కార్యకర్తలతో జిల్లాల వారీగా , ప్రాంతాల వారీగా, నియోజకవర్గాల వారీగా నిత్యం సమావేశాలు, ప్రజల్లో తరచూ కన్పించటం వంటి కార్యక్రమాలతో పార్టీని ఏకతాటిపై నడిపించగలిగారు. కాగా, ఇదే స్ట్రాటజీతో అనంతరం జరిగిన ఎంపిటిసి, జడ్పీటిసి, సర్పంచ్ ఎన్నికల్లోనూ పార్టీ అనూహ్యంగా విజయ దుందుభి మోగించింది. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే అంశాన్ని తెదేపా తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటి ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి విజయసాయిరెడ్డి విశాఖపట్నం ఆర్టీసీకాంప్లెక్స్ నుంచి స్టీల్‌ప్లాంట్ వరకు భారీ ఎత్తున పాదయాత్ర చేపట్టి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి వైకాపా ఏమేరకు మద్దతు ఇస్తున్నదీ అనే అంశాని ఇటు ప్రజలకు, అటు ఉద్యోగ సంఘాలకు, పోరాట కమిటీలకు తెలిపారు. ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నేతలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోసమావేశ పరచటం, కేంద్రంలో పెద్దలకు కల్పించటంతో పాటు, వైకాపా ఎంపీల బృందం ప్రధాన మంత్రికి, ఇతర పెద్దలకు వినతిపత్రాలు అందించటం వంటి చర్యలు ప్రజల్లో, ఉద్యోగ సంఘాల్లో గట్టి నమ్మకాన్ని అపుడుకల్గించాయి..దీంతో వైకాపాపై ఆరోపణాస్త్రాలు చేసే తెదేపా యత్నంఒకింత బెడిసికొట్టింది.

**నాడు గడప గడపలో అడుగుపెట్టి.. జీవిఎంసి ఒడిసిపట్టి:** విశాఖ రాజధానిగా ప్రకటించిన వేళ అందుకు జివిఎంసి ఎన్నికలు రెఫరెండంగా భావించిపార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తల సమన్వయంతో విజయసాయి రెడ్డి ≫2


## 77% పెరిగిన అంతర్గత రుణాలు

### 17 ప్రభుత్వరంగ సంస్థలకు రూ. 3,387కోట్ల నష్టం

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వెల్లడైంది. ఈ నివేదికను శుక్రవారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టారు. నివేదికలోని అంశాలను గమనించినప్పుడు 2021-22 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం మొత్తం అప్పులు 3,72,503 కోట్లుగా ఉన్నాయని కాగ్ వెల్లడించింది. ఇందులో 90శాతం మేర రుణాలు, 13.9శాతం వడ్డీతో తీసుకున్నవేనని వివరించింది. 2018 నుంచి 2022 వరకు అంతర్గత రుణాలు 77.54శాతం మేర పెరిగాయి. గడిచిన అయిదేళ్ళలో తలసరి రుణం 61 శాతం మేర పెరిగింది. బడ్జేటేతర రుణాలు కుడా కలిపితే తలసరి రుణం భారం 61శాతం మేర పెరిగింది. బడ్జేటేతర రుణాలు కుడా కలిపితే తలసరి రుణభారం 92,797గా నమోదైంది. వచ్చే ఏడేళ్ళలోగా రాష్ట్ర ప్రభుత్వం రూ.1,29,817 కోట్లు రుణాలన్ని తీర్చాలని కాగ్ తన నివేదికలో వెల్లడించింది. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా వచ్చిన రూ.6,35కోట్లు గ్రాంట్ మురిగి పోయింది. గత ఏడాదిత పోలిస్తే చెల్లించాల్సిన రుణాలు రూ.24,257 మే పెరిగాయి. రూ. 1,18,393 నిధులను ప్రవేశ పెట్టలేదని కాగ్ వెల్ల డించింది. ఇవి బడ్జేటేతర రుణాలుగా పేర్కొంది. 2021-22 ఆర్థిక స్థితిగతులపై కాగ్ నివేదిక విడుదల చేసింది. ఎఫ్ఆర్‌బీఎం చట్టం నిర్దేశించిన పరిమితి కంటే ఆఫ్ బడ్జెట్ రుణాలు 9.85శాతం ఎక్కువగా ≫2

# దేవుడు అసలైన స్క్రిప్ట్ రాశాడు..

### ఎమ్మెల్సీ ఎన్నికలపై చంద్రబాబు



**మంగళగిరి, మార్చి 24, ప్రభాతవార్త :** 23ఓట్లతో 23వ తేదీన, 2023లో టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవడం అసలైన స్క్రిప్ట్ దేవుడు తిరగ రాశాడని చంద్రబాబు పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా వైసీపీనేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, అతని అనుచరులు శుక్రవారం మంగళగిరి తెదేపా కేంద్ర కార్యాలయంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి,అతని అనుచరులకు పసుపుకండువాలు వేసి పార్టీలోనికి చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు. వైసీపీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న గిరిధర్‌రెడ్డి టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలో చేరారన్నారు. వారితోపాటు కోవూరు, గూడురు, నెల్లూరు రూరల్, నెల్లూరుసిటి నియోజకవర్గాల వైసీపీ నేతలు, కొన్ని వందలమంది వైసీపీకి రాజీనామాలు చేసి, నేడు పసుపు కండువాలు కప్పుకున్నారు. అందర్ని సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి రాష్ట్రమంతా గెలుస్తుంది. గిరిధర్‌రెడ్డి లాంటి వారు పార్టీలోనికి రావడం వల్ల ఇంకా పార్టీ బలం పెరుగుతుందని చెప్పారు. జగన్మోహనరెడ్డి పని అయిపోయింది. గిరిధర్‌రెడ్డి లాంటి సేవాభావం ఉన్న వారే జగన్ పార్టీలో ఉండలేకపోతే, సామాన్య కార్యకర్తలు ఎలా ఉంటారు? అని ఎద్దేవ చేశారు. నమ్ముకున్న వారిని నట్టేటముంచే వాడు నాయకుడు కాలేదు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపిని గెలిపించారని గుర్తుచేశారు. 23ఓట్లతో టిడిపి అభ్యర్థి పంచుమర్తి అనురాధ గెలవడం కూడా దేవుడి స్క్రిప్టే...దేవుడి స్క్రిప్ట్. తిరగరాశా డన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఫలితాలు చూశాక, జగన్‌కు నిద్రపట్టడం లేదని, తాడేపల్లి ప్యాలెస్‌లో టివిలు పగులుతున్నాయని ఆరోపించారు. అమరావతి, పోలవరాన్ని సర్వనాశనం చేశాడని, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ నిలిచిపోయాయి. రాష్ట్రంలో ప్రజలకు ప్రశాంతతలేదు, ఎవరూ నిద్రపోయే పరిస్థితి లేదని విమర్శించారు. కార్యకర్తలు ఉత్సాహంతో బాణాసంచా కాలిస్తే, నలుగురికి గాయాలయ్యాయి. ≫2

## దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై సుప్రీంకోర్టుకు 14 విపక్ష పార్టీలు 5లో

వార్త


ఎంత ప్రచారం చేసినా అధర్మం ధర్మం కాదు.

-గాంధీజీ

# మనిషి చేస్తున్న ద్రోహమే ఇది!

తలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనిట్లంటా అన్నట్టుగా మానవాళితో ప్రకృతి వ్యవహరిస్తున్నది. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒక దానివెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ఆస్తినష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనూహ్యమైన మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారి తీస్తున్నాయి. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టంచేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే ఆందోళన వ్యక్తం చేస్తున్నాపట్టించుకునే నాధుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లు పొడవడం దురదృష్టకరం. అభివృద్ధిపేరుతో చివరకు ప్రభుత్వాలు చేస్తున్న,చేపడుతున్న కొన్ని కార్యక్రమాలు పర్యావరణానికి చేటు చేస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలుపెడితే అడవుల నరికివేత, కొండలను తొలచిప్రాజెక్టులు, రహదారుల నిర్మాణాలు, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒకటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో చేసేందుకు నిత్యం అన్వేషణ కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో పదేళ్లలో ఇండియా జనాభా 145కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్లుగా దేశంలోని సహజవనరులపై ఒత్తిడి పెరుగుతున్నదని ప్రధానంగా అటవీ సంపద హరించుకుపోతున్నదని స్పష్టంచేసింది. భారత్‌లో దాదాపు రోజుకు 330ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికల్లోవెల్లడించింది. బొగ్గుగనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్‌వాడకాన్ని నియంత్రించలేకపోతున్నారు. ఇందువల్ల పర్యావరణానికి జరుగుతున్న నష్టం అంతాఇంతా కాదు. ఒక ప్లాస్టిక్‌సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవికాగితాలకే పరిమితమైపోతున్నాయి. ఇక పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాలు వాడకం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వాహనకాలుష్య నియంత్రణ మాటలకే పరిమితమవుతున్నది. పెరుగుతున్న వాహనాల సంఖ్యకు రెట్టింపుస్థాయిలో వాహన కాలుష్యంతోపాటు పరిశ్రమలు వదులుతున్న పొగ అన్నీకలిపి వాయుకాలుష్యాన్ని పెంచుతున్నాయి. ఇలాంటి రకరకాల కారణాలతో భూమి ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీర ప్రాంతాలు దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉన్నదని ఏనాడో పర్యావరణశాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఇలాప్రకృతితో మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణం సమతుల్యం దెబ్బతిన్నందునే రుతువులు గతులు తప్పుతున్నాయి. సకాలంలో వర్షాలు కురవడం లేదు. కురిస్తే ఒకేసారి ఒకేప్రాంతంలో కుంభవృష్టికురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అకాలవర్షాలకు అంతే లేకుండాపోతున్నది. ఈ అకాలవర్షాలతో వ్యవసాయరంగానికి జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. అవేకాదు వరదలు, తుఫాన్‌లతోపాటు భూకంపాలు లాంటి ఉపద్రవాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. యేటాదాదాపు 380కి పైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలుసంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా యేటా లక్షలాదిమంది ఈఉపద్రవాలతో ప్రాణాలు వదులు తుంటే కోట్ల సంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. మరెందరో రోగపీడితులు అవుతున్నారు. ఇక ఆస్తుల నష్టాల గురించి చెప్పాల్సిన పనిలేదు. అయితే కొన్నిసందర్భాల్లో పాలకులు తీసుకుంటున్న ముందుజాగ్రత్త చర్యలవల్ల ప్రాణనష్టాలను తగ్గించగలుగుతున్నారు. కేవలం పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా విజృంభిస్తున్న ప్రకృతికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. సాంకేతికంగా ఎంత పరిజ్ఞానం సంపాదించినా ప్రకృతిముందు తలవంచని పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నారు. ఎన్నో రంగాల్లో అభివృద్ధిసాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. గత వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలోని సెంట్రల్ వానాం ప్రావెన్స్‌లో 2021లో ఒకటేరోజు 475 మిల్లీ మీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లోనది ఉగ్రరూపం దాల్చింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. ఒక్క చైనాయే కాదు ప్రపంచంలోని అనేకదేశాలు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకే దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. తుఫాన్‌ల బారి నుండి తీరప్రాంతాలు తప్పించుకోలేకపోతున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే దివిసీమను శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. ఇక ఉత్తరాఖండ్ గురించి పరిస్థితి అంచనాలకే అందదు. వరదలు ఎప్పుడు, ఏ రూపంలో ముంచుకొస్తాయో భూకంపాలు విరుచుకుపడుతాయో చెప్పలేని పరిస్థితి. ఏదిఏమైనా ఈ ఉపద్రవాల నియంత్రణకు పర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాల్సిఉంది. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా ఇలాంటి ప్రళయాలు తప్పవు. భారీమూల్యం చెల్లించక తప్పదు.

> ప్రకృతిని అనుసరించడం వల్లకాక, ప్రకృతితో పోరాడటం వల్లనే మానవుడు ఈనాటి స్థితికి రాగలిగాడు.
>
> 
>
> స్వామి వివేకానంద

> చెడుకు ప్రతీకారం చెడుద్వారానే తీర్చుకోవడం తమ హక్కు అనుకుంటారు మానవులు. అలా చేయలేకపోతే వాళ్ల స్వేచ్ఛకు భంగం వాటిల్లినట్లు బాధపడతారు.
>
> 
>
> అరిస్టాటిల్

## ప్రజావాక్కు

### ప్రత్యేక హోదాపై కుప్పిగంతులు!

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చే విషయంలో కేంద్ర మంత్రులు ఎవరికి తోచిన భాష్యం వాళ్లు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. అసలు హోదా డిమాండ్ చేసింది. బిజెపి సీనియర్ నేతలు వెంకయ్యనాయుడుగారు, అరుణ్‌శౌరిగారు అదీ రాజ్యసభలో. వారిడిమాండ్‌మేరకు ఆనాటిప్రధాని అదేసభలోహామీ ఇచ్చారు. పాలకులకు చిత్తశుద్ధి ఉంటే ఆ మేరకు పార్లమెంటులో బిల్లు పెట్టి హామీల అమలు చేయవచ్చు. విశ్వసనీయత, నిజాయితీ లేని పాలకులవలన ప్రజాస్వామ్యం వ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకం అవుతుంది. ఒకరు ముగిసిన అధ్యాయంఅంటారు. మరొకరు ఏ రాష్ట్రానికి హోదా లేదంటారు. మరొకరు ఏ రాష్ట్రానికైనా ప్రత్యేక హోదా ఇస్తే దేశంలో అశాంతి వస్తుందంటారు. హోదా అడిగిన పెద్దలకు ఇవేమీ తెలియవా? మెడలు వంచి తీసుకువస్తామని ప్రజలను మభ్యపెట్టిన నేతలు తేలుకుట్టిన దొంగలా మొహంచాటేస్తున్నారు. నైతిక నిబద్ధత లేని నేతలకు ప్రజలు తగినబుద్ధి చెప్పాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పెరుగుతున్న వైరస్

తెలుగు రాష్ట్రాల్లో హెచ్3ఎన్2 వైరస్ త్వరగా వ్యాపిస్తూ వేలాది మందిని తీవ్ర అస్వస్థకు గురిచేసే అవకాశం ఉందన్న జాతీయఆరోగ్యశాఖ హెచ్చరికల పట్ల రాష్ట్రప్రభుత్వాలు అప్రమత్తంకావాలి. పెద్దఎత్తున సభలు, సమావేశాలు, రోడ్‌షోలు జరుగుతుండడం, పండుగల, తీర్థయాత్రలపేరిట ప్రజలు యాత్రలు చేస్తుండడం, ప్రజలు మాస్కులు ధరించకపోవడం ముఖ్య కారణాలుగా ఆరోగ్యశాఖ పేర్కొంది. పెద్దసంఖ్యలో పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు సదరు వైరస్ బారిన పడుతుండడం ఆందోళనకరం. ఈ వైరస్‌కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సత్వర చికిత్స అందించే ఏర్పాట్లు తక్షణంచేయాలి. వ్యాధి నిర్ధారణ కోసం కావాల్సిన కిట్లను అందుబాటులోకి తేవాలి. సదరు వ్యాధిని ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి తీసుకురావాలి. ఇ

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వరకట్న వధ

ప్రజలకు సేవలు అందించడంలో కేరళ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందే ఉంటుంది. నేరాలు తిరస్కరింపబడతాయి. లేదా శిక్షింపబడతాయి. అయితే కేరళప్రభుత్వం నూతనంగా ఒక కొత్త నిబంధన తీసుకువచ్చింది. దానిప్రకారం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా కట్నం తీసుకోలేదని ధృవపరుస్తూ తెలియచేసే నోడౌరీ డిక్లరేషన్‌ను కుటుంబ సభ్యుల సంతకంతో ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించింది. ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ డిక్లరేషన్ సమర్పించాల్సి ఉంటుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### అదృశ్య శక్తులపై విచారించాలి!

వివేకానందరెడ్డి హత్య చేసు దర్యాప్తు పురోగతిపై సుప్రీం కోర్టు సిబిఐపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే అసలు దర్యాప్తు సిబిఐకి ఎందుకు అప్పగించవలసి వచ్చింది? ఆపైన దర్యాప్తు పక్క రాష్ట్రానికిఎందుకు మార్చవలసి వచ్చింది. హత్య జరిగి నాలుగు సంవత్సరాలు అయినా పురోగతి లేదంటే రాష్ట్రంలో చట్టబద్ధ పాలనకు, రాజ్యాంగవ్యవస్థల విధినిర్వహణకు అవకాశం లేదన్న చేదు నిజాన్ని న్యాయవ్యవస్థ విస్మరించకూడదు. జాప్యానికి సిబిఐతోపాటు రాష్ట్ర పోలీసులు, రాష్ట్ర, కేంద్ర పాలకులు కూడా బాధ్యులే. సిబిఐ దర్యాప్తునకు అనేక అడ్డంకులు సృష్టిస్తే దానిపై కేంద్రహోంశాఖ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడాన్ని సుప్రీంకోర్టు విచారించాలి. ఈ దశలో దర్యాప్తు అధికారిని మార్చడం సమస్యకు పరిష్కారం కాజాలదు. కేసు విచారణ రోజువారీ జరిగేలా ఆదేశాలు ఇవ్వాలి.

-జి.భారతి, ఏలూరుజిల్లా

### ఆర్థికంగా ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమ్స్, అసిస్టెంట్ఇంజినీర్స్, డిఎవంటిపరీక్షాపత్రాలు లీకయి పరీక్షలు రద్దుకావడం దురదృష్టకరం. దీనివల్ల అనేకమంది సీరియస్ అభ్యర్థులు ఆర్థికంగా, మానసికంగా కుంగిపోయి స్థైర్యం కోల్పోయి ఒక రకమైన నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇలాంటివారికి రాష్ట్రప్రభుత్వం భరోసాకల్పించాలి. అన్ని పనులు వదిలేసి అనేక అప్పులుచేసి ఎంతోవిలువైన సమయం వెచ్చించి టిఎస్‌పిఎస్‌సి పరీక్షలకుహాజరయిన నిరుద్యోగులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి. అలాగే గ్రూప్-1 లాంటి ఉన్నతోద్యోగం సాధించి బంగారు తెలంగాణలో భాగస్వామ్యం కావాలని అనేక మంది ఉద్యోగులు దీర్ఘకాలిక సెలవుపెట్టి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు ప్రిపేరయ్యారు. ఇలాంటి వారికి వారి సెలవు కాలాన్ని ఆన్‌డ్యూటీగా పరిగణిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-శాగ శ్రీనివాస్, చిన్నపెండ్యాల, జనగాం జిల్లా

### స్వయంకృతాపరాధం!

శాసన మండలి ఎన్నికల్లో ఓటమి తర్వాత రాష్ట్రబిజెపి నేత మాధవ్‌గారుజనసేన, వైకాపాలతో తమపార్టీ సంబంధాలపై వ్యాఖ్యానిస్తూ బిజెపి, వైకాపా ఒక్కటే అన్న ప్రచారం కూడా నష్టం కలిగించిందన్నారు. అలాగే ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలు కూడా ప్రభావం చూపుతున్నాయన్నారు. నిజానికి రాష్ట్ర, కేంద్ర బిజెపినేతల వ్యవహారశైలి రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. ముఖ్యమంత్రి ప్రధానమంత్రిని కలిసిన ఏ సందర్భంలోనూ వాస్తవాలు చెప్పడంలేదు.

-కృష్ణా, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయొద్దు

**భగవంతుడికంటే ధార్మికంగా నైతికదృఢతత్వంతో ఆధ్యాత్మికతతో, త్యాగనిరతతితో సమర్థతతో, దక్షతతో ఆదర్శజీవనాన్ని సాగించేవారు గొప్పవారని, వారిమాటలను ప్రజలు విశ్వసిస్తారని వ్యాస మహర్షి స్పష్టం చేశారు. మఠాధిపతులు, స్వామిజీలు, సంతులు, పండితులు, విజ్ఞానసంపన్నులు తదితర పెద్దలందరు పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయనేతల కోసం కొందరు పండితులు, స్వామిజీలుశాస్త్రాల ను కూడా వక్రీకరిస్తున్నారనే అభిప్రాయాలు రానురాను జనంలో బలపడుతున్నాయి. పంచాంగ శ్రవణాలు నేతల మెప్పుకోసం, వారి మన్ననలను పొందేందుకు కొందరు ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరం. ఏదిఏమైనా పంచాంగశ్రవణ పండితులు, స్వామిజీలు, ఇతర పెద్దలందరూ శతాబ్దాలతరబడి అనాదిగా వస్తున్న పవిత్రమైన పంచాంగశ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసంకాదు.**

దామెర్ల సాయిబాబ

ఏ శాస్త్రమైనా మదించినకొద్దీ కొత్త విషయాలను ఆవిష్కరిస్తుంది. శాస్త్రాలను అధ్యయనం చేసిన పండితులు స్వామిజీలు, పీఠాధిపతులు తదితర వైజ్ఞానిక సంపన్నులు వాటిలోని అంతర్యాన్ని, మారిన కాలమాన పరిస్థితులకనుగుణంగా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వాటిల్లోని విషయాలను అందించాలి. అప్పుడే ఆ శాస్త్రాలపైన, వాటిని బోధించే పెద్దలపైన, వాటన్నింటికి మూలమైన దైవంపైన విశ్వాసం మాత్రమే కాదు ఆరాధనాభావం కూడా పెరుగుతుంది. ఇందులో దైవం కంటే ఈ పెద్దల పాత్రే కీలకం. అందుకే వారు ప్రవచించడం, ప్రబోధించడమే కాదు వీలైనంతవరకు ఆచరించిచూపించే విధంగా ఆదర్శప్రాయంగా వారి వేషభాషలు, ప్రవర్తన, వ్యవహారశైలి ఉండాలి. అందుకు భిన్నంగా ఉన్నట్లు ప్రజలుగ్రహిస్తే వారి బోధనలకు విశ్వసనీయత ఉండదు. అందుకే కొందరు మఠాధిపతులకు, పీఠాధిపతులకు, స్వామిజీలకు అపారమైన ప్రజాదరణతో వారి ప్రవచనాలు వినేందుకు తండోపతండాలుగా ప్రజలు తరలివస్తుంటే మరికొందరి స్వామిజీల ప్రసంగాలకు కొన్నిరాజకీయ సమావేశాలకు తరలించినట్లు కూలి జనాన్ని తరలించాల్సి వస్తుంది. వాస్తవంగా భారత్‌లో శాస్త్రాలకు కొదవ లేదు. ఏదిఎప్పుడు ఎలాచేయాలో అనే వివరాలను చాలా స్పష్టంగా శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. దాన్ని అర్థంచేసుకొని అన్వయించుకోవడంలోనే అసలు విషయం దాగి ఉంది. తెలుగు ప్రజలకు ప్రధానమైన పండుగల్లో పవిత్రమైన తెలుగు పండగ ఉగాది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ప్రపంచంలో ఉన్న తెలుగువారందరూపరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు. సకల సౌకర్యాలతో అష్టలక్ష్ములతో తులతూగాలని శుభాకాంక్షలు అందచేసుకుంటూ పండుగలు జరుపుకోవడం ఆనవాయితీ. వాస్తవానికి పండుగలు సమాజానికి జీవ ఆధారం. అవి నూతనోత్తేజాన్ని ఇస్తాయనడం కూడా కాదనలేం. గత స్మృతులు గుర్తు తెచ్చుకొని బంధుమిత్రులతో ఆనందంగా గడిపేతొలి పండుగ ఇది. అన్నింటికంటే మించి పల్లె సీమలకు ముఖ్యంగా రైతుల జీవనవిధానంతో ఈ పండుగ కొంతవరకు ముడిపడిఉంది. వ్యవసాయానికి సంబంధించి రైతులు భవిష్యత్ ప్రణాళికలను చేసుకునేందుకు ఈ పండుగ సందర్భంగా పండితులు, స్వామీజీలు, పీఠాధిపతులు చేసే పంచాంగశ్రవణంపై ఆధారపడుతుంటారు. ఉగాదిరోజు తెలుగురాష్ట్రాల్లో మారుమూల గ్రామాల్లో సైతం కొత్త సంవత్సరంలో వర్షాలు ఎలాఉన్నాయి? ఏ పంటలకు అనుకూలం? ఆదాయ వ్యయాల పరిస్థితి, వ్యక్తిగతంగా రాశుల స్థితిగతులు, తదితర విషయాలు ఈ పంచాంగశ్రవణంలో పంచాంగాలు చూసి పండితులు వివరిస్తుంటారు. అందుకోసం గ్రామాల్లో ఉన్న రైతులు ఉగాది రోజు సాయంత్రానికి దేవాలయం వద్దనో, లేదా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దనో సమావేశమై పంచాంగ శ్రవణాన్ని శ్రద్ధాభక్తులతో వింటారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రభుత్వం అధికారికంగానే ఈ పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఒకనాడు ఈ పంచశ్రవణానికి ఎంతో ప్రాముఖ్యత ఉండేది. రాను రాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. పర్యావరణంలో వచ్చిన మార్పుల కారణంగా రుతువులు గతులు తప్పుతున్నాయి. వరుణదేవుడి అడుగులు వాతావరణ శాస్త్రజ్ఞుల అంచనాలకు కూడా అందడం లేదు. దీనికితోడు పంచాంగాలు లెక్కకు మించి వస్తున్నాయి. శాస్త్రం ఒక్కటే అయినా అన్వయించే శాస్త్రజ్ఞుల ఆలోచన, అవసరాలను బట్టి అవి మారిపోతున్నాయి. ఇందులో రాజకీయం ప్రవేశించాక పరిస్థితి మరింత దిగజారిపోయింది. ప్రతియేడాది రాజకీయ పార్టీలకు సంబంధించి పార్టీ ఆఫీసుల్లో ఈ పంచాంగ శ్రవణాలు జరుగుతుంటాయి. మొన్న బుధవారం శోభకృత్ నామ ఉగాది పండుగ నాడు హైదరాబాద్‌లో అధికార పార్టీతోసహా కాంగ్రెస్, బిజెపి, టిడిపి, నాలుగు పంచాంగ శ్రవణాలు జరిగాయి. అధికార పార్టీ బిఆర్ఎస్ అధికారికంగానే రవీంద్రభారతిలో పంచాంగ శ్రవణాన్ని ఏర్పాటు చేశారు. పలువురు మంత్రులతో పాటు అధికారులు పాల్గొన్నారు. ఈ నాలుగు చోట్ల పండితులు చేసిన పంచాంగ శ్రవణాలను పరిశీలిస్తే ఒకదానికొకదానికి పొంతన ఉండదు. ప్రతిపార్టీకి కొత్త సంవత్సరంలో ఎదురుండదని, అధికారంలో ఉన్నవారు తిరిగి అఖండ విజయం సాధిస్తారని, ప్రతిపక్షంలో ఉన్నవారైతే అధికారంలోకి వచ్చేందుకు అవకాశాలున్నాయని చెప్పారు. శాస్త్రం ఒక్కటే. రకరకాల విన్యాసాలతో, అభినయాలతో కొందరు పండితులు చేసిన, ఇలాంటి శ్రవణాల వల్ల వారి పట్లే కాదు పవిత్రమైన వేదాలు, పవిత్ర గ్రంధాలపై భక్తి, గౌరవాలు

**ఒక్క మాట**

సన్నగిల్లు తున్నాయి, ఇలాంటి పంచాంగ శ్రవణాల వల్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గిపోతున్నది. అందరూ అలానే చేస్తున్నారని చెప్పడంలేదు కాని అధికశాతం ఆ బాటలోనే పయనించడం దురదృష్టకరం. ప్రజా ప్రభువులను ప్రసన్నం చేసుకోవడానికి ఎన్నో మార్గా లున్నాయి. కానీ అత్యంత పవిత్రమైన శాస్త్రాన్ని వాడుకోవడం ఏ మాత్రం ధర్మం కాదు. ముఖ్యంగా హిందుమత సంప్రదాయాల ను, దైవాలను విశ్వసించేవారిలోఎలాంటి ప్రభావం చూపుతున్నా యో పండితులు, స్వామిజీలు ఆలోచించాలి. ఏదో విమర్శల కోసమో, తప్పుపట్టడం కోసమో ఇది రాయడం లేదు. క్షేత్రస్థాయిలో సామాన్యుల భావాలను, వాస్తవ పరిస్థితులకు అద్దంపట్టే ప్రయత్నమే ఇది. సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరుగుతున్నా, మరెంత అభివృద్ధి సాధిస్తున్నా అంతకు రెట్టింపు స్థాయిలో పెరు గుతున్న మానసిక ఒత్తిడిల నుంచి బయటపడి ప్రశాంతత కొరకు దైవం పట్ల మొగ్గుచూపేవారి సంఖ్య పెరుగుతున్నది. గతంలో ఆరుపదులు దాటినవారు మాత్రమే గుడికి వెళ్లేవారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చిన్నాపెద్ద అందరూ దేవాలయాలకు వెళ్తున్నారు. దేవునికి సమర్పించుకునే కానుకలు ఏమేరకు సద్వినియోగం అవుతున్నాయో అనే అనుమానాలు పట్టించుకోకుండా కోట్లాది రూపాయలు సమర్పించుకుంటున్నారు. మరోకపక్క దేవుడి సొమ్మును భోంచేసేవారు తక్కువ సంఖ్యలో లేరు. దేవుడి సొమ్మును దొంగలించిన వారు భూములను ఆక్రమించిన వారు ఎదుర్కొనే బాధలను కశ్యపశాస్త్రం వెల్లడిస్తున్నది. సంసారమగ్నుడైన మానవుని మనోవ్యాకులతను పోగొట్టేందుకు సుఖదుఃఖాలను సమానంగా చూసేందుకు, పాపపుణ్యాలను వివరించి వాటి వల్ల సంభవించే ఫలితాలు తెలిపి సన్మార్గంలో నడిపేందుకు సనాతన ధర్మకర్మిష్టులైన మన పూర్వీకులు ఎన్నో గ్రంథాలు రచించారు. సామాన్యులకు సైతం అర్థమయ్యేరీతిలో తత్వరరహస్యాలతో ఎన్నో ఇతిహాసాలు అందించారు. వీటి ప్రామాణికతను, ప్రాముఖ్యతను వివరించి వాటి పరమార్థం ప్రజలకు అందించడంలో ఈ పెద్దలు పోటీపడాలి. అందుకే వారు ఎంతో సమన్వయశీలురుగా, నియమనిష్టపరులుగా, ఆదర్శప్రాయులుగా, పూజ్యనీయులుగా ప్రజలకు కన్పించాలి. అంతేకాదు వారి ప్రవచనాలు సామాన్యమానవులను ముఖ్యంగా రాజకీయనేతలను సాక్షాత్తు శ్రీరాముడు వంటి దైవాలతో పోల్చితే వారి గౌరవమే వారే దిగజార్చుకున్నట్ల వుతుందనే విషయాన్ని వారు గుర్తుంచుకోవాలి. భగవంతుడ్ని మెప్పించ గల్గిన నిజమైన, నిస్వార్థ, నిరాండబర భక్తులు ఎవరైనా ఈ కలియుగంలో ఉంటే పోల్చడం కొంతవరకు సమంజసం కావచ్చేమోకానీ అలాంటి వ్యక్తులు కానీ, పరిస్థితులు కాని దుర్భిణి పెట్టి వెతికినా కన్పించరు. భగవంతుడికంటే ఆచరించిచూపించే నిజమైన భక్తులే గొప్పవారనే విషయాన్ని భారతంలోని వ్యాసుడు చాలాస్పష్టంగా పేర్కొన్నారు. కురుక్షేత్ర సంగ్రామంలో విజయం సాధించి పాండవులకు రాజనీతి బోధించమని అంపశయ్యపై ఉన్న భీష్మాచార్యులను సాక్షాత్తు శ్రీకృష్ణుడు అభ్యర్థించాడు. తాను మరణానికి చేరువలో ఉన్నానని, నోరు రావడం లేదని, జ్ఞాపక శక్తి లేదని, ఈ దశలో తాను ఏమీ చెప్పలేనని, భీష్ముడు నిస్సహాయత వ్యక్తం చేశాడు. నీకు జ్ఞాపక శక్తితోపాటు అన్నిశక్తులను ఇస్తున్నాను నీ మనువలకుధర్మప్రబోధం చేయమని శ్రీకృష్ణుడు కోరాడు. ఆ శక్తులన్నీ నాకు ఇచ్చి నాతో చెప్పించే కంటే సాక్షాత్తు భగ్వత్‌స్వరూపుడు వైన నీవే అదేదో చెప్పొచ్చు కదా అని భీష్ముడు సందేహం వెలబెట్టాడు. కురుక్షేత్ర సంగ్రామం ప్రారంభం కానున్న సమయంలో అర్జునుడికి భగద్గీత బోధించాను, అతనికి కొంచెం కూడా అర్థమైనట్లు కన్పించలేదు. నీ నూటయాభై సంవత్సరాల అనుభవం ఆదర్శం, త్యాగం, జీవనశైలితో శాస్త్రాన్ని వడబోసి బోధిస్తే నమ్మకం కలుగుతుందని, వారు ఆచరిస్తారని శ్రీకృష్ణుడు స్పష్టం చేశారు. భగవంతుడి కంటే ధార్మికంగా నైతిక దృఢతత్వంతో ఆధ్యాత్మికతతో, త్యాగనిరతతితో సమర్థతతో, దక్షతతో ఆదర్శజీవనాన్ని సాగించేవారు గొప్పవారని, వారి మాటలను ప్రజలు విశ్వసిస్తారని వ్యాసమహర్షి స్పష్టం చేశారు. మఠాధిపతులు, స్వామిజీలు, సంతులు, పండితులు, విజ్ఞానసంపన్నులు తదితర పెద్దలందరు పెద్దమనసుతో ఆలోచించాలి. రాజకీయ నేతల కోసం కొందరు పండితులు, స్వామిజీలు శాస్త్రాలను కూడా వక్రీకరిస్తున్నారనే అభిప్రాయాలు రానురాను జనంలో బలపడుతున్నాయి. పంచాంగ శ్రవణాలు నేతల మెప్పుకోసం, వారి మన్ననలను పొందేందుకు కొందరు ప్రయత్నించడం అత్యంత దురదృష్టకరం. ఏదిఏమైనా పంచాంగ శ్రవణ పండితులు, స్వామిజీలు, ఇతర పెద్దలందరూ శతాబ్దాల తరబడి అనాదిగా వస్తున్న పవిత్రమైన పంచాంగ శ్రవణాన్ని ప్రహసనం చేయడం ఏమాత్రం సమంజసంకాదు. ●

# నిరుద్యోగులకు భరోసా ఇవ్వడమే ప్రభుత్వ బాధ్యత!

రావుల రామ్మోహన్‌రెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో 2014లో నియామకాల ప్రక్రియను సజావుగా ముందుకు తీసుకుపోవడానికి తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ఏర్పాటు చేసి 2015లో బోర్డులో పూర్తిస్థాయిలో సభ్యులను నియమించారు. 2015 నుండి 2018 వరకు వివిధ నోటిఫికేషన్లు జారీచేసిన టిఎస్‌పిఎస్సీ దాదాపు 34వేల ఉద్యోగాలు సాఫీగానే భర్తీ చేశారు. చిన్నచిన్న లోపాలు తప్పితే ఎక్కడా పెద్దగా వివాదాలు లేకుండా నియామక ప్రక్రియ పూర్తి చేసి ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్లకు ఆదర్శంగా నిలిచారు. గురుకుల, టిఆర్టి, గ్రూప్-2, గ్రూప్-4, ఫారెస్ట్ విభాగం, సాఫ్ట్‌నర్స్, వాటర్ గ్రిడ్, స్టాటికల్ ఆఫీసర్స్, హాస్టల్ వెల్ఫేర్ తదితర పరీక్షలు నిర్వహించి నియామక ప్రక్రియ పూర్తి చేశారు. పోలీసు డిపార్ట్‌మెంట్ విభాగాల్లో 2015, 2018లో కలిపి26వేల ఉద్యోగాలు భర్తీచేశారు. 2018లో గురుకుల బోర్డు ద్వారా నాలుగువేల గురుకుల టీచర్లను భర్తీ చేశారు. ఇతర సంస్థలు మరో పదివేల ఉద్యోగాలుభర్తీ చేశారు. 2015 నుండి 2018 వరకు అన్నిరకాల ప్రభుత్వ ఉద్యోగాలు కలిపి నోటిఫికేషన్లు జారీచేసి పరీక్షల ద్వారా దాదాపు 70వేల ఉద్యోగాలు భర్తీ చేశారు. 2018 డిసెంబర్‌లో జరిగినసాధారణ ఎన్నికలలో విజయం సాధించి రెండవసారి అధికారం చేపట్టిన టిఆర్ఎస్ 2022 మార్చి8వరకు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ల గూర్చి మాటే మర్చిపోయింది. 2022 మార్చి 9 అసెంబ్లీలో సిఎం తన ప్రసంగంలో 80వేల ఉద్యోగాలను భర్తీ చేయడానికి వెంట వెంటనే నోటిఫికేషన్లు జారీ చేస్తామని వార్షిక క్యాలెండర్ ఇస్తా మని పేర్కొన్నారు. ఈ ప్రకటనతో 30లక్షల మంది నిరుద్యో గులు పుస్తకాలతో కుస్తీపట్టారు. మొత్తం40లక్షల మంది అప్లయ్ చేశారు. అభ్యర్థులు ఫీజుల రూపంలో మొత్తం 12వందల కోట్ల రూపాయలు చెల్లించారు. 80వేల ఉద్యోగాలలో భాగంగా ఇప్ప టివరకు 60వేల ఖాళీలకు ఆర్థికశాఖ అనుమతి ఇచ్చి 45వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీచేసి కొన్నిరకాల పరీక్షలు నిర్వ హించి, మరికొన్ని పరీక్ష తేదీలు పెండింగ్‌లో పెట్టారు. ఇంకా 20వేల ఉద్యోగాలకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వలేదు. అభ్యర్థుల ఆశలపై నీళ్లు చల్లిన టిఎస్‌పిఎస్‌సి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి నియామక ప్రక్రియను పబ్లిక్ సర్వీస్ కమిషన్ త్వరగా పూర్తిచేస్తారని నిరుద్యోగులు భావించారు. నిరుద్యోగులతోపాటు కొంత మంది ఉద్యోగులు కూడా సెలవులు పెట్టి కుటుంబాలకు దూరంగా ఉంటూ ఉన్నతమైన ఉద్యోగాలకోసం గతసంవత్సరం నుండి వివిధ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారు. అంతా సాఫీగా అవుతుంది అనుకుంటున్న సమ యంలో టిఎస్‌పిఎస్‌సిలో పనిచేసే ఉద్యోగులే పరీక్ష పేపర్లు లీక్ చేయడం, నిర్వహించిన నాలుగు రకాల పరీక్షలురద్దు చేయడం, జరగబోయే మరికొన్ని పరీక్ష తేదీలు రద్దు చేయడంతో అన్నిరకాల పరీక్షలకి ప్రిపేర్ అవుతున్న 40లక్షలమందిఅభ్యర్థుల గుండెలు పలిగాయి. కుదుపునకు లోనైన నిరుద్యోగులకుబలమైన భరోసాఇచ్చే బాధ్యత ఇప్పుడు టిఎస్‌పిఎస్‌సితోపాటుప్రభుత్వం, అన్నిరకాల పార్టీలు సంస్థలుతీసుకోవాలి. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లోపు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలి. గత సంవత్సరం నుండి ఆర్థికంగా నష్ట పోయిన నిరుద్యోగులకు నిరుద్యోగభృతి చెలిస్తేరాబోయే పరీక్షల ప్రిపరేషన్‌కి ఆర్థికపరంగా కొంత ఉపశమనం కలుగుతుంది. ●

# సింగరేణి ఎన్నికల నిర్వహణలో జాప్యమెందుకు?

వి.రత్నాకర్ రావు


తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2017 అక్టోబర్ 5న సింగరేణిలో కార్మిక సంఘాలకు 6వ విడత ఎన్నికలు జరిగినవి. ఈ ఎన్నికల్లో రెండోసారి టిబిజికెఎస్ అధికార టిఆర్ఎస్ పార్టీని ఉపయోగించుకొని చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాల ప్రక్రియను వెంటనే పునరుద్ధరించి నియామకాలు చేపిస్తామని వాగ్దానాలు చేసి గెలిచింది. తిరిగి ఎన్నికలు 2019లో జరగాల్సిఉండగా గుర్తింపు సంఘం ఆమోద పత్రం సుమారు ఆరు నెలల ఆలస్యంగా 2018 ఏప్రిల్‌లో ఇచ్చారని అప్పటి నుంచి రెండేళ్ల కాల పరిమితి లెక్కించాలని గుర్తింపు కార్మిక సంఘం పట్టుబట్టింది. అనంతరం కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో రెండేళ్లపాటు ఎన్నికలు జరగలేదు. కొవిడ్-19 తగ్గాక కూడా సింగరేణి ఎన్నికలు నిర్వహించలేదు. సింగరేణి సంస్థలో సుమారు 25 సంవత్సరాల క్రితం మొదట 1998లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు ఆరుసార్లు నిర్వహించగా 1998లో తొలిసారి, రెండవసారి 2001లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ విజయం సాధించింది. 2003లో జరిగిన 3వసారి ఎన్నికల్లో ఐఎన్‌టియుసి గెలిచి నాలుగేళ్లపాటు కొనసాగింది. 2007లో 4వసారి జరిగిన ఎన్నికల్లో ఏఐటియూసి తిరిగి 3వ సారి విజయం సాధించింది. 2012లో తెలంగాణ వాదం ఎక్కువగా ఉండటం సింగరేణి కార్మికులు కూడా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొంటున్న నేపథ్యంలో 5వ సారి జరిగిన ఎన్నికల్లో టిబిజికెఎస్ విజయం సాధించి నాలుగేళ్లు సాగింది. తిరిగి ఆరోసారి 2017లో గెలిచిన టిజిబికెస్ కరోనా పేరుతో కొంతకాలం ఆ తర్వాత ఎన్నికలు వాయిదా వేస్తూ వస్తుంది. ప్రస్తుతం సింగరేణిలో 43వేల మంది పర్మిట్ కార్మికులు పనిచేస్తున్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత 20వేలమంది పర్మినెంట్ కార్మికులు ఉద్యోగాలు కోల్పోవడం లేదా రిటైర్ అవ్వడం జరిగింది. కొత్తగా రిక్రూట్మెంట్ లేదు. కాంట్రాక్టు కార్మికులు 10వేల నుండి 33వేలకు చేరుకున్నారు. ఆరు జిల్లాల్లో 11 ఏరియాల వారీగా విస్తరించి ఉంది. 2018లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంతంలో బాగా లబ్ధిపొందింది. తిరిగి ఎన్నికలు జరిపితే రాబోయే అసెంబ్లీఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో, సింగరేణి గుర్తింపు ఎన్నికల నిర్వహణపై బిఆర్ఎస్ సర్కార్ ఆచితూచి వ్యవహరిస్తుంది. టిబిజికెఎస్ యూనియన్ పనితీరుపై అధికార పార్టీ చేపట్టిన ఇంటర్నల్ సర్వేలో యూనియన్ పట్ల కార్మికుల్లో అసంతృప్తి ఉన్నట్లుతేలడంతో సర్కార్ ఇన్నాళ్లుగా ఎన్నికలపై నాన్చుడు ధోరణి అనుసరిస్తూ వస్తుంది. సర్కార్ కనుసన్నలలో ఉంటున్న సింగరేణి యాజమాన్యం సైతం ఎన్నికల నిర్వహణ వల్ల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలుగుతుందంటూ సాకు చూపుతూ వచ్చింది. సింగరేణిలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ అన్ని కార్మిక సంఘాలు జెఎసిగా ఏర్పడి ఆందోళనలు చేపట్టాయి. కార్మిక సంఘాల ఒత్తిడితో కేంద్ర కార్మిక శాఖ రంగంలోనికి దిగి



అన్ని యూనియన్ల సభ్యత్వాలతోపాటు ఎన్నికల ముందు తీసుకోవలసిన చర్యలను పర్యవేక్షించింది. సింగరేణి ఎండి శ్రీధర్ 2022జూన్ 8న రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లెటర్ రాశారు. అయితే కొవిడ్‌తోపాటు సింగరేణి ఎలక్షన్ల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై చూపితే ఇబ్బంది పడాల్సివస్తుందని భావించిన రాష్ట్ర సర్కార్ ఎన్నికలను వాయిదా వేయించాలనే పరిస్థితులు వెతుకుతున్నది. సింగరేణి మేనేజ్‌మెంట్ కూడా ప్రభుత్వానికి అనుకూలంగానే వ్యవహరిస్తుంది. సింగరేణిలో గుర్తింపు ఎన్నికల జాప్యంపై సంస్థ సిఎండి, ఆర్ఎల్‌సి, సిఎల్‌సిలను ప్రతివాదులుగా పేర్కొంటూ ఏఐటియూసి యూనియన్ 2022ఆగస్టు4న హైకోర్టును ఆశ్రయించింది. మూడుసార్లు వాదనలు విన్న న్యాయస్థానం మూడు నెలలో ఎన్నికలు నిర్వహించాలని చెప్పింది. అయినా సింగరేణి మేనేజ్‌మెంట్ ఎన్నికలకు సిద్ధంగాలేకపోవడంతో తిరిగి కన్‌టెంప్ట్ ఆఫ్ కోర్టుకు వెళ్లాలని ఎఐటియుసి నిర్ణయించింది. హైకోర్టు ఆదేశాలున్న నేపథ్యంలో ఈనెల మార్చి 13న హైదరాబాద్‌లో అన్ని కార్మిక సంఘాలతో సెంట్రల్ డిప్యూటీ లేబర్ కమిషన్ అధ్యక్షతన సమావేశమై సమీక్షించింది. ఈ సమావేశానికిసింగరేణి యాజమాన్యం రిజిస్టర్ కాబడి ఉన్న 13 కార్మిక సంఘాల ప్రతినిధులను ఆహ్వానించి సింగరేణి ఎన్నికల నిర్వహణ కోసం అభ్యంతరాలు, సలహాలు, సూచనలు తెలియచేసేందుకు సమావేశంలో చర్చ జరిగింది. ఈ సమావేశంలో యాజమాన్యం మార్చి, ఏప్రిల్, మే నెలలో బొగ్గు ఉత్పత్తికి డిమాండ్ ఉంటుందని ఈ కాలంలో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని తెలిపింది. కార్మిక సంఘాల ప్రతినిధులు మార్చి ఆఖరిలో ఉత్పత్తి డిమాండ్ తగ్గుతుందని వెంటనే ఎన్నికల నిర్వహణ తేదీలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం, కార్మిక సంఘాల వాదనలు విన్న ఆర్ఎల్‌సి తిరిగి ఏప్రిల్2న సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అందులో ఎన్నికల నోటిఫికేషన్‌పై చర్చించినిర్ణయాన్ని ప్రకటిస్తానని తెలిపారు. యాజమాన్యంపై ఒత్తిడి చేసి వేసవి కాలంలో ఎలక్ట్రిసిటితోపాటు బొగ్గు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని సాకు చూపిస్తూ సింగరేణిలో ఎన్నికల నిర్వహణ కొంతకాలం పాటు వాయిదా వేయాలని అందుకు సమయం కావాలని ఈనెల మార్చి 17న హైకోర్టును ఆశ్రయించింది. దీని వెనకాల సర్కార్ రాజకీయ కోణంతో ఆలోచిస్తే వచ్చే 8మాసాలలో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఏదో కారణం చూపుతూ ఎన్నికలు అయ్యేంతవరకు వాయిదా వేయించాలని కోరుకుంటుంది. దీనిపై హైకోర్టు ఇరువురి వాదనలు వినడానికి ఏప్రిల్ 2న వాయిదా వేసింది. 2017లో జరిగిన ఎన్నికలో టిబిజికెఎస్ ఇచ్చిన హామీలను అమలుచేయడంలో ఘోరంగా విఫలమైంది. కారుణ్య నియామకాల ప్రక్రియను యాజమాన్యంతో కలిసి కొన్ని షరతులతో పునరుద్ధరించినప్పటికీ కార్మికులలో ఆ సంఘంపట్ల తీవ్ర వ్యతిరేకత పవనాలు వీస్తున్నాయి. 2019లో నిర్వహించాల్సిన ఎన్నికలు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ యాజమాన్యం అధికార పార్టీ సంఘానికి తలొగ్గి ఎప్పటికప్పుడు ఏదో సాకు చూపుతూ వాయిదాలు వేస్తూ వస్తున్న నేపథ్యంలో ఏప్రిల్, మే నెల అనుకూల వాతావరణం ఉంటుందని ఎన్నికలు నిర్వహించాలని కార్మిక సంఘాలు జెఎసిగా డిమాండ్ చేస్తున్నాయి. ●

(రచయిత: ఎఐటియుసి సీనియర్ నాయకులు)

# యుద్ధాన్ని ఆపేందుకు స్పెయిన్ మధ్యవర్తిత్వాన్ని కోరనున్న చైనా



**బీజింగ్, మార్చి 24:** ఇటీవల రష్యాలో పర్యటించిన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ యుద్ధాన్ని ఆపేందుకు తన శాంతి ప్రయత్నాలను ముమ్మరం చేశారు. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌ను బీజింగ్ రావాల్సిందిగా ఆహ్వానించారు. రష్యా..ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపేందుకు మధ్యవర్తిగా వ్యవహరించడానికి తమతోపాటు స్పెయిన్‌ను కూడా ముందుకు రావాలని చైనా కోరుతోంది. పర్యటించనున్నారు. ఈ యేడాది జులైలో రొటేషన్ పద్ధతిలో యూరోపియన్ యూనియన్ అధ్యక్ష స్థానాన్ని స్పెయిన్ స్వీకరించనున్నది. ఇప్పటికే యుద్ధం ఆపాలని పుతిన్‌కు జిన్‌పింగ్ సూచించారు. తన శాంతి ప్రణాళికను పుతిన్‌కు వివరించారు. అయితే, అందుకు నాటో దేశాలే అడ్డంకులు కల్పిస్తున్నాయని పుతిన్ ఆరోపిస్తున్నారు. ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేయడం ద్వారా యుద్ధం కొనసాగేందుకు కారణమవుతున్నాయని పుతిన్ విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సాంచెజ్‌ను చైనా ఆహ్వానించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఈ నెల 30,31 తేదీల్లో సాంచెజ్ చైనాలో

# రూ.45లక్షల కోట్ల కేంద్ర బడ్జెట్‌కు ఆమోదం

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వం సమర్పించిన సుమారు రూ.45,03,097 కోట్ల బడ్జెట్‌కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. అదానీ గ్రూప్ కంపెనీల వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుకు డిమాండ్ చేస్తున్న విపక్షాలు తమ ఆందోళనను కొనసాగిస్తుండగానే బడ్జెట్ అంశాన్ని సభ చేపట్టింది. అంతకుముందు లోక్‌సభ రెండు మార్లు వాయిదా పడింది. తర్వాత సభాపతి ఓం బిర్లా ప్రభుత్వ వ్యయ ప్రణాళికపై విపక్షాలిచ్చిన కోత తీర్మానాన్ని చేపట్టగా సభ మూజువాణి ఓటుతో తిరస్కరించింది. అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2023,24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యయ అంచనాలు, వినియోగ బిల్లులను చర్చ కోసం ప్రతిపాదించారు. ఆ తర్వాత సభాపతి వాటిపై ఓటింగ్ జరిపారు. విపక్ష పార్టీల సభ్యులు సభ మధ్యలోకి వెళ్లి నినాదాలు కొనసాగిస్తుండగానే అధికార పక్షం బిల్లులన్నింటికీ ఆమోదం తెలిపింది. వార్షిక బడ్జెట్‌కు 2,3 వంతు మంది సభ్యుల మద్దతు లభించినట్లయింది. ఆ



సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ కూడా సభలో ఉన్నారు. బడ్జెట్ ఆమోద ప్రక్రియ 12 నిమిషాల్లో ముగిసింది. లోక్‌సభ కార్యకలాపాలకు వరుసగా అంతరాయం కలగడంతో చర్చ లేకుండానే బడ్జెట్‌ను ఆమోదించినట్లయింది. బడ్జెట్ సంబంధిత బిల్లులన్నీ కూడా రాజ్యసభకు బదిలీ కానున్నాయి. చర్చించిన అనంతరం వీటికి ఎలాంటి సవరణలు ప్రతిపాదించకుండా ఆమోదించడం లేదా లోక్‌సభకు తిప్పిపంపించడం మాత్రమే ఎగువసభ చేయగలదు. బ్రిటన్ పర్యటనలో భారత ప్రజాస్వామ్యంపై వ్యాఖ్యలకు గాను రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని బిజెపి ఎంపి, అదానీ కంపెనీలపై సంయుక్త పార్లమెంటరీ కమితో దర్యాప్తు జరిపించాలని కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల సభ్యుల పోటాపోటీ నినాదాల మధ్య రాజ్యసభ ఎటువంటి కార్యకలాపాలు చేపట్టకుండానే వాయిదాపడింది. ఎగువ సభ రెండు సార్లు సమావేశమైనా ఇదే పరిస్థితి ఎదురుకావడంతో అధ్యక్ష స్థానంలో ఉన్న డిప్యూటీ చైర్మన్ హరివంశ్ సభను వాయిదా వేశారు. అదానీ గ్రూప్ కంపెనీలపై జెపిసితో దర్యాప్తు జరిపించాలని కోరుతూ పలు ప్రతిపక్ష పార్టీల ఎంపిలు పార్లమెంట్ ప్రాంగణంలో ప్రదర్శన నిర్వహించారు. పార్లమెంట్ హౌస్ ఒకటో నెంబర్ గేటు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వం వహించారు. జెపిసిని నియమించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని విపక్ష నేతలు ప్రకటించారు.

# లోక్‌సభలో ఆర్థికబిల్లు ఆమోదం

## 27కు లోక్‌సభ వాయిదా

**న్యూఢిల్లీ, మార్చి 24:** కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదించిన ఆర్థిక బిల్లును కొన్ని సవరణలతో లోక్‌సభ ఆమోదించింది. ఎలాంటి చర్చలేకుండానే బిల్లును ఆమోదించడంతో ఈనెల 27వ తేదీకి సభ వాయిదా పడింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ క్రెడిట్‌కార్డులపై విదేశీ టూర్లకు చెల్లింపులు అన్న అంశం సరళీకృత జమల విధానం కింద ఆర్‌బిఐ పరిశీలనలో ఉందని, అయితే ఈ విదానం కింద పన్ను మూల వనరులనుంచే మినహాయించాలన్నది కూడా ఆర్‌బిఐ పరిశీలిస్తోందని లేనిపక్షంలో పన్ను ఎగవేతలకు ఆస్కారం ఉంటుందని మంత్రి తెలిపారు. రాయల్టీలపై పన్ను, సాంకేతికసేవలపై ఫీజులు ప్రవాసభారీయులకు ఇకపై పదినుంచి 20శాతానికి పెంచారు. బిల్లులోప్రధానంగా జిఎస్టఇ అప్పిలేట్‌ట్రిబ్యునళ్లను దేశవ్యాప్తంగా ఏర్పాటుకు నిర్ణయించారు. అంతేకాకుండా న్యూఢిల్లీలో ప్రిన్సిపల్ బెంచ్ ఏర్పాటుతోపాటు రాష్ట్రాల్లో బెంచ్‌లను ఏర్పాటుచేస్తారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి లేదా హైకోర్టు రిటైర్డ్ ఛీఫ్‌జస్టిస్‌లు ఈ అప్పిలేట్ ట్రిబ్యునళ్లకు ప్రాతినిధ్యం వహిస్తారు. అలాగే ఫ్యూచర్స్ ఆప్షన్ల ట్రేడింగ్‌లో అనవసర అధిక ట్రేడింగ్, నిరోధించేందుకు ప్రతిపాదించింది. మార్కెట్లు అనిశ్చిత స్థితిలో ఉన్నపుడు ట్రేడర్లు సహజంగానే పన్ను చెల్లింపులు తగ్గింపుకోసం దారులు వెదుకుతారు. దీనికోసం సెక్యూరిటీ లావాదేవీల పన్నును పెంచేందుకు నిర్ణయించారు. దీనివల్ల ప్రభుత్వానికి రాబడులుపెరగడంతోపాటు ఫ్యూచర్స్ ఆప్షన్లలో అక్రమాలకు కళ్లెంవేసేందుకు ఎస్‌టిటిని పెంచాలని నిర్ణయించింది.



డెట్‌మ్యూచువల్‌ఫండ్స్‌లో పెట్టుబడులు 35శాతం ఈక్విటీ షేర్లు దేశీయ కంపెనీల్లో పెట్టుబడులు పెడితే వాటికి కూడా పన్ను వర్తిస్తుందని అంచనా అయితే ప్రస్తుతం ప్రభుత్వం దీర్ఘ కాలిక పన్ను ప్రయోజనాలను రద్దుచేసింది. అలాగే వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి సెక్యూరిటీల లావాదేవీలపన్నును పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. 0.017గా ఉన్న ఈ పన్ను ఇపుడు 0.021శాతంగా ఉంటుందనిఅంచనా. అలాగే అంతకుముందు ఫ్యూచర్స్‌లో 0.0125శాతంగా ఉన్న సుంకాలను ఇపుడు 0.01శాతానికి చేర్చింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1249, మృతి ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,00,667

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్24:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1249 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,00,667కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,61,922 మంది కోలుకోగా 7927మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,818కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,40,677కి చేరగా,79,90,630 మంది వరకు కోలుకున్నారు. 1,48,430మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,33,061కి చేరింది.అందులో 67,59,374మంది కోలుకున్నారు. 71,597మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,853కి చేరింది.అందులో 40,34,902 మంది కోలుకున్నారు. 40,320మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,925కి చేరింది.అందులో 35,57,358 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై సుప్రీంకు 14 విపక్ష పార్టీలు


**న్యూఢిల్లీ, మార్చి 24:** రాజకీయ కుట్రలో భాగంగా సిబిఐ, ఇడి వంటి సంస్థలను మోడీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని ఆరోపిస్తున్న విపక్షాలు తాజాగా ఈ విషయంపై మూకుమ్మడిగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రతిపక్షాలపై కేంద్ర దర్యాప్తు ఏజెన్సీల వివక్షపూరిత వినియోగానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతృత్వంలో 14 రాజకీయ పార్టీలు శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్‌ను స్వీకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం, ఏప్రిల్ 5న విచారణ చేపట్టేందుకు అంగీకరించింది. కేంద్ర దర్యాప్తు సంస్థ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి దర్యాప్తు సంస్థలు, కేవలం బిజెపి ప్రత్యర్థులనే లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఈ పిటిషన్‌లో విపక్షాలు ఆరోపించాయి. ఒకవేళ సిబిఐ, ఇడి కేసులు ఎదుర్కొంటున్న నేతలు బిజెపిలో చేరితే, ఆ తర్వాత వారిపై ఉన్నకేసులు ముగిసి పోతున్నాయని దుయ్యబట్టాయి. 95 శాతం కేసులు ప్రతిపక్షాలపైనే. అరెస్టుకు ముందు, తర్వాత దర్యాప్తు సంస్థలు పాటిస్తున్న మార్గదృకాలు ఏమిటీ? అని విపక్ష పార్టీలు ఈ పిటిషన్‌లో కోరాయి. కాంగ్రెస్ సహా, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జనతా దళ్ యునైటెడ్ భారత్ రాష్ట్ర సమితి, రాష్ట్రీయ జనతా దళ్, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన, నేషనల్ కాన్ఫరెన్స్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు, డిఎంకె పార్టీలు సంయుక్తంగా ఈ పిటిషన్ దాఖలు చేశాయి. మరోవైపు విపక్షాల ఆరోపణలను బిజెపి తోసిపుచ్చింది. దర్యాప్తు ఏజెన్సీలు స్వతంత్రంగానే పనిచేస్తున్నాయని మరోసారి స్పష్టం చేసింది.



# ఏ దేశంలోనైనా పుతిన్‌ను అరెస్ట్ చేస్తే

## ఆ దేశంపై యుద్ధం ప్రకటిస్తాం : రష్యా హెచ్చరిక

**మాస్కో, మార్చి 24:** అంతర్జాతీయ నేర న్యాయస్థానం(ఐసిసి) జారీ చేసిన వారెంట్‌తో ఏ దేశమైనా తమ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను అరెస్ట్ చేసేందుకు యత్నిస్తే, ఆ దేశంపై యుద్ధం ప్రకటిస్తామని నాటో దేశాలనుద్దేశిస్తూ రష్యా హెచ్చరించింది. నాటోలోని 30 సభ్య దేశాల్లో అమెరికా కూడా ఒకటున్నది గమనార్హం. తమ



దేశంలోకి అడుగు పెడితే రష్యా అధ్యక్షుడు పుతిన్‌ని అరెస్ట్ చేస్తామని ఇటీవల జర్మనీ మంత్రి ఒకరు ప్రకటించిన నేపథ్యంలో రష్యా భద్రతామండలి ఉపకార్యదర్శి దిమిత్రి మెద్వెదేవ్ ఈ హెచ్చరిక చేశారు. 'పుతిన్‌ను అరెస్ట్ చేయాలన్న ఊహ ఎప్పటికీ నిజం కాదు. ఒవేళ వాస్తవమైందనే అనుకుందాం..ఉదాహరణకు పుతిన్ జర్మనీ వెళ్లారు. అక్కడ అరెస్ట్ చేశారనుకుందాం. అది రష్యా సమాఖ్యపై యుద్ధం ప్రకటించడమే. తక్షణమే మా క్షిపణులు, మిగతా ఆయుధాలన్నీ జర్మనీ ఛాన్సలర్ కార్యాలయంవైపు దూసుకుపోతాయ్' అని మెద్వెదేవ్ హెచ్చరించారు. ప్రపంచానికి అణుముప్పు తప్పిపోయిందా..? అన్న ప్రశ్నకు..ఎక్కడా తగ్గలేదు. ఉక్రెయిన్‌కు వాళ్లు(నాటో దేశాలు) ఆయుధాలు పంపిస్తున్నకొద్దీ ఈ ముప్పు తీవ్రమవుతూనే ఉంటుంది' అని మెద్వెదేవ్ అన్నారు. ఉక్రెయిన్‌కు రానున్న 12 నెలల్లో 10 లక్షల రౌండ్ల ఆర్టిలరీ ఆయుధాలను పంపాలన్న ప్రతిపాదనకు యూరోపియన్ యూనియన్(ఇయు) ఆమోదం తెలిపింది. ఇది రష్యాకు మరింత ఆగ్రహం తెప్పించింది.

# భవిష్యత్‌లో రేడియో ధార్మిక సునామీ సరికొత్త ఉపద్రవాన్ని సృష్టించిన కిమ్ జోంగ్

**ప్యాంగ్యాంగ్, మార్చి 24:** ఆధునిక నియంతగా ప్రపంచ దేశాల్లో గుర్తింపు తెచ్చుకున్న ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్, మరో సరికొత్త ఉపద్రవానికి కారణమయ్యారు. ఇప్పటికే వరుసగా



అణ్వాయుధాలను పరీక్షిస్తూ పొరుగునే ఉన్న దక్షిణ కొరియా, జపాన్‌కు కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్న ఆయన, ఇక కొత్తగా మరో సంచలనానికి తెరతీశారు. ఎప్పటికైనా మానవాళికి ప్రమాదకరంగా పరిణమించే అణ్వస్త్రాలను సృష్టించారు. అణ్వాయుధ పరీక్షలపై అగ్రరాజ్యం అమెరికా ఆంక్షలను విధించినప్పటికీ, ఉత్తరకొరియా ఏ మాత్రం వాటిని లెక్కచేయట్లేదు. ఇప్పటి వరకు సముద్రాల్లో సంభవించే పెను భూకంపాల వల్ల ఏర్పడే సునామీని చూశాం. తాజాగా కృత్రిమ సునామీని సృష్టించే సామర్థ్యం గల డ్రోన్లు, అణ్వాయుధాలను తయారు చేసింది ఉత్తరకొరియా. అది కూడా రేడియో ధార్మిక శక్తి గల సునామీని సృష్టించే సామర్థ్యం గల డ్రోన్లు కావడం ప్రాధ్యాతను సంతరించుకుంది. దీన్ని ఉత్తరకొరియా విజయవంతంగా పరీక్షించింది కూడా. కిమ్ జోంగ్ ఉన్ స్వయంగా ఈ పరీక్షలను పర్యవేక్షించారు. పరీక్ష సమయంలో ఈ అండర్ వాటర్ న్యూక్లియర్ డ్రోన్ 80 నుంచి 150 మీటర్ల లోతులో సంచరించింది. 59 గంటలకుపైగా నీటి అడుగున ప్రయాణించింది. నిర్దేశిత గడువు ముగిసిన అనంతరం ఈ డ్రోన్ ఉత్తరకొరియా తూర్పు తీరంలో గల హంగ్యాంగ్ సమీపంలో సముద్ర జలాల్లో పేలిపోయింది. శత్రుదేశాలకు చెందిన యుద్ధనౌకలు, ఓడరేవులను రేడియో ధార్మిక సునామీలను సృష్టించడం ద్వారా నాశనం చేసే సామర్థ్యాలు గల న్యూక్లియర్ డ్రోన్లను ఉత్తరకొరియా విజయవంతంగా పరీక్షించినట్లు నివేదిక తెలిపింది.

అండర్ వాటర్ న్యూక్లియర్ డ్రోన్ పరీక్షలను కిమ్ జోంగ్ స్వయంగా పర్యవేక్షించినట్లు స్పష్టం చేసింది. ఆ సమయంలో ఆయన కుమార్తె కూడా అక్కడే ఉన్నట్లు పేర్కొంది.

# ప్రపంచదేశాల్లో 68.30 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు

## 68.24 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 24:** ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు మళ్లీ ఉధృతం అవుతున్నాయి. రోజురోజుకూ రకరకాల వేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా తోడవుతుండటంతో కేసులు మరింతగా పెరుగుతున్నాయి. ప్రపంచ దేశాల్లోశుక్రవారం నాటికి 68.30 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.24 లక్షలమందిచనిపోయారు. మరో 40,087 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.61 కోట్లవరకూ నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.74 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.26 లక్షలమందిచనిపోయారు. మరో 6451 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.31 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.20 లక్షలమందిచనిపోయారు. మరో 7302 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.09 కోట్లవరకూ నమోదుకాగా మరో 28.95 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.50 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,549 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.82 కోట్లమందికి కరోనాసోకి 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,174 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,21,779 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,58,645 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,69,030 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 26,570 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,28,051 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి నామినేట్ అయిన అజయ్ బంగాకు కరోనా

**న్యూఢిల్లీ, మార్చి 2:** ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి అమెరికా నామినేట్ చేసిన భారత సంతతి వ్యక్తి అజయ్ బంగాకు కరోనా సోకింది. దీంతో రెండు రోజుల భారత పర్యటనలో ఆయన కార్యక్రమాలన్నీ రద్దయ్యాయి. ప్రస్తుతం ఆయన క్వారంటైన్‌లో ఉన్నారు. పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో భేటీ కావాల్సి ఉంది. కొవిడ్ కారణంగా ఇప్పుడు అవన్నీ రద్దు కానున్నాయి. రోజువారీ పరీక్షల్లో భాగంగా అజయ్ బంగాకు కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా, కొవిడ్ సోకినట్లు నిర్ధారణ అయిందని అమెరికా ట్రెజరీ విభాగం ప్రకటించింది. ప్రస్తుతం ఆయనకు ఎటువంటి లక్షణాలు లేవని పేర్కొంది. కానీ నిబంధనల్లో భాగంగా ఒక్కరే క్వారంటైన్‌కు వెళ్లారని తెలిపింది. తన అభ్యర్థిత్వానికి మద్దతు కూడగట్టడం కోసం బంగా గత మూడు వారాలుగా ప్రపంచ దేశాల్లో పర్యటిస్తున్నారు. అందులో భాగంగానే ఆయన మార్చి 23, 24 తేదీల్లో భారత్‌లో పర్యటించాల్సి ఉండే. ఈ రెండు రోజుల పర్యటనలో భారత అభివృద్ధి, ప్రపంచ బ్యాంకు పాత్ర, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి సవాళ్ల వంటి అంశాలపై బంగా ఇక్కడి నాయకులతో చర్చిస్తారని యుఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ గతంలో ప్రకటించింది.

# లండన్‌లో ఖలిస్థానీ అనుకూలవాదుల దుశ్చర్య: కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు

**న్యూఢిల్లీ, మార్చి 24:** ఖలిస్థానీ అనుకూల వాదులు లండన్‌లోని భారత్ హైకమిషన్ భవనంపై ఎగురవేసిన జాతీయ జెండాను కిందికి దింపి దుశ్చర్యకు తెగబడిన ఘటన తీవ్ర దుమారానికి దారితీసింది. దీనిపై శుక్రవారం ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. హై కమిషన్ వద్ద జరిగిన ఘటనపై విదేశీ మంత్రిత్వ శాఖ నుంచి నివేదిక అందిన నేపథ్యంలో దానిపై చర్యలు తీసుకోవాలని హోం శాఖ ఢిల్లీ పోలీసుల్ని ఆదేశించింది. ఈ క్రమంలోనే వారు కేసు నమోదు చేశారు. ఖలిస్థాన్ సానుభూతిపరుడు, 'వారిస్ పంజాబ్ దే' నాయకుడు అమృత్‌పాల్ సింగ్ అరెస్టుకు భారత్‌లో ముమ్మర యత్నాలు సాగుతున్న సమయంలో పలుదేశాల్లో ఖలిస్థాన్ అనుకూలురు భారత వ్యతిరేక చర్యలకు పూనుకున్నారు. ఆదివారం బ్రిటన్ రాజధాని లండన్‌లోని భారత రాయబార కార్యాలయం వద్ద గల త్రివర్ణ పతాకాన్ని దించేయగా, అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్‌పై ఏకంగా దాడికే దిగారు. ఆస్ట్రేలియా రాజధాని కాన్‌బెర్రాలో పార్లమెంటు ముందూ పెద్దఎత్తున నిరసన నిర్వహించారు.



లండన్‌లోని భారత రాయబార కార్యాలయం వద్ద దుశ్చర్య నేపథ్యంలో అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. విధ్వంసానికి దిగిన వారిలో ఓ అనుమానిత వ్యక్తిని స్కాట్లాండ్ యార్డ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రేపు షార్ నుంచి బాహుబలి రాకెట్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), మార్చి 24 ప్రభాతవార్త** శ్రీహరికోటలో ఎల్‌విఎం3 రాకెట్ ప్రయోగానికి శనివారం ఉదయం 8:30 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. 24 గంటల కౌంట్‌డౌన్ తర్వాత ఆదివారం

**- కమర్షియల్ లాభాల కోసం మరిన్ని ప్రయోగాలకు ఊతం**

**- ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ప్రయోగ ఏర్పాట్లు**

ఉదయం 9 గంటలకు ఈ భారత బాహుబలి రాకెట్‌ను ప్రయోగించనున్నారు. ఇందుకు సంబంధించి శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం దాకా షార్‌లో శాస్త్రవేత్తలు, ఇస్రో పెద్దలు ఎంఆర్‌ఆర్, ఎల్‌ఎబి సమావేశాలను నిర్వహించారు. ముందుగా అనుకున్నట్లే ప్రయోగ సమయాన్ని ఈ నెల 26న ఉదయం 9 గంటలకు నిర్ధారించారు. ఈ రాకెట్ యుకెకి చెందిన 36 ఉపగ్రహాలను 1182 సెకన్ల వ్యవధిలో అంతరిక్షంలోని కక్ష్యలో విడిచి పెట్టాల్సి ఉంది. భూమికి 450 కిలో



మీటర్ల దూరంలోని సర్కు లర్ లోఎర్త్ ఆర్బిట్‌లో ఈ ఉపగ్రహాలు ప్రవేశించిన తర్వాత ఇస్రో ఏర్పాటు చేసుకున్న భూకేంద్రాలకు సమాచారం అందుతుంది. ఇటువంటి ప్రయోగం గత ఏడాది అక్టోబర్ 23న కూడా జరిగి ఉంది. అయితే ప్రస్తుత రాకెట్ ఎల్‌విఎం3 విజయవంతమైన తర్వాత ప్రపంచంలోని వివిధ దేశాలు మన అంతరిక్ష ప్రయోగ కేంద్రం వైపు దృష్టి మరల్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు నమ్ము తున్నారు. గతంలో జిఎస్‌ఎల్‌వి మార్క్3గా పిలవబడిన ఈ భారీ బాహుబలి రాకెట్ ప్రస్తుతం ఎల్‌విఎం3గా పేరుపొందింది. ఆదివారం జరిగే రాకెట్ ఎల్‌విఎం3 -ఎం3 అనే పేరుతో వన్‌వెబ్ ఇండియా- 2 మిషన్‌గా శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ మిషన్‌ను విజయవంతం చేసేందుకు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ శుక్రవారం రాత్రి షార్‌కు చేరుకున్నారు. ఆయన ఆధ్వర్యంలో ప్రయోగ ఏర్పాట్లు జరుగుతుండగా, యుకె శాస్త్రవేత్తలు, వన్‌వెబ్ ప్రతినిధులు సైతం షార్‌లోనే ఉన్నారు. ఎల్‌విఎం3 రాకెట్ ఈ తరహాలో రూపొందించిన 6వది కాగా, ఇందులో ప్రయోగిస్తున్న 36 ఉపగ్రహాల బరువు ఏకంగా 5805 కిలోలుగా ఉంది.

# రాహుల్‌పై వేటు, ఇది చీకటి రోజు

## విపక్షాల ఆగ్రహం

**న్యూఢిల్లీ, మార్చి 24:** పరువు నష్టం కేసులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం రాజకీయంగా తీవ్ర దుమారానికి దారి తీసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని పలువురు విపక్ష పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది చీకటి రోజు అని, ప్రజాస్వామ్యం మరింత పతనమైందంటూ ట్విటర్ వేదికగా మోడీ సర్కారును దుయ్యబడుతున్నారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడంపై భారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షుడు, తెలంగాణ సిఎం కెసిఆర్ స్పందించారు. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటిరోజు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటువేయడం మోడీ దురంహంకారానికి, నియంతృత్వానికి పరాకాష్ట. రాజ్యాంగ సంస్థల్ని దుర్వినియోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదికైన పార్లమెంటును సైతం తన హేయమైన చర్యల కోసం మోడీ సర్కార్ వినియోగించుకోవడం గర్హనీయం. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు చేటుకాలం దాపురించింది. మోడీ పాలన ఎమర్జెన్సీని మించిపోతోంది. ప్రతిపక్ష నేతను వేధించడం పరిపాటిగా మారింది. నేరస్తులు, దగాకోరుల కోసం ప్రతిపక్ష నేతలపై అర్హత వేటు వేసి మోడీ పతనాన్ని కొనితెచ్చుకుంటున్నారు. పార్టీల మధ్య ఉండే వైరుధ్యాలకు ఇది సందర్భం కాదు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం కోసం బిజెపి ప్రభుత్వ దుశ్చర్యను ప్రజాస్వామ్యవాదులందరూ ముక్తకంఠంతో ఖండించాలి. బిజెపి దుర్మార్గ విధానాలను ప్రతిఘటించాలి అని కెసిఆర్ విజ్ఞప్తి చేశారు. రాహుల్‌గాంధీని లోక్‌సభ నుంచి అనర్హత వేటు వేయడం విస్మయం కలిగిస్తోందని ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. దేశం చాలా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోందని, యావత్ దేశాన్ని భయాందోళనలకు గురిచేస్తున్నారంటూ మండిపడ్డారు. అహంకారంతో వ్యవహరిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా 130 కోట్ల మంది ప్రజలు ఏకం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాహుల్‌పై అనర్హత వేటు అనేది రాజ్యాంగాన్ని తప్పుదోవ పట్టించడమే. ఈ అంశంలో చూపిన తొందరపాటు అత్యంత అప్రజాస్వామికం. దీన్ని నేను ఖండిస్తున్నాను అంటూ భారతీయ రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ అన్నారు. ప్రధాని మోడీ నవ భారతంలో బిజెపి ప్రధాన టార్గెట్ ప్రతిపక్ష నేతలే. నేర చరిత్ర కలిగిన నేతలకు కేబినెట్ పదవులిస్తూ ప్రతిపక్ష నేతలను వారి ప్రసంగాల కారణంగా అనర్హులుగా ప్రకటిస్తున్నారు. మన ప్రజాస్వామ్యం నేడు మరింత పతనమవడాన్ని మనం చూస్తున్నాం పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని చంపేడయమే.

అన్ని సంస్థలు కేంద్రం ఒత్తిడితో పనిచేస్తున్నాయి. దేశాన్ని దోచు కుంటున్న దొంగను దొంగ అని పిలవడం కూడా నేరమమైంది. నియంతృత్వ పాలనకు ముగింపు పలికే సమయం ఆరంభమైంది. ఈ పోరాటానికి ఇప్పుడు ఓ దిశ అవసరం అంటూ మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యానించారు.

# 2025 వరకెల్లా దేశంలో క్షయవ్యాధి నిర్మూలన :వన్ వరల్డ్ టిబి సమ్మిట్‌లో ప్రధాని మోడీ

**వారణాసి, మార్చి 24:** క్షయవ్యాధిపై ప్రపంచం జరిపే పోరాటంలో భారతదేశం 'వసుధైక కుటుంబం' అన్న భావనతో పని చేస్తోందని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దేశంలో 2025 వరకెల్లా క్షయవ్యాధిని నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రధాని తెలిపారు. శుక్రవారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన వన్ వరల్డ్ టిబి సమ్మిట్లో ప్రధాని ప్రసంగించారు. ప్రపంచ క్షయవ్యాధి దినం సందర్భంగా ఈ సదస్సు జరిగింది. క్షయవ్యాధిపై ప్రపంచం జరిపే పోరాటానికి భారత్‌లోని శక్తిమంతమైన ఔషధ పరిశ్రమ గొప్ప బలమని ప్రధాని అన్నారు. ఈ వ్యాధిని నిరోధించే ఔషధాల్లో 80 శాతం భారత్‌లోనే తయారవుతున్నాయని ప్రధాని గుర్తు చేశారు. మన దేశంలో జరిగే ప్రతి నూతన ఆవిష్కరణ యావత్ ప్రపంచానికి మేలు చేయాలన్నది తన ఆకాంక్ష అని ప్రధాని అన్నారు. క్షయవ్యాధిని 2030నాటికి నిర్మూలించాలని ప్రపంచం లక్ష్యంగా పెట్టుకుంది. కానీ, ఈ వ్యాధిని 2025 వరకెల్లా తుదముట్టించాలన్నది భారత దేశ లక్ష్యమని ప్రధాని తెలిపారు. ఈ వ్యాధిపై పోరాటాన్ని 2014 నుంచి సరికొత్త ఆలోచనతో ప్రారంభించామని ప్రధాని తెలిపారు. క్షయవ్యాధి నిర్మూలన కోసం ప్రజల భాగస్వామ్యానికి పిలుపునివ్వగా అనూహ్య స్పందన లభించిందని ప్రధాని పేర్కొన్నారు. 10 లక్షలమంది టీబి రోగుల్ని సాధారణ పౌరులు దత్తత తీసుకున్నారని ప్రధాని తెలిపారు. టిబి రహిత భారత్ పేరుతో ఇచ్చిన ఆ పిలుపుతో 10, 12 యేళ్ల చిన్నారులు కూడా భాగస్వాములయ్యారని ప్రధాని తెలిపారు. 2018 నుంచి దాదాపు రూ.2000 కోట్లు నేరుగా టిబి బాధితుల ఖాతాల్లోకి వెళ్లాయన్నారు.75 లక్షలమంది బాధితులకు లబ్ధి చేకూరిందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 07/2022-23/EE(AM)VJA/AEE/KKD Dist, తేది: 23.03.2023
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (వ్య.మా) విజయవాడ వారిచే కాకినాడ జిల్లాలోని ములగపాడు గ్రామము నందు పశువైద్యశాల నిర్మాణపు పనులకు టెండరు కోరబడుచున్నవి. వివరాలు www.eprocurement.gov.inలో 25.03.2023, మ.1.00గం.నుండి చూడవచ్చును. ఫోన్: 9182361197.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, వ్యవసాయ మార్కెటింగ్, విజయవాడ.
DIPR.No. 8172/CL/Advt/1/1/2022-23 తేదీ: 24.03.2023

**మొదటి పేజీ తరువాయి**

## లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలి

శుక్రవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో డిఎం అండ్ హెచ్ ఓ అధ్యక్షతన లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 అమలుపై.మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ, సలహా కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య స్థితిగతులు పరీక్షించే వైద్య పరీక్షలను లింగ నిర్ధారణ కొరకు దుర్విని యోగం కాకుండా అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లపై పటిష్ట నిఘా ఏర్పాటుతో పాటు సక్రమంగా రికార్డులు నిర్వహించని కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ ని ఆదేశించారు. జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని కలెక్టర్ శుక్లా తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం ఫిర్యాదుల కొరకు జిల్లా కలెక్టరేట్, డిఎంహెచ్ఓ కార్యాలయంలోనూ టోల్ ఫ్రీ నెంబర్ లను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. స్వచ్ఛంద సంస్థల సహకారంతో లింగనిర్ధారణ నిషేదిత చట్టం అమలు విధి విధానాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారి యంత్రాలు, పరికరాలను స్వాధీన%శీ% చేసుకోవడం అదేవిధంగా నిబంధనలు ఉల్లంఘి%శీ%చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శుక్లా ఆదేశించారు. స్థానికంగా ఉన్న రోహిణి సంతాన సాఫల్య కేంద్రానికి కొత్తపేటలో ఉన్న భాస్కర్ సంతాన సాఫల్య కేంద్రానికి మాత్రమే అనుమతలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కె లత మాధురి, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సత్యనారాయణ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని జీవి సత్యవాణి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. లక్ష్మీనా రాయణ, ప్రసూతి వైద్యులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షణ పథకం గురించి అసెంబ్లీలో

ఎంజాయ్మెంట్ ప్రకారం సర్వే నిర్వహించడం జరుగుతుందని వారి డాక్యుమెంట్లను కూడా పూర్తిగా పరిశీలించి సరిహద్దు రైతులతో సమావేశాలు పెట్టి సమస్యలు పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చినారు. అలాగే ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చిన మాట ప్రకారం అనపర్తి సి.హెచ్.సి నీ 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకోవడం దానికి అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేయడం విషయమై అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు . అనపర్తి ఏరియా ఆసుపత్రి నందు ఖాళీగా ఉన్న పోస్టులు అన్నింటిని భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరి ఉన్నారు.

## రాహుల్ పై బిజెపి కుట్ర కాంగ్రెస్ ఆందోళన

ఇన్చార్జి అయితాబత్తుల సుభాషిణి,అమలాపురం పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, ఇన్చార్జుముషిణి రామకృష్ణారావు,ములపర్తి మోహనరావు, జిల్లా బిసి సెల్ చైర్మన్ కుడిపూడి శ్రీనివాస్,ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా కన్వీనర్ వడ్డీ నాగేశ్వరరావు,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గంటి ప్రవీణ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు సుగ్గ ప్రసాద్,నాయకులు పోలిశెట్టి హరిబాబు, యార్లగడ్డ రవీంద్ర,దేవరపల్లి రాజేంద్ర బాబు, మాచవరపు శివన్నారాయణ, రాయుడు రమణ,తో పెల్ల సుబ్రహ్మణ్యం,కట్టోజు శ్రీనివాస్,కడలి సత్యనారాయణ,అయితాబత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉగాది పురస్కారం అందుకొన్న సోమన్న స్వామి

గుర్తించి ప్రభుత్వం తరపున పురస్కారం సన్మానం చేసి గౌరవిస్తారు. కాకినాడ జోన్ పరిది లో గల తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ,పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లా ల పరిది లో శైవ అగమము లో అత్యంత సేవలు అందించిన బలభద్రపురం శ్రీ ఉమా రామ లింగేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వీరేశ్వర రావు ను ప్రభుత్వ పురస్కారం కు ఎంపిక చేసి దేవాదాయ శాఖమాత్యులు కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. ఈ పురస్కారం అందుకొని సన్మానించబడ్డ వీరేశ్వర రావును బలభద్రపురం సాయి మందిర వ్యవస్థాపకులు పురుషోత్తమ రెడ్డి, తూర్పు తిరుమల శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయ చైర్మన్ మల్లిడి గంగా రెడ్డి, కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ వ్యవస్థాపకులు కర్రి రామ కృష్ణా రెడ్డి అభినందనలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాంలి

దాడితో సంబంధమున్న అందరిపైనా కేసు నమోదు చేసి, అరెస్టు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం బాధితులకు అందాల్సిన పరిహారానికి అదనంగా పరిహారం అందించేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు వెల్లడించారు. బాధితులకు పూర్తిన్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దాడిలో గాయపడిన వారికీ పరిహారం అందించేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయనున్నట్లు విక్టర్ ప్రసాద్ వెల్లడించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ చట్టం పరిధిలో బాధిత కుటుంబానికి అందాల్సిన పరిహారం రెండు, మూడు రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో జమవుతుందన్నారు. అదే విధంగా ఇంటి స్థలమే కాకుండా ఇల్లు కూడా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ భూమి కూడా అందిస్తామని.. ఉద్యోగం కూడా ఇవ్వనున్నట్లు వెల్లడించారు. పిల్లల చదువుకు సంబంధించి అవసరమైన సహాయం చేయనున్నట్లు వెల్లడించారు. అడిషనల్ ఎస్పీ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ రెండు గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. శృంగవృక్షం, తొండంగి గ్రామాల్లో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే కేసుకు సంబంధించి 11 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఘటనకు సంబంధించి విచారణ జరుగుతోందని ఇంకా ఎవరైనా ఉంటే వారిని కూడా అరెస్టు చేయనున్నట్లు తెలిపారు. ఎస్సీ కమిషన్ ఛైర్మన్ వెంట సాంఘిక సంక్షేమ శాఖ జేడీ జె.రంగలక్ష్మీదేవి, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

**వార్త ప్రత్యేక కథనానికి స్పందించిన జిల్లా యంత్రాంగం**

# బాలలతో భిక్షాటన చేయిస్తే జైలుకే





వారందరినీ జిల్లా బాలల పరిరక్షణ విభాగం కార్యాలయానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాలలో తరలించి వారికి పోలీస్ శాఖ నుండి డిఎస్పీ మురళి కృష్ణా రెడ్డి, మహిళా శిశు శాఖ సాధికారిని కె. ప్రవీణ ద్వారా చట్టపరమైన, సామాజికమైన,వివిధ రకాల పర్యవసానాలు గూర్చి వారికి అవగాహన కల్పించారు. బిక్షాటన నుండి వారిని వారి పిల్లలను రక్షించి, ప్రభుత్వపరంగా ఉన్న విద్య వసతి సౌకర్యాలను వారు సద్వినియోగం చేసుకునే విధంగా వారికి తెలియచేసారు. పిల్లలకు,వారి తల్లిదండ్రులుకు కౌన్సిలింగ్ నిర్వహించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబెర్ జె. సంతోష్ కుమారి సూచనల మేరకు పిల్లల పేరెంట్స్ దగ్గర నుండి ఇకపై పిల్లలతో భిక్షాటన చేయించమని వారిని వెంటబెట్టుకొని వెళ్లి బిక్షాటన చేయమని ఇకపై అలా చేస్తే చట్టపరంగా ఉండే చర్యలకు బాధ్యత వహిస్తామని వ్రాతపూర్వకంగా తల్లిదండ్రుల దగ్గర నుండి హామీ పత్రాన్ని తీసుకొని పిల్లలను వారికి అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్ వెంకట్రావు మాట్లాడుతూ కాకినాడ జిల్లాలోని ప్రధాన ప్రాంతాల్లో బాలలను సంకన వేసుకుని బిక్షాటన చేస్తున్నారని తెలియడంతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నగరంలోని రూరల్ ప్రాంతాల్లోనూ రద్దీ ప్రదేశాల్లో సంచారం చేస్తూ బాలల పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకున్నందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. గుంటూరు తదితర ప్రాంతాల నుండి వలసవాదులుగా వచ్చి మగవారు కత్తులు సాన పెట్టడం, చిన్న చిన్న పనులు చేసుకోవడం, మహిళలు చిన్న పిల్లలను సంకను వేసుకుని బిక్షాటన చేస్తున్నారని వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే సభ్య సమాజం బాలలను వెంటబెట్టుకుని భిక్షాటన చేస్తున్న వారికి దయతో సొమ్ములు వేస్తున్నారని... బాలలకు శాపంగా మారే అవకాశం ఉందని గ్రహించాలని విజ్ఞప్తి చేశారు. వారిపై చూపవలసినది సానుభూతి కాదని... సహన భూతి అని తెలిపారు. తన సొంత పిల్లలు ఎలా అయితే చదువు నేర్చుకుంటున్నారో... అదేవిధంగా ఆ బాలల చదువుకు కూడా విజ్ఞులైన సమాజాన్ని ఆలోచించుకోవాలని కోరడం జరుగుతుంది. వలసవాదులుగా ఉన్న బాలల కు అంగన్వాడి సెంటర్ లో పౌష్టిక ఆహారం, సేవలను అందించేందుకు ఐసిడిఎస్ పీడీ ఆదేశాలు ఉన్నాయని పేర్కొన్నారు.కానీ బాలలను సంకన వేసుకుని భిక్షాటన చేయడం వల్ల ఈజీ మనీ కి అలవాటు పడి అంగన్వాడీ కేంద్రాలకు బాలలను పంపడం లేదంటూ తెలిపారు. ఎవరైతే వీటన్నిటిని లెక్కచేయకుండా బాలలతో భిక్షాటన చేయుటకు మాఫియాను ఏర్పాటు చేస్తున్నారని, అటువంటి వారిపై బాలల న్యాయ చట్టం 2015, సెక్షన్ 76 (1) ప్రకారం ఐదు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ ఫండ్ ఇండియా, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్, ఎడ్యుకేషన్, పోలీస్ శాఖ అధికారులు పాల్గొనడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఏ ఏఎన్ఎల్ఎస్ కోఆర్డినేటర్ కె హరికృష్ణ, సెంటర్ ఆఫ్ దిశ చట్టం ఆర్ శైలజ, సర్పవరం ఏ ఎస్ ఐ రాజ్యలక్ష్మి, పోలీస్ మహిళా కానిస్టేబుల్స్ కే వరలక్ష్మి, కె అనిత, కాకినాడ రూరల్ సిఆర్పిఎస్ డానియల్, పుత్రయ్య ,విజయలక్ష్మి ,స్వర్ణ నాగలక్ష్మి , పోలీస్ శాఖ నుండి ఎస్సైలు సిబ్బంది, విద్యాశాఖ సమగ్ర శిక్ష నుండి ఎఎల్ఎస్ఈ కోఆర్డినేటర్ కె.హరికృష్ణ సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి చైల్డ్ ఫండ్ ఇండియా కోఆర్డినేటర్ లక్ష్మీపతి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచుమర్తి అనురాధ విజయంపై కోరుకొండలో విజయోత్సవవేడుక



**కోరుకొండ మార్చి 24 (ప్రభాతవార్త) :** ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పంచుమర్తి అనురాధ అనూహ్యంగా23 ఓట్లతో విజయం సాధించిన సందర్భంగా కోరుకొండ బస్టాండ్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుక నిర్వహించారు. తొలుతగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టి మందు గుండు కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా పెందుర్తి వెంకటేష్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 23 ఓట్ల తో అఖండ విజయం సాధించిన పంచుమర్తి అనురాధ విజయంపై ఎమ్మెల్యేల వార్డు ద్వారా జరిగిన ఎన్నికలలో అనురాధ ఎమ్మెల్సీగా గెలవడం మాకు ఎంతో ఆనందంగా ఉందని వారికి రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. 2019 మే 23న తెలుగుదేశం పార్టీ ఓడిందని అధికార పార్టీ మమ్మల్ని ఎగతాళి చేశారని, కానీ అదే 2023 సంవత్సరంలో అత్యధికంగా 23 ఓట్లతో అనురాధ ఘన విజయం సాధించడం మాకు గర్వకారణంగా ఉందన్నారు. ప్రస్తుత అధికార పార్టీ వ్యవస్థల్ని చిన్నాబిన్నం చేశారని, దానికి గ్రాడ్యుయేట్స్ రూపంలో 108 నియోజకవర్గాల నుండి సరైన తీర్పునిచ్చారని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్రంలో కచ్చితంగా తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగరవేయడం ఖాయమన్నారు. ప్రజలకు స్వేచ్ఛ లేకుండా ఎక్కడ చూసినా దాడులు, దోపిడీలు, బ్లేడ్ బ్యాచ్,లవ్యవహారం, భూకబ్జాలు, వంటి వాటన్నింటికీ చెక్ పెట్టే రోజు త్వరలోనే రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటువంటివి పోవాలంటే తెలుగుదేశం పార్టీ రావాలని,చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి నిరుద్యోగుల సమస్య తీరే విధంగా యువకులకుఉద్యోగాలు తెస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలగంశెట్టి శ్రీను, రొంగలి శ్రీను, కామిశెట్టి దొరబాబు, కోర్పు బుజ్జి, కట్టా సత్తిబాబు, పీతా శ్రీను, మారిశెట్టి రమణ, కొయ్యా సామ్యూల్, పరస శ్రీను, దూది కాంతారావు, కొయ్యడాల నాగేశ్వరరావు, బుద్ధ బాబూజీ, బడగల్లపాటి శ్రీనివాస్, దాశెట్టి శ్రీను, పలువురు కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## క్షయ నిర్మూలన కొరకు ర్యాలీ



**సఖినేటిపల్లి,మార్చి 24,ప్రభాత వార్త :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మండలం లోని సఖినేటిపల్లి, రామేశ్వరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆధ్వర్యంలో మూడు తూముల సెంటర్ నుండి సఖినేటిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిపి వీరా మల్లికార్జున రావు మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, వ్యాధి సోకిన వారిని గుర్తించి ఆరోగ్య సిబ్బంది నివారణ చర్యలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. మండల ఉపాధ్యక్షు రాలు దీవెన కుమారి క్షయ నివారణకు సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. రాజోలు టి బి యూనిట్ అధికారి డా.ఎం. డి.ఎం. ఎ. యూనస్ మాట్లాడుతూ క్షయ వ్యాధి బాక్టీరియా క్రిమి వల్ల గాలి ద్వారా సోకుతుందని, రెండు వారాల పైబడి దగ్గు,సాయంత్రం సమయం లో జ్వరం రావడం, దగ్గినప్పుడు ఛాతీ లో నొప్పి, ఆకలి మందగించటం, బరువు తగ్గడము వంటి లక్షణములు కల వారు ప్రతి సచివాలయం లో గల హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రములో కళ్లే నమూనా ఇచ్చి వ్యాధి నిర్ధారించుకోవలని ఒకవేళ టి.బి.నిర్ధారణ అయితే వారికి వారి శరీర బరువును బట్టి ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు.సమావేశం అనంతరం సఖినేటిపల్లి వంతెన ప్రధాన రోడ్డు సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు.డా. కె పావని, డా.పి.జే. గాయత్రి, జె సూరజ్,మండల ఉపాధ్యక్షులు చినరాజా,మూర్తి, టీ.విజయ, స్వామి,సరస్వతి,హరి ప్రసాద్, ఏ.ఎన్.ఎం లు, హెల్త్ అసిస్టెంట్ లు,హెల్త్ అండ్ వెల్నెస్ సి.హెచ్. ఓ లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరూరులో క్షయ వ్యాధి నివారణపై ర్యాలీ




**అమలాపురం రూరల్, మార్చి 24, (ప్రభాతవార్త):** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పేరూరు గ్రామ సర్పంచ్ దాసరి అరుణా డేవిడ్ ఆధ్వర్యంలో శుక్రవారం అమలాపురం రూరల్ మండలం పేరూరు గ్రామంలో ర్యాలీ చేపట్టారు. పేరూరు పీహెచ్సీ వైద్యులు, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయంలో వైయస్సార్ కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహించారు. పలువురికి కంటి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యదర్శి ఆర్ఎస్ఎస్ సూరప రాజు తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రిస్టియన్లను ఎస్సీల్లో చేర్చాలని తీర్మానం చేయడం పట్ల హర్షం..



**అమలాపురం రూరల్ ,మార్చి 24, (ప్రభాతవార్త):** దళిత క్రిస్టియన్లను ఎస్సీల్లో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో శుక్రవారం కీలక తీర్మానం చేయడం పట్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మండల యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. చర్చిలకు వచ్చేందుకు భయపడుతున్న దళిత క్రిస్టియన్లకు ఊరట కల్పించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చొరవ తీసుకోవడం ఎంతో హర్షించదగ్గ విషయమని యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మొసలి స్పర్జన్ రాజు అన్నారు. దళిత క్రిస్టియన్లను ఎస్సీల్లో చేర్చాలని తీర్మానం చేయడమే కాకుండా ఆ తీర్మానాన్ని కేంద్రానికి పంపించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని స్పర్జన్ రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎం ఏసుబబు బాబు, ట్రెజరర్ రవిపాల్, నోబెల్ రాయ్, విభ్ద సంఘాల పాస్టర్లు, క్రైస్తవ యవ్వనస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారత వాయిసేనలో అగ్ని వీర్ ఉద్యోగాలు

**అమలాపురం కలెక్టరేట్, మార్చి 24, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ప్రజా సంబంధాల విభాగం విజయవాడ చే భారత వాయిసేనలో అగ్ని వీర్ ఉద్యోగాలు 2023 కి అర్హత గల అవివాహితులైన స్త్రీ పురుషుల నుండి దరఖాస్తులు కోరడమైనది. కావలసిన విద్యార్హతలు, వయసు, ఇతర వివరాల కొరకు భారతీయ వాయుసేన అధికారిక వెబ్ సైట్ నుండి సమాచారము పొందగలరు. అర్హత ఉన్న ఆసక్తిగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా క్రీడాకారులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ మార్చి 31 అని ప్రకటన లో తెలిపారు.

## ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిని సస్పెండ్ చేస్తారా

**సీఎం జగన్ కు మాదిగలు బుద్ది చెప్పడం ఖాయం..**

**అమలాపురం రూరల్, మార్చి 24,( ప్రభాతవార్త):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దళిత మహిళ ఉండవల్లి శ్రీదేవిని అవమానించి సస్పెండ్ చేస్తారా అంటూ రాష్ట్ర మాదిగల రాజకీయ జేఏసీ చైర్మన్ మోకాటి నాగేశ్వరరావు మండిపడ్డారు. శ్రీదేవిని సస్పెండ్ చేయడం చూస్తుంటే రాష్టంలోని మాదిగలను అవమానించి నట్లేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే సీఎం జగన్ కు మాదిగలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. గతంలో టీడీపీ నుండి వచ్చిన ఆ నలుగురు ఎమ్మెల్యేలను ఎన్ని కోట్లు ఇచ్చి కొన్నారు, కోట్ల రూపాయలు ఇచ్చి వేరే వాళ్ళను కొన్నట్లుగా మా జాతి మాదిగ ఎమ్మెల్యే శ్రీదేవి కోట్ల డబ్బులకు అమ్ముడైపోయిందని అవమానించడం చూస్తుంటే యావత్ మాదిగ జాతిని అవమానించనట్లేనని సీఎం జగన్ పై మోకాటి ఫైర్ అయ్యారు. మాదిగ మహిళను అవమానించి సస్పెండ్ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి రాబోయే రోజుల్లో మాదిగలు అందరు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిపై చేసిన ఆరోపణలను సమావేశం ఖండించింది. ఈ కార్యక్రమంలో బాబుజగజీవన్ రామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు కాప నాగ భూషణం, తొత్తరమూడి ప్రభాకర రావు, చేట్ల సత్యనారాయణ, మోకాటి అమ్మి రాజు, మందా వెంకటేశ్వరరావు ఉందుర్తి సత్యనారాయణ, ఈతకోట సత్యనారాయణ, ఉందుర్తి ధనరాజు, దిగుమర్తి చిట్టిబాబు, నేదునూరి రాజబాబు, మందా సత్యనారాయణ, నేదునూరి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ గెలుపు వైసిపి పార్టీ పతనానికి నాంది

**- అరకు పార్లమెంట్ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు డి శివరామచంద్రరాజు**



**రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త :** టిడిపి ఎమ్మెల్సీ గెలుపు వైసిపి పార్టీ పతనానికి నాంది అని అరకు పార్లమెంట్ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు అన్నారు. అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శుక్రవారం విజయోత్సవ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శివరామచంద్రరాజు మాట్లాడుతూ వైసీపీ పార్టీ గుర్తుతో నేగ్గి టిడిపి ఎమ్మెల్సీ పసుమర్తి అనురాధను గెలిపించారంటే వైసీపీలో ఎంత అసంతృప్తి ఉందో తెలుస్తుందన్నారు. టిడిపి పార్టీ మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో గెలుపొందిందని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడిపించగలరని అన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, లోతా లక్ష్మనరావు, మాకాడ బుల్లమ్మ, జెట్టి మధు, ముప్పన సావిత్రి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలు

**మొక్కల నాటిన అభిమానులు.**

**అంబాజీపేట, మార్చి 24, ప్రభాతవార్త :** గ్లోబల్ స్టార్ కొణిదెల రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు శుక్రవారం రామ్ చరణ్ అభిమానులు పలు కార్యక్రమాలు చేపట్టారు. అంబాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు.రామ్ చరణ్ యువశక్తి కోనసీమ ఇంఛార్జి మంచాల నోకేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగాబత్తుల వెంకట సుబ్బారావు,పత్తి దత్తుడు, అంబాజీపేట మండల రామ్ చరణ్ ఫాన్స్ అసోసియేషన్ బోనగిరి భూషణ్ నాయుడు, ఎర్రంశెట్టి నాగేంద్ర, తోట బాబీ, వర్రే తేజ,సూదాబత్తుల రమేష్, రవణం విజయ్,శిరగం జగత్, పోతుల కళ్యాణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మ్యాజిక్ ఫ్యామిలీ సేవలు నిరుపమానం

### ప్రముఖ సినీ నటుడు గౌతమ్ రాజు

**ఆత్రేయపురం, మార్చి 24( ప్రభాతవార్త ) :** (ర్యాలి) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి కి చెందిన శ్యామ్ జాదూ గర్ మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో అనూస్ సంస్థ ద్వారా ప్రజలకు చేస్తున్న విధ్య, వైద్యం, ఆహారం, కళా సేవ లు వెలకట్టలేనిది అని ప్రముఖ సినీ నటుడు గౌతమ్ రాజు అన్నారు. స్థానిక మ్యాజిక్ హౌస్ లో పేదలకు వేసవి తాపం తట్టుకోవడానికి విసిన కర్ర లతో పాటు భోజన పొట్లాలు, ఎనర్జీ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడి ఆకు వీసిన కర్రలు చాలా ఆరోగ్య కరమైనవి అని వీటి వల్ల పర్యావణం కాపాడుకోవడం తో పాటు విద్యుత్ ఆదా చేసుకోవచ్చు అని అన్నారు. కార్య క్రమం లో వర్ధమాన హీరో ఇన్ నైన, శ్యామ్ జాదూ గర్ మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు.

## కామాక్షి పీఠంలో కవి శ్రీవల్లీకి సన్మానం



**అమలాపురం రూరల్ ,మార్చి 24, (ప్రభాతవార్త):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని అమలాపురం కామాక్షి పీఠంలో జరిగిన కవి సమ్మేళనంలో పలువురు కవులు తమ కవిత్వాలతో సభికులను ఎంతగానో ఆకట్టుకున్నారు. అందులో భాగంగానే కొత్త కవులు జంగా శ్రీవల్లి ఉగాదిపై కవి సమ్మేళనం చేశారు. ఉగాది ప్రాముఖ్యతపై వివరిస్తూ కవి సమ్మేళనం చేసి అందరిని ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా కామాక్షి పీఠాధిపతి కామేషి మహర్షి చేతుల మీదుగా శ్రీవల్లికి దుస్సాల్వ కప్పి పూల మాలలతో ఘన సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కవులు నల్లా నరసింహమూర్తి, బొంతు సత్యనారాయణ, పోలిశెట్టి అనంతలక్ష్మి పద్మావతి, రాయుడు ప్రసాద్, మద్దెల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఓచర్ పెయిడ్ ఉద్యోగులు నిరసన విరమణ

**యానాం మార్చి24, ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం ప్రజా పనుల శాఖలో ఓచర్ పెయిడ్ ఉద్యోగులు నిరసన విరమించారు. గవర్నమెంట్ సర్వీస్ వెల్ఫేర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసనను శుక్రవారం సాయంకాలం దాకా కొనసాగింది. ఫెడరేషన్ అధ్యక్షులు శర్వానన్ సూచనతో నిరసనను విరమించారు. ఫెడరేషన్ పెట్టిన డిమాండ్లకు ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రావడంతో ఈ నిరసనను విరమిస్తున్నామని కర్రీ నాగబాబు తెలిపారు.

## ఆదిత్యలో విజ్ఞాన దాయకంగా ముగిసిన శిక్షణ



**గండేపల్లి మార్చి 24 (ప్రభాతవార్త) :** గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగములో కాకినాడ నైరోస్ టెక్నాలజీస్ వారి సౌజన్యముతో "ఉద్యోగ గమ్యాన్ని చేరుకోవడం " అనే అంశం పై ఒకరోజు శిక్షణా తరగతిని ఆ కంపెనీ అధినేత మంగళంపల్లి పవన్ కుమార్ నిర్వహించారు. నవీనయుగంలో విద్యార్థులు తమ ఉద్యోగ గమ్యాన్ని త్వరగా ఎలా చేరుకోవడం, అందులోని మెలకువలు సోదాహరణముగా వివరించారు. ఈ సందర్భంగా ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీ నైరోస్ టెక్నాలజీస్ తో ఎమ్. ఓ. యు ఒప్పందం కుదుర్చుకుంది.శిక్షణాశిబిరం ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా,,ఎం.శ్రీనివాస రెడ్డి ఉపన్యసించి ఈ కార్యక్రమం కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్స్ డా, ఎస్.రమాశ్రీ ,విభాగధిపతి ప్రొ, ఎ. వానతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయంలో చోరీ

## వెండి ఆభరణాలు అపహరణ

**యు.కొత్తపల్లి, మార్చి 24 (ప్రభాతవార్త)** : మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో వేంచేసి ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో జరిగిన చోరీలో వెండి వస్తువులు అపహరణకు గురైనట్లు ఆలయ కమిటీ సభ్యులు, పోలీసులు శుక్రవారం తెలిపారు. అమ్మవారికి



భక్తులు చేయించిన వెండి కిరీటం, అభయహస్తం, చుట్లు, నాలుగ గ్రాముల బంగారు శతమానాలు చోరీకి గురయ్యాయి. శుక్రవారం ఉదయం అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు రావడంతో ఆలయ తలుపులు తెరిచి ఉండడంతో అమ్మవారి వెండి ఆభరణాలు అపహరణకు గురయ్యాయని గ్రహించారు. దీంతో పోలీసులకు సమాచారం అందజేశారు. పిఠాపురం సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం పరిశీలించారు. ఆలయ కమిటీ సభ్యుడు చల్లపల్లి ఉమామహేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై రామలింగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# క్షయ నిర్మూలనకు కలిసికట్టుగా పనిచేయాలి

**రంపచోడవరం మార్చి 24 ప్రభాతవార్త :** మానవ సమాజానికి పెను ప్రమాదంగా మారిన క్షయ వ్యాధిని తరిమి కొట్టేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రంపచోడవరం ఎంపీపీ బందం శ్రీదేవి, జడ్పిటీసీ పండా వెంకటలక్ష్మి, సర్పంచ్ మంగా బొజ్జయ్యలు అన్నారు.రంపచోడవరం పీఎంఆర్‌సీలో శుక్రవారం ప్రకృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ టీబీ డేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి బారిన పడిన వారు పౌష్టికాహారం తీసుకుని, క్రమం తప్పకుండా మందులు వాడితే దాని బారి నుంచి తప్పించుకోవచ్చన్నారు. క్షయ వ్యాధి పట్ల అందరిలో చైతన్యం తీసుకురావాలని అందుకు గ్రామస్థాయిలో అవగాహన అవసరమన్నారు. ప్రభుత్వం క్షయ నిర్మూలనకు కృషి చేస్తుందన్నారు. ఏజెన్సీలో క్షయ వ్యాధి బారిన పడిన పరీక్షలు చేయించుకోకపోవడంతో తెలియడం లేదన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి, లేదా ఎన్‌జీవోల సహకారంతో తప్పని సరిగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. టీబీ నయం కావడానికి ప్రభుత్వం అందజేసే మందులే బాగా పనిచేస్తాయని తెలిపారు. క్షయ బారిన పడిన వారు మూడు నెలలు మందులు వాడి తరువాత మానేడం వలన వ్యాధి తీవ్రమవుతుందని, వారి ద్వారా వ్యాప్తి ప్రమాదకరంగా ఉంటుందన్నారు. సీడీపీవో సంధ్యారాణి మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత ముఖ్యమన్నారు. గ్రామస్థాయిలో క్షయపై తమ పర్యటనల్లో అవగాహన కల్పిస్తామన్నారు. రెండేళ్ల వయస్సు ఉన్న వారికి క్షయ వ్యాధి వస్తే ప్రమాదకరమని తెలిపారు. కుటుంబంలో ఎవరికైనా క్షయ వ్యాధి సోకితే చిన్నారులను వారికి దూరంగా ఉంచాలన్నారు.ప్రకృతి



స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ జి సుబ్బారాజు మాట్లాడుతూ స్టాప్ టీబీ పార్టనర్ సహకారంతో ఏజెన్సీలో క్షయ నిర్మూనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ ఏడాది గ్రామస్థాయిలో క్షయపై చైతన్యం కలిగించేందుకు స్థానిక సంస్థ ప్రజాప్రతినిధులతో కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా వారితో ఒప్పందం కూడా చేసుకుంటామన్నారు.గతం ఏడాది వన మూలిక వైద్యులు, ఆర్‌ఎంపీలు, మహిళా సంఘాలకు క్షయపై అవగాహన కల్పించడం వలన టీబీ అనుమానితులు పరీక్షలు చేయించుకునే సంఖ్య పెరిగిందన్నానరు. వరల్డ్ టీబీ డే సందర్భంగా తమ గ్రామాలను క్షయ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎస్‌కె కాజావలీ, ఏరియా ఆసుపత్రి కౌన్సిలర్ వాసు, డాక్టర్ రమేష్‌బాబు, సామాజికి శాస్త్రవేత్త ఎం సత్యనారాయణ, డైట్ కళాశాల విద్యార్ధులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, పలు గ్రామాలు వారు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఛీ కొడుతున్న

# రాష్ట్ర ప్రజలు : మాజీమంత్రి గొల్లపల్లి

**మలికిపురం మార్చి 24,ప్రభాత వార్త :** రాష్ట్రంలో వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఛీ కోరుతున్నారని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. చింతలమోరి గ్రామంలో గ్రామశేఖ అద్యక్షులు చెవ్వాకుల వెంకటరత్నం అద్యక్షతన జరిగిన ఇదేమిఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, పరిశీలకులుగా చిటికెల రామ్మోహనరావు పాల్గొని అయిదు వందల కుటుంబాలను సందర్శించి ప్రజాభిప్రాయాన్ని సేకరించినారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో జరిగిన పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో విద్యావంతులు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించడం చూస్తుంటే రాష్ట్రంలో పెనుమార్పులు చోటు చేసుకున్నాయని, చంద్రబాబు నాయుడు పరిపాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. నిన్న జరిగిన శాసన సభ్యుల యం ఎల్ సి ఎన్నికల్లో వైస్సార్సీపీ శాసన సభ్యులే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పంచుమర్ధి అనూరాధ ను గెలిపించడం చూస్తుంటే ప్రజావ్యతిరేక ప్రభుత్వ విధానాలతో నడుస్తున్న ప్రభుత్వం పై సొంత శాసన సభ్యులకే విరక్తి కలిగిందని రేపు రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. చింతలమోరి గ్రామంలో ఇదేమిఖర్మ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, ప్రభుత్వం పై వ్యతిరేకతను స్పష్టంగా తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో మంగెన భూదేవి, దొడ్డా



భుజంగరావు, మైనం వెంకటస్వామి, కొల్లు పెద్దిరాజు, దొడ్డా ఏడుకొండలు, పెదసింగు విష్ణు, అడబాల యుగంధర్, అడబాల యుగంధర్, రాపాక నవరత్నం, ముప్పర్తి నాని, చాగంటి స్వామి, సర్పంచ్ లు యెనుముల నాగు, రాపాక ఆనందకుమార్, బందెల పద్మ, మోకా పార్వతి, ఆచంట మణిక్యం, జంపన సత్యనారాయణ రాజు, అల్లూరి శరత్ రాజు, బొక్కా గోవింద్, దొడ్డా సుబ్బారావు, గొణిపాటి రాజు, పిండి సత్యనారాయణ, సేరు ఏడుకొండలు, మైనం వెంకట నర్సింహారావు, కొల్లు రాధాకృష్ణ, పెదసింగు కృష్ణమూర్తి, కొల్లు మురళీకృష్ణ, కవురు శ్రీనివాస్, అంతర్వేదిపాలెం పుల్లయ్య,కడలి వెంకటరత్నం, కొల్లు మహాలక్ష్మి,, ఉండ్రాజవరపు బాబూరావు, పిల్లి నాని, మన్నే కొండలరావు, చెవ్వాకుల మరిణి, దొడ్డ జయదేవ్, తాడి సురేష్, బందెల జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్కాలర్ షిప్‌కు

# 14 మంది విద్యార్థులు ఎంపిక

**కాట్రేనికోన మార్చ్ 24 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా పేద విద్యార్థులకు ఆర్థిక చేయూతనిచ్చి ఉన్నత చదువులు కొనసాగించడానికి ఉద్దేశించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్) కు కాట్రేనికోన మండలం నుండి 14 మంది విద్యార్థినివిద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో పదిమంది విద్యార్థులు కాట్రేనికోన శ్రీ వరాహ బొట్ల మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వారే పరీక్షలో ఎంపిక కావడం విశేషం. అలాగే చెయ్యేరు, దొంతి కుర్రు, కందికుప్ప, గచ్చకాయల పోర ఉన్నత పాఠశాలలో ఒక్కరు చొప్పున ఎన్ ఎంఎంఎస్ కు ఎంపికయ్యారు. ఈ స్కాలర్ షిప్ పథకంలో ఒక్కో విద్యార్థికి ఏడాదికి 12,000 లు చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు ఉన్నత విద్య కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. కాట్రేనికోన ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయుడు లంకే



హేమ శ్రీనివాసరావు ప్రతి ఏటా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని విద్యార్థులకు పరీక్షలపై శిక్షణ ఇస్తున్నారు. గత ఏడాది ఇదే పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు ఎంపిక కాగా ప్రస్తుత ఏడాది ఏకంగా పదిమంది ఎన్ఎంఎంఎస్ కు ఎంపికై రికార్డు సృష్టించారు. శ్రీనివాసరావు ఏ పాఠశాలలో పనిచేసిన అక్కడ పేద విద్యార్థులు గుర్తించి ఖాళీ సమయంలో ఈ పరీక్షలకు సిద్ధం చేయడం జరుగుతోంది. పేద విద్యార్థుల పట్ల శ్రీనివాసరావు కృషిని స్థానికులు అభినందిస్తున్నారు. కాట్రేనికోన ఉన్నత పాఠశాలలో ఓలేటి హేమ శ్వేత, పాశం వంశీ, నందిక వెంకట తేజ, గుబ్బల రేవతి, పినుపోతు పూర్ణ శ్రీ, కావ్య శ్రీ, రాగుర్తి విన్ని, బండి చరణ్, షేక్ సొహనా, సలాది రేవంత్లలు ఎంఎంఎస్ కు ఎంపికయ్యారు. పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు విద్యార్థులను, ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావును అభినందించారు.

## పారదర్శకత లోపం వల్లే లక్ష్యం

# నెరవేరలేదు : నీరుకొండ

**సీతానగరం మార్చి 24 ప్రభాతవార్త :** పేదలకు ఉగాది నాటికి ఇల్లు పూర్తి చేసి ఇస్తామన్న లక్ష్యం నెరవేరకపోవడానికి కారణం ఆదర్శకత లోపించడం వల్లేనని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. సీతానగరం విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ అనాలోచితి నిర్ణయాల వల్లనే పథకాలు అమలులో వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఉగాది నాటికి నిర్మించి గృహప్రవేశాలకు సిద్ధం చేస్తామని చెప్పినా అమలులో తీవ్ర వైఫల్యం చెందిందని అన్నారు. దానికి కారణం కనీస మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడం ముంపు ప్రాంతాలలో లేఔట్ లో ఏర్పాటు చేయడం కనీసం నివాసయోగ్యం కాని ప్రాంతాలను ఎన్నుకోవడం వంటి కారణాలు వల్లనే ఎల్ల నిర్మాణాలలో వైఫల్యం చెందారన్నారు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వాటి అమలులో జరుగుతున్న వైఫల్యాల వల్లే ప్రభుత్వానికి చెడ్డ పేరువస్తుందని అన్నారు. ఇళ్ల స్థలాల ఎంపికలో అధికార యంత్రాంగం తెలిసి కూడా తప్పులు చేసిందని ఆ తప్పులు కప్పిపుచుకోవడానికి అధికార పార్టీ కోర్టులో కేసులు వెయిస్తుందేమో అనే అనుమానం వస్తుందని కావున ఈ విధమైన అనేక వైఫల్యాలు ప్రతిపక్షాలకు అస్తంగా మారి వారికి ప్రజాక్షేత్రంలో అవకాశాన్ని అందించినట్లుగా ఉందని



అన్నారు. దానికి నిదర్శనమే ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఫలితాలుగా ప్రభుత్వం గుర్తించాల్సి ఉందని పోలీసు వ్యవస్థ ద్వారా చట్టం చేతుల్లోకి తీసుకుని కార్యక్రమాలను ఇప్పటికైనా మానుకుంటే మంచిదని జీరోలుగా ఉన్న ప్రతిపక్షాలను హీరోలుగా మారకుండా అడ్డుకునే అవకాశం ఉంటుందని పథకాల అమలులో పూర్తి పారదర్శకత ఉండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను తమ పథకాలుగా చెప్పుకోకుండా కూడా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు.



## అభయారణ్యంలో కిండంగి గ్రామం

## వైపు అధికారులు అడుగులు

**రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ కేంద్రానికి 5 కిమీ దూరంలో అభయారణ్యం లో ఒకే గ్రామం కిండంగి ఉంది.కనుచూపు మేరలో గ్రామం ఉండదు. ఈగ్రామం వైపు అధికారులు అడుగులు వేస్తున్నారు. ఈపంచాయతీ సర్పంచ్ లోతా రామారావు ఇక్కడ గిరిజనులకు కనీసం త్రాగునీరు, రహదారి, విద్యుత్, అంగన్వాడీ ఏ విధమైన కనీస సౌకర్యాలు లేవని జిల్లా కలెక్టర్ కు అర్జీని ఇచ్చారు. దీనిపై ఇప్పటికే ఉపాది ఏ. పి.ఓ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో 4 కి.మీ పొడవు, 4 మీటర్ల రోడ్ నిర్మాణానికి రూ.13 లక్షలు అంచనా ఎస్టిమేట్లు వేశారు. శుక్రవారం విద్యుత్ జూనియర్ ఇంజనీర్ సురేష్ కుమార్ , సిబ్బంది విద్యుత్ ఏర్పాటు పై సర్వే చేశారు.. 100 విద్యుత్ స్తంబాలుతో విద్యుత్ ఏర్పాటు కు రూ..70 లక్షలు అవుతున్నట్లు అంచనా...మిగతా శాఖల కు అధికారులు పరిశీలించి సౌకర్యాలు ఎప్పుడు కల్పిస్తారో మరి. 30 ఏళ్ల క్రితం వలసవచ్చి ఇక్కడ స్థిరపడిన 30 గిరిజన.కుటుంబాల్లో వెలుగు వచ్చే దెప్పుడో చూడాలి..

## ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను

## దహనం చేసిన : కాంగ్రెస్ నాయకులు

**రాజానగరం మార్చి 24 (ప్రభాత వార్త)** బిజెపి ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు కాంగ్రెస్ పార్టీ భయపడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ అన్నారు రాజనగరంలో బిజెపి



ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దాహనం చేసి రాజీవ్ గాంధీ విగ్రహానికి వేసి నివాళులర్పించారు అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంకర పద్మశ్రీ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల సొమ్మును కార్పొరేషన్ సంస్థలకు ఇస్తుందని ఆమె ఆరోపించారు దీనిని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులను చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు గాంధీ కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి రాహుల్ గాంధీని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు రాహుల్ గాంధీ ఎప్పుడు కేసులకు భయపడే వ్యక్తి కాదని ఆమె అన్నారు పేద ప్రజలు డబ్బులు ఆందని సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని ఆ సంస్థతో పాటు కొమ్ముకాస్తున్న వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మార్టిన్ లూథర్,జిల్లా వైస్ ప్రెసిడెంట్ యేళ్ళ మాచారయ్య,పీసీసీ కార్యదర్శి జాస్ట్ సతీష్ బాబు,బావేపల్లి మురళి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శృగవృక్షం ఘటన భాదిత

## కుటుంబానికి న్యాయం చెయ్యాలి

### ఎస్‌సి కమీషన్ చైర్మన్ కలిసిన దళిత నాయకులు

**అన్నవరం మార్చి 22(ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమీషన్ చైర్మన్ విక్టర్ మూడి ప్రసాద్ ను కలిసి వినతిపత్రం ఇచ్చిన అన్నవరం మరియు వివిధ గ్రామాలకు చెందిన దళత



నాయకులు.శృంగవృక్షం ఘటన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, దోషులను అరెస్టు చెయ్యాలని కోరారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రత కల్పించి చట్ట పరమైన చర్యలు చేపట్టలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా దళిత నాయకులు, అన్నవరం సర్పంచ్ సెట్టిబత్తుల కుమారురాజా, న్యాయవాది రాజాల చిట్టిబాబు,దళిత నాయకులు సరమర్ల మదుబాబు, న్యాయవాది రాయి శ్రీనివాసరావు,జై బీమ్ మాల మహానాడు అద్యుక్షలు కిరణ్ ,జిల్లా ఎస్ సి సెల్ నాయకులు పులి సుధాకర్ ,కొత్తపల్లి శ్రీనివాసరావు, తాడి సింహాచలం,కర్రి నూకరాజు,అర్లి సోమరాజు,కె సత్తిబాబు పలువురు దళిత యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిత్య అన్నప్రసాద ట్రస్ట్ కు

## రూ.20,232లు విరాళం

**అయినవిల్లి, మార్చి 24 ( ప్రభాత వార్త ) :** రాజమహేంద్రవరానికి చెందిన ఎస్.ఆనందవేలు శుక్రవారం సతీసమేతముగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని, విఘ్నేశ్వర అన్న ప్రసాద ట్రస్ట్ కు రూ.20,232లు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు తెలిపారు.విరాళాలు ఇచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు శేష వస్త్రముతో సత్కరించి, శ్రీ స్వామి వారి చిత్రపటమును అందజేసారు.





## క్షయ వ్యాధిపై భయం వద్దు

**యు.కొత్తపల్లి, మార్చి 24 (ప్రభాతవార్త)** : క్షయ వ్యాధిపై అనవసర భయాలు, అపోహలు చెందవద్దని స్థానిక వైద్యాధికారిణి మౌనిక అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధికి నివారణ ఉందని, మందుల ద్వారా తగ్గుతుంది. రెండు వారాలకు మించి దగ్గు ఉంటే పరీక్ష చేయించుకోవాలి. క్షయ వ్యాధి ఉందని నిర్ధారణ అయిన ఎటువంటి భయం అక్కర్లేదు. డాట్స్ చికిత్స ఉందని పూర్తిస్థాయిలో తగ్గిపోతుంది. చికిత్సగాను ప్రభుత్వం మందులు ఉచితంగా అందజేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ లు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ గెలుపు వైసిపి పార్టీ పతనానికి నాంది :

### టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు శివరామచంద్రరాజు.



**రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త** : టిడిపి ఎమ్మెల్సీ గెలుపు వైసిపి పార్టీ పతనానికి నాంది అని అరకు పార్లమెంట్ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు అన్నారు. అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శుక్రవారం విజయోత్సవ కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శివరామచంద్రరాజు మాట్లాడుతూ వైసీపీ పార్టీ గుర్తుతో నెగ్గి టిడిపి ఎమ్మెల్సీ పసుమర్తి అనురాధను గెలిపించారంటే వైసీపీలో ఎంత అసంతృప్తి ఉందో తెలుస్తుందన్నారు. టిడిపి పార్టీ మూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో గెలుపొందిందని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడిపించగలరని అన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, లోతా లక్ష్మనరావు, మాకాడ బుల్లమ్మ, జెట్టి మధు, ముప్పన సావిత్రి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎంపీపీ



**రంపచోడవరం మార్చి 24 ప్రభాతవార్త** : రాబోయే పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ పదవ తరగతి స్టూడెంట్స్ అనే సరికొత్త కార్యక్రమానికి రంపచోడవరం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బంధం శ్రీదేవి శ్రీకారం చుట్టారు. శుక్రవారం ముసిరిమిల్లి ఆశ్రమ పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్తామని ఆమె అన్నారు పరీక్షలు రాసే విద్యార్థులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు ఆమె సొంత ఖర్చులతో పెన్నులు హాల్ టికెట్ కవర్స్, ఇస్తామని అన్నారు. టాప్ ర్యాంక్స్ తో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ప్రోత్సాహంగా బహుమతులు కూడా అందజేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తండా కుమారి ఎంపీటీసీ వంశీ కుంజం, ముచ్చట సాయిబాబా దొర, బచ్చల మంగమ్మ, ఎంపీడీవో ఎం.వి.ఆర్ కుమార్ బాబు, ఎం.ఈ.ఓ కారం సత్యనారాయణ దొర, వైఎస్ఆర్సిపి నాయకులు బొబ్బ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిల వైద్యానికి యువత ఆర్థిక సాయం



**కాట్రేనికోన మార్చి 24 ప్రభాతవార్త** : గుండె సమస్యతో బాధపడుతున్న కాట్రేనికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని లు తిరుకోటి దివ్య, మల్లాడి వీరలక్ష్మి లకు చికిత్స నిమిత్తం కాట్రేనికోన పంచాయతీ రామస్వామి తోటకు చెందిన మోకా దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు స్నేహితులు ఆర్థికంగా అండగా నిలిచారు.దుర్గాప్రసాద్ చొరవ తో మంచి కోసం మేము సైతం హ్యూమానిటీ ఫోర్స్ పేరిట విదేశాలలో ఉన్న వారు పలుచోట్ల ఉన్న స్నేహితులంతా కలిసి సేకరించిన 40 వేల లో 30 వేల రూపాయల నగదును దివ్య కు, పదివేల రూపాయల నగదును వీరలక్ష్మి కి అందజేశారు దివ్య కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తిరుపతిలో ఉండడంతో ఆ నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావుకు శుక్రవారం అందజేశారు బాలికలు ఇద్దరూ సంపూర్ణ ఆరోగ్యంతో బయటపడాలని కోరుతూ ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి సహాయం అందించడంపై అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాకే దానియేలు, నవుడురి సుధాకర్, ఉరం సూర్యారావు, గంటి ఆనందరావు, పాము స్వామి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విధ్యార్థులచే ఉధ్యానవనం ఏర్పాటు



**అమలాపురం, మార్చి24,ప్రభాతవార్త** : సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు సేకరించిన వివిధ మొక్కలతో ఉద్యానవనము ప్రారంభించారు.ఈ వనములో అనేక రకమైన మొక్కలను సేకరించి స్కూల్లో ఆహ్లాదము పంచుటకు విద్యార్థిని,విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాన్ని చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఆర్ వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ గౌసియా బేగం,విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఒఎన్ జీసి నష్ట పరిహారం పై

# అసెంబ్లీలో చర్చ ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం మార్చి 24, ప్రభాతవార్త:** యానం నియోజకవర్గం యానం ఒఎన్ జిసి సంస్థ రెండవ గ్యాస్ పైపులైను వేస్తున్న నేపథ్యంలో వేట నష్టపోతున్న యానాం మత్స్యకారులకు రావాల్సిన పరిహారం ఆలస్యం కావడంపై శుక్రవారం పుదుచ్చేరి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ మంత్రి లక్ష్మీనారాయణ సమాధానమిస్తూ యానాం ప్రాంత మత్స్యకారులకు సంబంధిత ఒఎన్ జిసి సంస్థ నష్టపరిహారంకు సంబంధించి జిఒ ఈ ఏడాది ఫిబ్రవరి 15న జారీచేసిందన్నారు. పరిహారంకు మొత్తం 6,667 మంది దరఖాస్తు చేసుకున్నారని ఈ నేపథ్యంలో లబ్దిదారుల దరఖాస్తుల పరిశీలనకు విలేజ్ లెవెల్ కమిటీలను నియమించినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఆయా విలేజ్ లెవిల్ కమిటీల ద్వారా 50 శాతం విచారణ పూర్తయ్యిందని మిగతా దరఖాస్తులు సైతం తనిఖీ చేసి దరఖాస్తుదారులకు పరిహారాన్ని ఆయా లబ్దిదారుల వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లో జమచేస్తామని పేర్కొన్నారు.

**ఫిషరీస్ డిప్యూటీ డైరెక్టర్ పోస్టు భర్తీచేయాలి:** యానాంలో ఏళ్లతర బడి ఖాళీగా ఉన్న ఫిషరీస్ డైరెక్టర్ పోస్టు తదితరవాటిని భర్తీచేయాలని ఎమ్మెల్యే శ్రీనివాస్అశోక్ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు.

**ఎస్ఆర్ కె డిగ్రీకళాశాలలో క్యాంటిన్ ఏర్పాటుచేయాలి:** డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దూరప్రాంత విద్యార్థులకోసం క్యాంటిన్ ఏర్పాటుచేయాలని కోరారు. క్యాంటిన్ వల్ల తీరగ్రామాల విద్యార్థులతోపాటు, ఎమ్ జిబిహెచ్ స్కూల్ తదితర విద్యార్థులకు ఉపయోగమన్నారు.

**అక్షయపాత్రపౌండేషన్ ద్వారా మధ్యాహ్నభోజనం అమలుచేయాలి:** విద్యార్థులకు మధ్యాహ్నభోజనభ్యర్థులకు మధ్యాహ్న పథకంను అక్షయపాత్ర ద్వారా ఇప్పటికే పుదుచ్చేరిలో అమలు చేస్తున్నారని యానాంలో ఉన్న అన్ని పాఠశాలల్లో అక్షయ పాత్ర ను అమలు చేయాలని ఎమ్మెల్యే అశోక్ కోరారు.రీజెన్సీఫ్యాక్టరీని తెరిచేలా చర్యలు తీసుకోవాలి: వేలాదిమంది కార్మికులకు ఉపాధికల్పించిన భారీ రీజెన్సీ సిరామిక్స్ ఫ్యాక్టరీ తిరిగి తెరిపించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అశోక్ ప్రభుత్వాన్ని కోరారు.

# అనురాధ విజయంతో అదిరిపడ్డ వైసీపీ

- దేవుడు స్క్రిప్ట్ బాగానే రాసాడు
- వచ్చే సాధారణ ఎన్నికల్లోనూ ఇదే పునరావృతం
- అంబాజీపేటలో టీడీపీ శ్రేణులు విజయోత్సవం



**అంబాజీపేట, మార్చి 24, ప్రభాతవార్త** : దేవుడు స్క్రిప్ట్ బాగానే రాసాడని, 23 మంది ఎమ్మెల్యేలంటూ అవహేళన చేసిన వాళ్ళను 23 అంకెతో నోరు మూయించాడని, రాబోయే సాధారణ ఎన్నికల్లో ఈ 23 అంకెను ఎమ్మెల్యేల రూపంలో వైసీపీ వాళ్ళకి ఇచ్చేందుకు దేవుడు స్క్రిప్ట్ సిద్ధంచేసాడని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబులు ఎద్దేవా చేసారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా గెలుపొందిన పంచుమర్తి అనురాధకు శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక నాలుగురోడ్ల సెంటర్లో మండల టీడీపీ శ్రేణులు శుక్రవారం విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. భారీకేకును కట్ చేసి, బాణాసంచాను కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్న గ్రాడ్యుయేట్లు మూడు సీట్లను టీడీపీకి అందించడంతో రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ఏ రకంగా ఉందో తెలియజేసిందన్నారు. ఏడు స్థానాలకు సరిపడా ఎమ్మెల్యేల సంఖ్యాబలం లేకపోయినా ఏడు ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేసిన వైసీపీ అత్యుత్సాహం ప్రదర్శించి అబాసుపాలయ్యిందన్నారు. 23 ఎమ్మెల్యేలంటూ టీడీపీని గేలి చేసిన వైసీపీకి 23 అంకె గుణపాఠం చెప్పిందన్నారు. 2023 సంవత్సరం, 23వ తేదీన, 23 ఎమ్మెల్యేల మద్దతుతో పంచుమర్తి అనురాధ టీడీపీ ఎమ్మెల్సీగా గెలిపి వైసీపీలో ఉన్న లుకలుకలను బహిర్గతం చేసిందన్నారు. తెలుగుదేశం ఎమ్మెల్యేలను ఓటు వేయకుండా కట్టడిచేద్దామని వైసీపీ ఎంత ప్రయత్నించినా వారి ఆటలు సాగలేదని ఆరోపించారు. పంచుమర్తిని ఇంచు కూడా కదపలేకపోయారని ఎద్దేవా చేసారు. పట్టభద్రుల సాహసోపేత నిర్ణయం, సొంతపార్టీ ఎమ్మెల్యేల తిరుగుబాటుతో వైసీపీ పతనం ఆరంభమైయ్యిందని, రాబోయే ఎన్నికల్లో టీడీపీని గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆనందసాగర్, నాథ్ బాబులు అన్నారు. అనంతరం పులివెందుల మాదే... కుప్పం మాదే.... ఎమ్మెల్సీలు మావే... ఎమ్మెల్యేలు మావే... నంటూ నినాదాలు చేసారు. టీడీపీ మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పబ్బినీడి రాంబాబు, నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ, గణపతి వీర రాఘవులు, బొంతు పెదబాబు, చిన్నం బాల విజయరావు, మందపాటి కిరణ్ కుమార్, నాగాబత్తుల వెంకట సుబ్బారావు,మట్టపర్తి భారతి, గుమ్మడి నాగమణి, రవణ%శీ% రాము, దొమ్మేటి శ్యామ్, వక్కలంక బుల్లయ్య ,గంగుమల్ల వీరభద్రరావు, నేదునూరి రాజ్ కుమార్, గుమ్మడి వెంకటేశ్వరరావు, దొమ్మేటి బాబు ప్రసాద్, యాగన రాము తదితరులు పాల్గొన్నారు.

## క్షయ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత

# సూపర్డెంట్ ఎస్ఎస్ రాజీవ్ కుమార్




**శంఖవరం మార్చి 24 ప్రభాతవార్త** : క్షయ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యతని ఆర్ ఐ ఎస్ డిటీ సూపర్డెంట్ డాక్టర్ ఎస్ ఎస్ రాజీవ్ పేర్కొన్నారు. ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సీతయ్యమ్మపేట పంచాయితీలో గల రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ లో క్షయ వ్యాధిపై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ మాట్లాడుతూ వాతావరణం లో పెరిగిపోతున్న దుమ్ము ధూళి కాలుష్యం వల్ల సంభవించే క్షయ వ్యాధిని నిర్మూలించాలని ఆయన పేర్కొన్నారు. సూక్ష్మ క్రిమి వల్ల ఈ వ్యాధి సంక్రమిస్తుందని రెండు వారాలకు మించి దగ్గు సాయంత్రం జ్వరం, ఆకలి మందలించడం ,బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే స్థానికంగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు. రిఫరల్ చైర్మన్ స్లేసర్ బాబు మాట్లాడుతూ క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ, నివారణకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అనంతరం రోగులకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం కిట్లను అందజేశారు. క్షయ వ్యాధి మందులు వాడుతున్న రోగులకు ప్రభుత్వం ప్రతినెలా 500 రూపాయలు అకౌంట్లో వేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలో అవును మనం టీబీని అంతం చేయవచ్చు అని నినాదంతో వ్యాధిపై గ్రామంలో విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ ప్రసాద్ కుమార్ ఎస్ టి ఎస్ రఘు మేనేజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ వ్యాధి పై అప్రమత్తత అవసరం



**అల్లవరం, మార్చి 24, ప్రభాత వార్త** : బోడసకుర్రు గ్రామ పంచాయతీ కార్యాలయం పరిధిలో ప్రపంచ టిబి నివారణ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షతన ఆరోగ్య శాఖ సమక్షంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ టీబీ వ్యాధి పట్లా ప్రజలు అవగాహన కలిగి అప్రమత్తత లో ఉండాలని సూచించారు. గ్రామంలో వైరల్ ఫీవర్ లు ఉన్నాయని గ్రామంలో పనిచేస్తున్న హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది తగిన చర్యలు తీసుకుని గ్రామంలో ఉన్నటువంటి వైరల్ ఫీవర్ పట్ల ప్రజలు అవగాహన కల్పించి సర్వే ద్వారా జ్వర పీడితులను గుర్తించి మందులు అందివ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చన నీళ్లు తాగాలని,గ్రామంలో ఇప్పటికే పెండింగ్ లో ఉన్న ఆయుష్మాన్ భారత్ పూర్తిస్థాయిలో కంప్లీట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గా శ్రీను, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరావు, ఏఎన్ఎంలు సాపే సుజాత, అమరావతి, మహిళా పోలీస్ శైలజ, నాగేశ్వరి, వెల్ఫే రెసిడెంట్ రాజా, సత్యనారాయణ, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. యెంట్రుకోన గ్రామ పంచాయతీ కార్యాలయం పరిధిలో ప్రపంచ టిబి నివారణ దినోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ తిక్కిరెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన హెల్త్ డిపార్ట్మెంట్ సమక్షంలో ఎవేర్నెస్ ర్యాలీ కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగస్తులు, వాలంటీర్లు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.




## సిఎం జగన్ పాలోవర్స్ చే పౌష్టికాహారం పంపిణీ

**అమలాపురం, మార్చి24,ప్రభాతవార్త** : ప్రపంచ టీబి దినోత్సవం సందర్భంగా అమలాపురం ఏరియా హాస్పిటల్ లో ముక్తభారత్ నిక్షయ్ మిత్ర వారి సహకారంతో సీఎం జగన్ ఫాలోవర్స్ టీ బి పేషెంట్లకు పౌష్టికాహార కిట్లను వైసిపి నాయకులు ఒంటెద్దు వెంకన్న నాయుడు అందించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఎం దుర్గారావు , డాక్టర్ పప్పు శర్మ, డిజిఏఎస్ డాక్టర్ పద్మశ్రీ ,డిస్టిక్ టీ బి కంట్రోల్ ఆఫీసర్ పీకే శ్రీనివాస్,సూపర్డెంట్ డాక్టర్ శంకర్రావు,నెల్లి సావిత్రి,స్వర్ణలత, మేఘన,పెట్టా సత్యనారాయణ, అడపా తేజ,అత్తిలి గణేష్, ప్రశాంత్, మోరం రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నివారణకు చర్యలు




**ముమ్మడివరం మార్చి 24 ప్రభాతవార్త** : క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని టిబి సూపర్వైజర్ శ్రీనివాస్ అన్నారు. పి ఎం టిబి ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ లు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి శ్రీనివాసరావు గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒక అంటూ వ్యాధి అని, ఊపిరితిత్తులకు సంబంధించింది అయినా చర్మం నుండి మెదడు వరకు శరీరంలో ఏ భాగానికైనా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు కే వెంకటేశ్వరావు మాట్లాడుతూ పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ తరపున . ఈరోజు 10 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఇందులో కందిపప్పు, పెసరపప్పు, శనగపప్పు, మినపప్పు, బెల్లం, రాగి పిండి, పండ్లు, 30 కోడి గుడ్లు పంపిణీ చేయడం జరుగింది. ముమ్మిడివరం లోని పరిసర ప్రాంతాల్లో ఉండే క్షయ వ్యాధిగ్రస్తులకు ఆరు నెలల పాటు ఈ యొక్క పోషకాహార కిట్లును పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులు సిహెచ్ శ్రీనివాసరావు ,సిహెచ్ వెంకట సుధీర్,డి.నాగు, కార్తిక్, రమేష్, రాంజీ తదితరులు పాల్గొన్నారు

## వైసిపి ను పట్టభద్రులే కాదు పాలకవర్గ నేతలూ ఛీకొట్టారు

### జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు పావనీ



**కాకినాడ సిటీ, మార్చి 24,( ప్రభాతవార్త)** : వైసిపి పార్టీను, ప్రభుత్వాన్ని పట్టభద్రులే కాదు పాలకవర్గనేతలూ ఛీకొట్టారనీ కాకినాడ జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు, కార్పొరేషన్ మాజీ మేయర్ సుంకర పావనీ తిరుమల కుమార్ ఎద్దేవా చేసారు. ఏం ఎల్ ఏ కోట లో తెలుగుదేశం పార్టీ ఏం ఎల్ సి విజయ%శీ% సందర్భంగా కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి లీలా ప్రశాంతి, మహిళా కార్యకర్తలతో కలిసి సంబరాలు చేసి స్వీట్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పావని తిరుమల కుమార్ మాట్లాడుతూ ఒక్కఛాన్సు అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాజకీయ జీవితం ఖేల్ ఖతం దుకాన్ బంద్ అయ్యిందనీ, ఎమ్మెల్యే కోటాలో కూడా ఎమ్మెల్సీ గా తెదేపా అభ్యర్థి గెలుపొందింది అంటే జగన్ పాలన పట్ల పట్టభద్రులు కాకుండా సొంత పార్టీ నేతలే అసంతృప్తి తో ఉన్నారనే విషయం అర్థమౌతుంది అన్నారు. ఇక 2024 లో రానున్న సాధారణ ఎన్నికలలో జగన్ ను వైసీపీ ప్రభుత్వాన్ని ఛీ కొట్టడం సాధారణ పౌరుల వంతు అవుతుందని వైసీపీ నాయకులందరూ ప్రజల చేతిలో ఓడిపోవడానికి సిద్ధంగా ఉండాలని ఇక ఆ పార్టీ తట్ట బుట్ట సర్దుకోవడం ఖాయం అని అన్నారు. ప్రజలకు చంద్రబాబు సమర్థతపై నమ్మకం పెరిగిందని ఒక అసమర్థునికి పట్టం కట్టి తప్పు చేసాము అనే విషయం ఇప్పటికే అర్థం అయింది,రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి అధికారంలోకి రావడం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వడం తథ్యం అని సుంకర పావని అన్నారు.

## వెంకటేశ్వరా కళాశాల ఉద్యోగి రక్తదానం



**అమలాపురం రూరల్, మార్చి 24, (ప్రభాతవార్త):** అనారోగ్యానికి గురై శ్రీ నిధి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కాయల రామలక్ష్మికి అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో శుక్రవారం శ్రీ వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల ఉద్యోగి కుంపట్ల సునీల్ మానవతా దృక్పథంతో రక్తదానం చేశారు. మానవసేవే మాధవ సేవగా భావించి స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన సునీల్ ను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్ నరసింహా రావు, ప్రిన్సిపాల్ కె మనోహర్,ఆంధ్రసేవారత్న కరాటం ప్రవీణ్ ,యాలంగి వరప్రసాద్,కరాటం సూరిబాబు, చోడే జాన్ పాల్,కె వెంకటేష్, మల్లిపూడి విజయలక్ష్మి,డాక్టర్ కరాటం హేమావిజిత,కె.శ్రావణ్ దిలీప్,కాయల రాజేశ్వరరావు,సంసొన్,కొప్పుల రాజు,నాగరాజు,బి శ్రీనివాస్, సూర్యకుమారి, శ్రీలక్ష్మి,పార్వతి తదితరులు అభినందించారు.

**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# మురికివాడ పిల్లలకు చదువు బాట..

**వలసొచ్చిన కుటుంబాలకు నీడనిచ్చే బస్తీలవి.. ఇక్కడ కనీస సౌకర్యాల సంగతి సరేసరి. చాలా మందికి సరైన ధృవీకరణ పత్రాలుండవు.. ఆధార్ కార్డులంటే అసలే తెలియదు.. దాంతో బడికి దూరమై, భవిష్యత్తు భారమై.. సాగిపోతున్న బాలల్ని గుర్తించి చదువు బాట పట్టిస్తోంది చైల్డ్ రైట్స్ అడ్ యూ(క్రై) సంస్థ.**

అది హైదరాబాద్ గబ్బిలాలపేట బస్తీ. మొన్నటివరకూ అక్కడి పిల్లలు బడికెళ్లాలంటే ఐదు కిలోమీర్లు నడిచి వెళ్లాల్సి వచ్చేది. దాంతో చదువు ఆపేసి తల్లిదండ్రులతో పాటే పిల్లలూ చెత్త ఏరడానికి వెళ్లేవారు. ఆ పరిస్థితిని గుర్తించారు చైల్డ్ రైట్స్ అండ్ యూ(క్రై) సంస్థ వాలంటీర్లు హిమబిందు, మంజుల, సునీల్.. చిన్నారుల పరిస్థితిని విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇరవై మూడేళ్ల తర్వాత అక్కడో పాఠశాలను ప్రారంభించేలా చేశారు. ఉపాధి కోసం పక్క రాష్ట్రాల నుంచి వలసొచ్చిన కుటుంబాలెన్నో హైదరాబాద్‌లోని గబ్బిలాలపేట, జవహర్‌నగర్, రాజీవ్‌గాంధీ నగర్, గిరిప్రసాద్ నగర్, శాంతి నగర్ వంటి మురికివాడల్లో నివసిస్తున్నాయి. ఈ కుటుంబాల్లో పిల్లల సంఖ్య ఎక్కువే. వీరిలో చాలామంది పది పన్నెండేళ్లు నిండినా బడి మొహం చూసింది లేదు. ఆధార్‌తో సంబంధం లేకుండా స్కూల్ అడ్మిషన్లు ఇవ్వాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాలున్నా వారిని ఏ పాఠశాలా చేర్చుకోలేదు. ధ్రువపత్రాలూ, ఆధార్‌కార్డులూ లేకపోవడం వల్లే వారికి అడ్మిషన్ దొరకలేదని తెలిసి హిమ బృందం ఓ చిన్నపాటి సర్వే చేస్తే.. అలాంటివారు చాలామందే ఉన్నట్లు తేలింది. రోజు కూలీపై ఆధారపడేవారు.. ఆఫీసుల చుట్టూ తిరగలేక వాటినే వద్దనుకోవడంతో వచ్చిందీ సమస్య అని గుర్తించి.. అధికారుల సాయంతో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. జనన ధ్రువీకరణ పత్రాలు ఇప్పించారు. బస్తీ నుంచి ఉన్నత పాఠశాలలకు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు తిరిగేలా తోడ్పాటు అందించారు. ఈచర్యల వల్ల బడిమానేసిన యాభై ఒక్కమంది చిన్నారులు మళ్లీ చదువుకోగలుగుతున్నారు. ఇది కేవలం ఒక బస్తీ కథ మాత్రమే. ఇలాంటి సమస్యలను పరిష్కరించడంలో హిమబిందు లాంటి వాలంటీర్లు నలబై ఆరువేలమంది దేశవ్యాప్తంగా క్రై కార్యకలాపాల్లో పనిచేస్తున్నారు.

**పాలసీల రూపకల్పనలో....**

బాల్యవివాహాలకు బలైపోతున్న బాలికల్నీ, బాలకార్మికులుగా బతుకీడుస్తున్న పసివాళ్లనీ, చెత్త కుప్పలమధ్యే జీవితాన్ని వెళ్లదీస్తున్న చిన్నారుల జీవితాల్ని తీర్చిదిద్దడమే



లక్ష్యంగా సాగుతోంది క్రై సంస్థ. ఎయిర్‌లైన్స్‌లో పనిచేసే రిప్పన్ 1979లో తన ఆరుగురు స్నేహితులతో యాభై రూపాయల పెట్టుబడితో ఈ సంస్థని ప్రారంభించారు. క్రైకు గత పదేళ్లుగా పూజా మార్వా సిఇఒ. ప్రస్తుతం 19 రాష్ట్రాల్లో 102 స్థానిక ఎన్జీవోలతో కలిసి పనిచేస్తోందీ సంస్థ. 1991లో ఈ సంస్థ కార్యకలాపాలు తెలంగాణలో ప్రారంభమయ్యాయి. ఇది బాలల హక్కులు రక్షణకోసం పనిచేసే అంతర్జాతీయ సంస్థలతోనూ కలిసి నడుస్తోంది. ఉచిత నిర్బంద విద్యను అందించే వాయిస్ ఆఫ్ ఇండియా కార్యక్రమంలో కీలకభాగస్వామం తీసుకుంది. నీతి ఆయోగ్, చిన్న పిల్లల హక్కులు రక్షణపై వేసిన సబ్‌కమిటీలోనూ, మరికొన్ని సెంట్రల్ అడ్వైజరీ బోర్డుల్లోనూ పనిచేస్తూ.. ప్రభుత్వాలు పిల్లలకోసం తీసుకొచ్చే పాలసీల రూపకల్పనలో కీలకంగా వ్యవహరిస్తోంది.

**విజయగాథలెన్నో...** క్రై ఇప్పటి వరకూ దేశవ్యాప్తంగా 10 లక్షల మందికి పైగా చిన్నారుల జీవితాలను తీర్చిదిద్దింది. తెలుగు రాష్ట్రాల్లో ఆ సంఖ్య వేలల్లో ఉంది. వారిలో కోల్‌కతాకు చెందిన పాయల్ ఒకరు. చదువు మధ్యలో మానేసిన ఆమెను బడిలో చేర్చడమే కాదు. తన ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించింది ఈ సంస్థ. అదే ఆమెను కుంగ్‌ఫూ ఛాంపియన్‌గా మార్చింది. ఆర్థిక పరిస్థితులు కుమార్‌ని చదువు మధ్యలో మానేసేలా చేస్తే క్రై సంస్థ ఇచ్చిన భరోసా మిలటరీ పోలీస్ క్యాడెట్‌గా ఎంపికయ్యేలా చేసింది. ఆడపిల్ల ఇంటికి భారమంటూ చదువు వద్దన్న తల్లిదండ్రులను ఒప్పించి ఆ అమ్మాయిని చదివించే బాధ్యత తీసుకుంది క్రై సంస్థ. అప్పటి ఆ చిన్నారి ఇప్పుడు ఏరోనాటికల్ ఇంజినీర్‌గా మరెంతో మందికి స్ఫూర్తినిస్తోంది. లాతూర్‌కి చెందిన చిన్నారి పెళ్లికూతురు ఆశ.. క్రై ఇచ్చిన మద్దతుతో తనలాంటి బాలికా వధువు భవిష్యత్తుకి రక్షణ కల్పించే పోలీసుగా ఎంపికైంది. ఇలాంటి విజయగాథలెన్నో ఈ సంస్థ ఖాతాలో లెక్కలేనన్ని ఉన్నాయి. మరి ఇవన్నీ చేయడానికి నిధులెలా అంటారా? మంచి పని చేసేటప్పుడు అందరి మద్దతూ తప్పక ఉంటుందంటారు పూజ.

**ప్రముఖ సంస్థలతో కలిసి...** ఈ సేవా కార్యక్రమాల నిర్వహణ నిధులెలా అంటారా? మంచి పని చేసేటప్పుడు అందరి మద్దతూ తప్పక ఉంటుందంటారు పూజ. ప్రాంతాల వారీగా పిల్లల సమస్యలపై అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి ప్రాజెక్టులను రూపొందిస్తారు. ఈ కార్యక్రమాల అమలుకి అవసరమైన నిధుల సేకరణకోసం.. ప్రముఖ ఏంజెల్ ఇన్వెస్టర్లూ, సోషల్ వెంచర్లూ, కార్పొరేట్ సంస్థల సాయం తీసుకుంటారు. అలా.. హీరో, హెచ్‌డిఎఫ్‌సీ, మార్క్స్ అండ్ స్పెన్సర్స్, పిఎన్‌బి మెట్‌లైఫ్, మైక్రోసాఫ్ట్ వంటి ఎన్నో సంస్థలతో కలిసి పనిచేస్తున్నారు. ❑

# రోమాలకు లేజర్ ట్రీట్‌మెంట్ !



**ముఖం మీద** అవాంఛిత రోమాలు ఉంటే ముందుగా అవి ఎంత మందంగా ఉన్నాయో చూడాల్సి ఉంటుంది. సాధారణంగా మహిళల్లో పై పెదవి పైనా, బుగ్గలపైనా, గడ్డంపైనా, పొత్తి కడుపుపైనా దట్టంగా వెంట్రుకలు ఉంటే దానిని 'హిర్సుటిజం' అంటారు. వీటినే మనం అవాంఛిత రోమాలుగా పిలుస్తుంటాం.

అయితే దీనికి తగిన చికిత్స తీసుకునే ముందు ఆ సమస్య ఎలా వచ్చిందో తెలుసుకోవాలి. సాధారణంగా పిసిఓఎస్, హార్మోన్ల అసమతుల్యత వల్ల సమస్య వస్తుంటుంది. కాబట్టి థైరాయిడ్ టెస్ట్, అల్ట్రాసౌండ్ స్కాన్. హార్మోన్లకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవడం ద్వారా అసలు కారణం తెలుసుకోవచ్చు. ఒకవేళ హార్మోన్ల అసమతుల్యత వల్ల సమస్య వచ్చిందంటే ఒకవైపు అందుకు సంబంధించిన చికిత్స తీసుకుంటూనే అదే సమయంలో లేజర్ హెయిర్ రిమూవల్ పద్ధతిని ఆశ్రయించవచ్చు. అవాంఛిత రోమాలు తొలగించుకోవడానికి లేజర్ హెయిర్ రిమూవల్ అనేది సురక్షితమైన పద్ధతి.

అయితే లేజర్ ట్రీట్‌మెంట్ ద్వారా వెంట్రుకలను ఒక్కసారి తొలగించుకునే వీలుండదు. ప్రతి సెషన్ 20 మంది 30 శాతం హెయిర్ పోతుంటుంది. అలా పలు సెషన్లు చేయించుకున్న తర్వాత దట్టంగా ఉన్న హెయిర్ కాస్తా పలుచగా మారుతుంటుంది. అలాగే హెయిర్ మొత్తం పోయి షేవ్ చేసినట్టుగా మారే అవకాశం ఉండదు. సెషన్స్ అన్నీ అయిపోతే బేబీ మొత్తం పోయి షేవ్ చేసినట్టుగా మారే అవకాశం ఉండదు. సెషన్స్ అన్నీ అయిపోతే బేబీ హెయిర్‌లాగా ఉంటుంది. హార్మోన్ల అసమతుల్యత ఎక్కువగా ఉన్నప్పుడు కేవలం లేజర్ ట్రీట్‌మెంట్ చేయించుకోవడం వల్ల ఉపయోగం ఉండదు.

ఇక అవాంఛిత రోమాలు తొలగించుకోడానికి ఉన్న మరొక పద్ధతి ఎలక్ట్రాలసిస్. ఈ పద్ధతిలో ఎలక్ట్రిక్ కరెంట్ సన్నటి వైర్ ద్వారా వెంట్రుక మొదట్లోకి చొప్పిస్తుంటారు. దాంతో ఆ వెంట్రుక నశిస్తుంది. కానీ, దీని ద్వారా నొప్పి ఉండడంతో పాటు చర్మ రంధ్రాలు వాపుకి గురయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి, లేజర్ హెయిర్ రామూవల్ అనేది సురక్షితమైన పద్ధతి. ❑

# ఆహ్లాదకరమైన ఇండోర్ మొక్కలు

పని ఒత్తిడి నుంచి దూరం కావడానికి చుట్టూ ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటే బాగుంటుంది. ప్రస్తుతం ఏ ఆఫీస్ డెస్క్ చూసినా మొక్కలతో అందంగా అలంకరించేస్తున్నారు. ఈ క్రమంలో తక్కువ నీటిని పీల్చుకుంటూ, సూర్యరశ్మి అవసరం లేని ఇండోర్ మొక్కలకు ఉన్న ప్రాధాన్యతైతే చెప్పనవసరం లేదు. వాటికి మరింత సొబగుల్ని అద్దుతూ ఎప్పటికప్పుడు కొత్త డిజైన్లు కుండీలను తయారీదారులు తీసుకువస్తున్నారు. బుజ్జిబుజ్జి సైజుల్లో బాతులు, కుందేళ్లు, ఏనుగుల ఆకారంలో ఉన్న ఈ కుండీలు చూడముచ్చటగా ఉన్నాయి కదూ. ఆఫీసు డెస్కులను తగ్గట్టుగా వస్తున్న ఈ మీనియేచర్స్ మిమ్మల్నీ ఆకట్టుకున్నాయా మరి..

















**చెలి చిట్కా**

వంకాయరంగు.. కూర పూర్తయ్యే సరికి మారి పోతుంది. అలా కాకూడదంటే రెండు చుక్కల నిమ్మరసం పిండండి. రంగు మారదు, అదనపు రుచి కూడా. ❑

**ఆరోగ్య భాగ్యం**

# ఆస్థా



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

ఇది దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధి. దీన్నే 'ఉబ్బసం, చైల్డ్‌హ్యుడ్ ఆస్మా అని అంటారు. (జాంఖియల్ ఆస్మా ప్రపంచవ్యాప్తంగా 262 మిలియన్స్ ప్రజలు ఆస్మాతో ఎఫెక్ట్ అయినారు. యు.ఎస్‌లో 7 మిలియన్ల మంది, ఇండియాలో 1.5–2 కోట్ల మంది ఆస్థా బాధితులు ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 12% మంది ఆస్మాబాధితులే ఇది నూటికి 5–15 సంవత్సరాలలోపు పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. జనాభాలో వీరి శాతం 15.20% ఉంది.

శ్వాస నాళాలు ఇన్ఫెక్షన్, వాపు మూలంగా పూర్తిగా సంకోచించి శ్లేష్మం (కఫం) ఎక్కువగా తయారై ఊపిరి తీసుకోవడం ఇబ్బందిగా మారడాన్ని 'ఆస్మా' అంటారు.

**కారణాలు :** 1. **జెనిటిక్ కారణాలు :** ఇంట్లో కాని, వంశంలో కాని ఎవరికైనా ఆస్మా ఉంటే పిల్లలకి వచ్చే అవకాశముంది. 100 రకాలే జీన్స్ ముఖ్యంగా 2,5,6,12,13 క్రోమోజోమ్‌ల వల్ల జెనిటిక్ ఆస్మా, ఎలర్జీస్ వస్తాయి.

**2. ఎలర్జీస్ :** దుమ్ము, ధూళి, పూల పుప్పొడిలు, జంతువుల వెంట్రుకలు, మలమూత్రాఉ, నల్లులు, టిక్స్, ఆహార పదార్థాలు, ఘాటైన వాసనలు, పరిశుభ్రత, బూజులు మొదలైనవి.

**3. ఇన్ఫెక్షన్స్** – సైనసైటిస్, జలుబు, చెవి, ముక్కు, గొంతువ్యాధులు, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్స్, ఫ్లూజ్వరం అంటువ్యాధులు.

**4. వృత్తులు :** కొన్ని బొగ్గు, ఆస్‌బెస్టాస్, గనుల్లో పనిచేసే కొన్ని వృత్తి పనివారిలో సామాన్యంగా కన్పిస్తుంది.

**5. పారిశ్రామీకరణ :** అర్బన్ ఏరియాలో లైఫ్ స్టయిల్ ఫ్యాక్టర్స్, వాయు, శబ్ద కాలుష్యాలు, పేదరికం, జనసమర్థ్యమున్న మురికి వాడలు, గాలి వెలుతురు లేని ఇరుకైన ఇండ్లు, పరిశ్రమల కాలుష్యం.

**6. ఎన్విరాన్‌మెంటల్ ఫ్యాక్టర్స్ :** పొగ త్రాగడం, పీల్చడం, వాతావరణంలో మార్పులు, చల్లని వాతావరణం, వర్షాలు, మురికి కాల్వల నిర్వహణ సరిగా లేకపోవడం, అధిక ఉష్ణోగ్రత, వ్యర్థపదార్థాలు, చెత్త చెదారాలు మొదలగువి.

**7.** మానసిక వత్తిళ్ళు, శ్రమ, స్ట్రెస్, మానసిక వ్యాధులు

**8.** పోషకాహారలోపాలు,



రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల్లో ఆస్మా వచ్చే అవకాశముంది.

**9.** కొన్ని రకాల మందుల వల్ల ముఖ్యంగా ఆస్పిరిన్, పెయిన్ కిల్లర్స్, కార్టికో స్టీరాయిడ్స్, మందుల రియాక్షన్స్, కొన్ని రకాల మందులు పడకపోవడం వల్లకూడా ఆస్మా వస్తుంది. ❑

# చైత్రం నిత్య నూతనం

**అన్నీ మాసాలలో మొదటిది చైత్రమాసం** 'ఋతూనాం కుసుమాకరాం' అని భగవానుడు స్వయంగా తానే వసంత ఋతువునని భగవద్గీతలో చెప్పుకున్న వసంత ఋతువులో తొలిమాసం చైత్రమాసం. సంవత్సరానికి తొలి మాసం కూడా. చైత్రమాసం అనగానే మనకి ఉగాది 'శ్రీరామనవమి గుర్తుకొస్తాయి. అవే కాదు, దశావతారాలలో మొదటిది అయిన 'మత్స్యావతారం, యజ్ఞ వరాహమూర్తి జయంతి, సౌభాగ్యగౌరీ వ్రతం వంటి విశిష్టమైన రోజులెన్నో ఈ మాసంలోనే ఉన్నాయి. అలా చైత్ర మాసం సంవత్సరానికి మొదటి నెలగా మాత్రమే కాక, అనేక ఆధ్యాత్మిక, పౌరాణిక విశిష్టతలు కలిగిన మాసం కూడా. ఈ మాసంలో చంద్రుడు పౌర్ణమి నాడు చిత్ర నక్షత్రంతో కూడి ఉంటాడు. సూర్యుడు కూడా మొదటిరాశియైన మేషరాశిలో సంచరిస్తున్నాడు. చైత్ర శుద్ధ పాడ్యమి–ఉగాది నుంచి చైత్ర శుద్ధనవమి వరకూ వసంత నవరాత్రులు. సంవత్సరంలో మనం మూడుసార్లు నవరాత్రులు జరుపుకుంటాము. మొదటిది చైత్రమాసంలో వచ్చే వసంత నవరాత్రులు, రెండవది భాద్రపదమాసంలో వచ్చే గణపతి నవరాత్రులు, సంవత్సరంలో మొదటగా వచ్చే వసంత నవరాత్రులని ప్రజలంతా ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. ఈ నవరాత్రులలో లలితాదేవిని కూడా ఆరాధించాలి. అంతేకాకుండా ఈ తొమ్మిది రోజులూ రామాయణాన్ని పారాయణ చేసి, నవరాత్రుల చివరి రోజున సీతారాముల కళ్యాణం ఎంఓ వైభవంగా చేసి చూసి తరిస్తారు. రామాయణానికి ఈ వసంత నవరాత్రులకి ఎంతో అవినాభావ సంబంధం వుంది. రామాయణంలోని ఎన్నో ముఖ్యఘట్టాలు ఈ తొమ్మిది రోజులలో జరిగాయి. రాముడు జన్మించినది మొదలు, వనవాసానికి వెళ్లటం, దశరథుని మరణం, సీతాపహరణం, రావణుని సంహారానంతరం సీతారాములు అయోధ్యానగరానికి చేరటం, శ్రీరామపట్టాభిషేకము వంటి ఎన్నో ముఖ్యమైన సంఘటనలు ఈ చైత్రమాసంలో జరిగాయి. 'చైత్ర శుద్ధ విదియ' నాడు బాలచంద్రుడిని బాలేందు వ్రతం అని పూజిస్తారు. చంద్రునికి నూలుపోగు అని విదియనాటి బాలచంద్రునికి కొత్త నూలుపోగు అని సమర్పిస్తారు. చంద్రుడు జ్ఞానప్రదాత ఆయనకీ నూలుపోగు సమర్పించి మనకి జ్ఞానాన్నిమ్మని కోరుతారు. 'చైత్ర శుద్ధ తదియ' డోలాగౌరీ వ్రతం,, సౌభాగ్య శయన వ్రతం, ఆ రోజున పార్వతీపరమేశ్వరులను దమనంతో పూజించి, డోలోత్సవం నిర్వహిస్తారు. చవితితో కూడిన తదియ రోజున ఈ ఉత్సవం చేస్తారు. పార్వతీ దేవి శివుడిని భర్తగా పొందటం కోసం తపస్సు చేసినప్పుడు , చైత్ర శుద్ధ తదియనాడు ఆ తపస్సు ఫలించింది. సీతాదేవి కూడా ఈ వ్రతాన్ని ఆచరించినట్టు తెలుస్తోంది సౌభాగ్యాన్ని, పుత్రపౌత్రాదులను, భోగభాగ్యాలను ప్రసాదించే ఈ వ్రతాన్ని స్త్రీలు ఆచరిస్తారు. ఈ రోజు మత్స్య జయంతి కూడా – శ్రీ మహావిష్ణువు మత్స్యావతారమెత్తి సోమకుణ్ణి వధించి, వేదాలను రక్షించిన రోజు. 'చైత్ర శుద్ధ పంచమి' లక్ష్మీదేవి భూలోకానికి వచ్చిన రోజు మరియు నాగులను కూడా ఈ రోజు పూజించాలి. అనంత, వాసుకి, తక్షక, కర్కోటక, శంఖ, కుళిక, పద్మ, మహాపద్మ అనే మహానాగులను పూజించి, పాలు, నెయ్యి, నివేదించాలి. అశ్వములను కూడా ఈ రోజు పూజించాలి. శ్రీ మహావిష్ణువు అవతారాలలో హయగ్రీవావతారం కూడా ఒకటి. ఈ రోజు శ్రీరామ రాజ్యోత్సవం అనగా రాముల వారికి పట్టాభిషేకము జరిగిన రోజు. శ్రీరామ పట్టాభిషేకము చేయించిన మంచిది. ఒకవేళ చేయలేకపోయినా, శ్రీరామాయణంలో రామపట్టాభిషేకము ఘట్టము పారాయణము చేయడం మంచిది. 'చైత్ర శుద్ధ నవమి' శ్రీరామనవమి శ్రీమహావిష్ణువు తన పూర్ణావతారము అయిన శ్రీరామునిగా అవతరించిన రోజు. ఈ రోజు ఊరూరా, వాడవాడలా శ్రీసీతారాముల కళ్యాణం చేస్తారు. నూతన సంవత్సరంలో సీతారాముల కళ్యాణం జరిగిన తరవుఆతే ప్రజలు తమ ఇంట వివాహాది శుభకార్యాలు తలపెడతారు. వాల్మీకి రామాయణం ప్రకారం జన్మించిన సంత్సరం విళంబినామ సంవత్సరం. 'చైత్ర శుద్ధ ఏకాదశి' వరూధిన్యేకాదశి, కామద ఏకాదశి అని అంటారు.

**- నెట్లట్ల సునీత**

ఆధ్యాత్మికం

# కుటుంబ నియమాలు కావాలి !

ప్రతి కుటుంబానికి కొన్ని నియమాలుండాలంటున్నారు నిపుణులు. వీటిని అందరూ పాటించేలా అలవాటు చేసుకొంటే.. పెద్దవాళ్ల మాత్రమే కాదు. పిల్లలకూ క్రమశిక్షణ అలవడుతుంది. కుటుంబ విలువలనూ నేర్చుకొని పాటించడం మొదలుపెడతారు.

కొన్ని కుటుంబాల్లో పెద్దవాళ్లు నిద్రలేచిన వెంటనే పక్క దుప్పట్లు మడతపెట్ట కుండానే పడకగది నుంచి బయట కొస్తారు. వారిని పిల్లలు అనుసరి స్తారు. ఆ తర్వాత వీటిని యధావిధిగా సర్దడానికి ఆ ఇంటి ఇల్లాలికి మరో పది నిమిషాలు కావాల్సి వస్తుంది. మరికొందరు ఉదయం నేర్చుకుంటారు. ఇది పలు అనారోగ్యాలకు దారి తీస్తుంది. అందుకే ప్రతి కుటుంబానికి కొన్ని నియమాలుండాలి. వాటిని అందరూ పాటించడానికి ప్రయతినస్తే చాలు.

**వీటిని :.....** నిద్ర లేచిన వెంటనే దుప్పట్లు మడిచి, బెడ్‌సర్దాలి. ఉదయాన్నే కాలకృత్యాలు తప్పనిసరి. పెద్దవాళ్లకు మర్యాద ఇవ్వాలి. గట్టిగా అరిచి మాట్లాడం, గొడవలు పెట్టుకోవడం వంటివి ఉండకూడదు. భోజనం అందరూ కలిసి చేయాలి. ఒకరికొకరు సాయం చేసుకోవాలి. బెడ్‌పై ఆహారాన్ని తీసుకోకూడదు. ఫోన్, లాప్‌టాప్ వంటివాటిని రాత్రి తొమ్మిది తర్వాత వినియోగించకూడదు. సమయంలోపు హోంవర్క్ పూర్తిచేయాలి. భోజనం చేసే సమయంలో గ్యాడ్జెట్స్‌కు దూరం సమయానికి నిద్రపోవడం అలవాటు చేసుకోవాలి. టివి



చూడటానికి నిర్దిష్ట సమయాన్ని కేటాయించుకోవాలి. పెద్దవాళ్లు చెప్పే ఆలోచన, సలహాలను చిన్నవాళ్లు వినాలి. పిల్లలకు తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించాలి. అందరూ తీసిన వస్తువు తీసిన చోట పెట్టాలి. వీలైనంతవరకు ఎవరి పనులు వాళ్లు సొంతంగా చేసుకోవడానికి ప్రయత్నించాలి. ఈ నియమాలను ముందు గదిలో ఛార్ట్‌గా తయారు చేసి అంటించండి. ఇంటిల్ల పాది వీటిని కఠినంగా కాకుండా అందరూ సమానంగా, ఇష్టంగా అము చేసేలా చూస్తే చాలు. మార్పు సాధ్యమే. ❑

# ముత్యాలు మెరుపు నిలిచేలా !



**కాలంతో పాటు ఫ్యాషన్లు మారడం సహజం. కానీ, ఎన్నేళ్లు గడిచినా వన్నె తరగని ట్రెండ్ ముత్యాలదే. మగువల మనసు దోచే వీటిని భద్రంగా ఉంచుకోవడ మెలానో చూద్దామా!**

- కొనేటప్పుడు నాణ్యమైన ముత్యాలను ఎలానూ ఎంచుకుంటారు. అప్పుడే వాటిని ఎలా భద్రపరచాలో దుకాణదారుల్ని అడిగి తెలుసుకోగలిగితే మేలు. ముత్యాల నగలు వాడకం అయ్యాక.. వాటిని కొన్నప్పుడు ఇచ్చే వెల్వెట్ బాక్సులోనే భద్రంగా పెట్టేస్తే సరి. అయితే వాటిని లోపల పెట్టే ముందు మెత్తటి పొడివస్త్రంతో తుడవాలి. దీనివల్ల తేమ, కనపించకుండా పేరుకున్న దుమ్ము వంటివి పోతాయి. తిరిగి వాటిని ఉపయోగించేప్పుడు కూడా సిల్క్ వస్త్రంతో ఓ సారి పాలిష్ చేయాలి. అప్పుడే అవి కాంతిమంతంగా కనిపిస్తాయి.
- మేకప్ ఇతర అలంకరణ పూర్తిగా అయ్యాకే ముత్యాల నగల్ని వేసుకోవాలి. లేదంటే పరిమళాలు, ముఖానికి రాసుకునే క్రీముల్లోని రసాయనాల ప్రభావం ముత్యాలపై పడుతుంది. దాంతో అవి వాటి సహజ మెరుపుని కోల్పోతాయి.
- అతివేడి ముత్యం తన సహజత్వాన్ని కోల్పోయేలా చేస్తుంది. వీటిని నీటితో శుభ్రం చేయాలనుకున్నప్పుడు క్లోరిన్ కలిపిన నీటిని ఉపయోగించొద్దు. పూర్తి ముత్యాల నగలు కాకుండా బంగారం, వెండి నగల డిజైన్లలో అమరి ఉన్న ముత్యాలను శుభ్రం చేసేప్పుడు అమోనియాతో తయారు చేసిన క్లీనర్‌లను ఉపయోగించొద్దు. ఇవి ముత్యాలకు మెరుపునే కాదు.. నాణ్యత కోల్పోయేలా చేస్తాయి. ❑

# టిడిపి రభస నడుమ సాగిన అసెంబ్లీ

## ప్రశ్నోత్తరాల సమయం రసవత్తరం

## చంద్రబాబువి నీచరాజకీయాలన్న మంత్రి జోగి రమేష్

## సభలో ఐదు బిల్లులకు ఆమోదం

## బోయ,వాల్మీకి కులాలను ఎస్టీలో చేర్చాలి, దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలంటూ తీర్మానం




**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో శుక్రవారం ఐదు బిల్లులను ఆమోదించారు. రెండు కీలక తీర్మానాలను చేసారు. క్రైస్తవులుగా మారిన దళితులను ఏస్టీలుగా గుర్తించాలని, బోయ/వాల్మీకి కులాలను బీసీల నుంచి ఏస్టీల జాబితాలో చేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ బిల్లులను ప్రవేశపెట్టిన సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున ఈ బిల్లు ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాలను తదుపరి చర్యలు నిమిత్తం కేంద్రానికి పంపించనున్నట్లు మంత్రి నాగార్జున వెల్లడించారు, ఐదు బిల్లులతో సహా రెండు అప్రాప్రియేషన్ బిల్లులను శాసనసభ ఆమోదించింది. సభలో మంత్రి మెరుగ నాగార్జున మాట్లాడుతూ విద్యాదీవెన, విద్యావసతి దీవెన పథకం పేద విద్యార్థులు చదువుకోవడానికి ఏర్పాటు చేసామన్నారు. పేద కుటుంబాల స్థితిగతుల ఆధారంగా ఫీజు రీయింబర్జ్‌మెంట్ ఇస్తున్నామన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలు ఉండే వాతావరణం కల్పించడానికే నాడు-నేడు మౌలిక వసతులను కల్పిస్తున్నామనా న్నరు. ఈ విషయంలో రాజీపడరాదని సీఎం జగన్‌చెప్పారన్నారు.. పాఠశాల విద్యార్ధులకు ఉపాధ్యాయులు వర్క్‌బుక్ యాక్టివిటీస్ నిర్వహిస్తున్నామన్నారు. వర్క్‌బుక్స్ ద్వారా పిల్లలకు బోధిస్తారు..గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని పూర్వ ప్రాథమిక విద్యాలయాలుగా సీఎం జగన్ ఆదేశాలకనుగుణంగా మార్పుచేసామన్నారు. అక్కడ ఆటపాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్చుకునే పిల్లలకు ఆంగ్లమాధ్యమం కీలకంగా బోధన చేస్తామన్నారు,వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీని గత ప్రభుత్వం అనారోగ్యశ్రీగా మార్చిందన్నారు.సీఎం జగన్ ఆదేశాలతో ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు.భారీ మార్పులను ఆశించి,దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు.అందుకే విద్య,వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నామన్నారు.అనుభవం, సమర్ధత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు.ముఖ్యమంత్రిగా జగన్ లక్ష్యాలను నిర్దేశిస్తారన్నారు.వాటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యజ్ఞంలా అధికారులు,మంత్రిత్వశాఖ పనిచేస్తోందన్నారు.వైద్య ఆరోగ్య శాఖలో ఆశించిన మార్పుల సాధనకు లక్ష్యాలు చేరుకోవడానికి కృషి చేస్తున్నామన్నారు.నాడు,నేడు కింద ఆస్పత్రుల అభివృద్ధికి.రూ.16000కోట్లుతో చేపట్టిన ఈ పనులన్ని వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలలకు గాను 5కళాశాలలు ఈ విద్యాసంవత్సరం నుంచే అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో విలేజీ క్లినిక్కులన్ని నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు,చంద్రబాబు గత ఎన్నికల్లో కుట్రలు 23మంది శాసనసభ్యులను తన వైపుకు తిప్పుకుని మంత్రి పదవులు ఇచ్చారన్నారు.ఇప్పుడు కుట్రలకు తెరతీసారన్నారు. ఆయన పార్టీ కాలగతిలో కలిసిపోతుందన్నారు. పశుసంవర్దక, మత్స్యశాఖా మంత్రి సిదిరి అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకార భరోసా ద్వారా మత్స్యకారులకు అండగా ఉన్నామన్నారు.వేట విరామ సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.మత్స్యకార భరోసా కింద ఒక్కొక్కరికి రూ.10వేలు అందిస్తామన్నారు. మత్స్యకారుల సమస్యలను టీడీపీ ప్రభుత్వ హాయంలో పట్టించుకోలేదన్నారు.ఆక్వారంగంలో ఏపీ ముందంజన ఉందన్నారు.దేవాదాయశాఖను చూస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ దేవాలయాల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.హిందుధర్మ ప్రచారం,పరిరక్షణకు చర్యలు తీసుకుంటుందన్నారు.రాష్ట్రంలో కొత్తగా 2900 దేవాలయాలు నిర్మిస్తామన్నారు.ఆలయాల్లో ఈ ఏడాది దూపదీప నైవేద్యాలకు నిధులు కేటాయిస్తున్నామన్నారు. రెవెన్యూ శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ పేదల కోసం భూములు కొనుగోలు చేసి మరి ఇళ్ళ స్థలాలను అందిస్తున్నారు. మొదటి విడుతలో 15లక్షలకుపైగా ఇళ్ళను జగనన్న కాలనీల్లో నిర్మాణం జరుగుతున్నాయన్నారు.ఈ కాలనీల్లో అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంటాయన్నారు.ప్రభుత్వ విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సొంతిల్లు ప్రతి ఒక్కరి కల అన్నారు. జగనన్న కాలనీల్లో ఆధునిక సౌకర్యాలు ఉంటాయన్నారు.గృహనిర్మాణశాఖ జోగి రమేష్ ప్రస్తావిస్తూ చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలకు పెట్టింది పేరన్నారు.శాసనమండలి సభ్యుల ఎన్నికల సందర్భంలో అదే ట్రిక్కు ప్రదర్శించాడన్నారు. టీడీపీ ఎన్ని కుట్ర రాజకీయాలు చేసినా అపజయాల పాలు కాక తప్పదన్నారు. సభలో ప్రజలకు జవాబుదారీలా టీడీపీ సభ్యులు వ్యవహరించడం లేదన్నారు. ఆయన జరిగిన ఎన్నికలు పార్టీ గుర్తులపై జరిగినవి కావన్నారు. ఒక సీటు మోసంతో గెలిచి పెద్ద బిల్డప్ ఇస్తున్నారన్నారు. శాసనసభలో ప్రశ్నో త్తరాల సమయంలో జీవో నెంబరు1పై వాయిదా తీర్మానం కోరుతూ టీడీపీ సభ్యులు ఆందోళన చేసారు.వారిని స్పీకరు మందలించిన ఆందోళన నిలపలేదు. చివరికి స్పీకరు రూలింగ్ తప్పి పోడియం ముందున్న రెడ్‌లైన్ దాటి సస్పెన్షన్‌కు గురయ్యారు.సభలో పలు అంశాలపై స్వల్పకాలిక చర్చలు జరిగాయి.సభలో కాగ్ నివేదికను అందించిన ఆర్దిక మంత్రి బుగ్గన పలు అంశాలకు బదులు తెలిపారు.సభలో తెలుగుదేశం శాసనసభ్యుల ప్రవర్తనావళిని ఆయన తప్పుపట్టారు, కుళ్లు, కుతంత్రాలతో టీడీపీ అధినేత, సభ్యులు వ్యవహరి స్తున్నారన్నారు.

## జగన్‌ను మోసగించిన వారు అతీగతి లేకుండా పోతారు: మంత్రి ఆర్కె రోజా



**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్న చరిష్మాతో ఎంఎల్ఏలుగా ఎన్నికై శాసనమండలి ఎన్నికల్లో మోసగించిన వారంతా అతిగతి లేకుండా పోతారని మంత్రి ఆర్‌కె రోజా తీవ్రవ్యాఖ్యలు చేసారు.చంద్రబాబు నాయుడు ఇప్పటికి సిగ్గు, ఎగ్గు లేకుండా ఇంకా వైస్రాయ్ రాజకీయాలను ఇప్పటికి చేస్తు న్నారన్నారు. చంద్రబాబును జనం తరిమి,తరిమి కొట్టాలని ప్రజలకు పిలుపు ఇస్తున్నా అన్నారు. ఎన్టీఆర్, కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంలుగా ఉన్నప్పుడు జగన్ ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు ఎమ్మెల్యేలను కొన్న వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరు ఎమ్మెల్యేలను చంద్రబాబు కొన్నారన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో రెండు ఎమ్మెల్యే సీట్లు కూడా రావన్నారు.క్రాస్ ఓటింగ్ వేసిన ఎమ్మెల్యేల భవిష్యత్తు ఏంటో త్వరలో తెలుస్తుంది. ఎమ్మెల్యే సీట్లు రాని వారు, ప్రజల మధ్యకు వెళ్లే ధైర్యంలేని వారు చంద్రబాబు ప్రలోబాలకు గురయ్యారన్నారు.చంద్రబాబు జగన్‌కు ఎంత నష్టం చేయాలని చూస్తే అంతగా నష్టపోతారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైనాట్ 175 మాటకు కట్టుబడి ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు.దమ్ముదైర్యం ఉంటే చంద్రబాబు 175 పోటీ చేయాలన్నారు.శాసనమండలికి శాసనసభనుంచి స్దానిక సంస్దలు, ఉపాధ్యాయ. పట్టభద్రుల నియోజకవర్గాల నుంచి 21 ఎంఎల్సీస్దానాలకు పోటీ జరిగిందన్నారు.వీటిలో 17స్దానాలు గెలిచి తమ పార్టీ తన సత్తా చాటుకుందన్నారు.కుట్ర రాజకీయాలు,కొందరు ప్రభుత్వ వ్యతిరేక శక్తులతో కలిసి రాజకీయం చేసి చంద్రబాబు పట్టభద్రుల నియోజకవర్గాలను గెలుచుకున్నాడన్నారు,కుట్రలు కుతం త్రాలతో చంద్రబాబు జనాన్ని నమ్మించలేదన్నారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబు నీచ రాజకీయాలను నమ్మి వెళ్లిన నలుగురికి రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు.జగన్ బలంతో మేము గెలిచామన్నారు.చంద్రబాబు నమ్మి నాడు వెళ్లిన 23 మంది పరిస్థితి ఏమైందో ఆలోచించుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో 175కు 175 స్థానాలు గెలుచుకుని తీరతామన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ బదలీ

**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టుదేవానంద్ మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు.ఆయన బదిలీకి రాష్ట్రపతి ద్రౌపదిముర్మ్ము ఆమోద ముద్ర వేయడంతో కేంద్ర న్యాయశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలిజీయం బట్టుదేవానంద్‌ను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేస్తూ ప్రభుత్వానికి సిఫారసు చేసింది.దాంతో బట్టుదేవానంద్ బదిలీ చేయడాన్ని నిరసిస్తూ హైకోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసనకు దిగి, ర్యాలీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రోద్బలంతోనే బదిలీలు జరిగాయని ఆరోపించారు. భోజన విరామ సమయంలో హైకోర్టు వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఏపీ అడ్వొకేట్స్ ఐక్యకార్యచరణ సమితిగా ఏర్పడి పలు తీర్మానాలుచేసారు.బట్టుదేవానంద్ బదిలీని పునఃసమీక్షాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ముకు, నాటి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, హైకోర్టు చీప జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు వినతి పత్రాలు ఇచ్చారు. ఇది జరిగి నాలుగు నెలలవుతున్న దశలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టుదేవానంద్ బదిలీపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము కోలిజియం సిఫార్సును ఆమోదించారు.దాంతో దేవానంద మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు.

# ముగిసిన ఎపి మండలి సమావేశాలు

**సచివాలయం, మార్చి24, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి 42వ సమావేశాల్లో 8వ రోజు శుక్రవారం ఉదయం 10 గంటలకు ఛైర్మన్ కొయ్యే మేషేను రాజు అధ్యక్షతన సభ ప్రారంభం కాగానే జీవో నెంబర్ 1 రద్దుపై చర్చ జరపాలని సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్టు ఛైర్మన్ ప్రకటించారు. మొదటగా రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి ఇటీవల తీసుకున్న చర్యలు వివరాలు, నిర్దిష్ట పదవులలో వెనుకబడిన తరగతులకు ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్ వివరాలు 2019 నుంచి వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ఖర్చు చేసిన మొత్తం 2014-2019 మధ్య వెనకబడిన తరగతుల సంక్షేమం కోసం వెచ్చించిన మొత్తం వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో కేటగిరీల వారిగా పన్నుల పంపిణీ, రెవెన్యూ లోటు, కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించిన నిధుల వివరాలు, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మంజూరైన నూనత ప్రాజెక్టులు, అభివృద్ధి పథకాల వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సమాధానం ఇచ్చారు. రాష్ట్రంలో అన్ని పంటలకు ప్రభుత్వం మార్కెట్ ఇంటరెవన్షన్ ద్వారా కనీస మద్ధతు ధర కల్పిస్తున్న విషయం వాస్తవమేనా? సుబాబుల్, ఇతర పంటలకు సంబంధించిన వివరాల కోసం సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సమాధానం ఇచ్చారు. ఆప్కాబ్, పీఏసీఎస్‌లు బలోపేతం చేయడం కోసం ప్రభుత్వ వాటా మూలధనాన్ని చేర్చడం, ఆర్బీకేలతో పీఏసీఎస్‌లను అనుసంధానించడం, మానవ వనరుల పాలసీని అమలు చేయడం, పీఏసీఎస్ ఖాతాలను కంప్యూటరీకరించడం, వ్యవసాయ మౌలిక నిధి ఉపయోగించుకోవడం, పెట్రోల్ అవుట్‌లెట్లను స్థాపించడం, వ్యవసాయ మౌలిక నిధి ఉపయోగించడం సిబ్బందికి శిక్షణ వంటి చర్యలు చేపట్టడం జరిగిందని మంత్రి సమాధానమిచ్చారు. ప్రభుత్వం గ్రూప్ ఏ నుంచి ఈ వరకు వెనుకబడిన తరగతుల జాబితాలో ఉన్న మొత్తం 139 కులాలు, కమ్యూనిటీలకు వర్తించే విధంగా 56 బీసీ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో బీసీ-ఏ కొరకు ఏర్పాటు చేసిన 18 కార్పొరేషన్లకు రూ.3799.18 కోట్లు, బీసీ-బీ కోసం ఏర్పాటు చేసిన 16 కార్పొరేషన్లకు రూ.3508.56 కోట్లు, బీసీ-డీ కోసం ఏర్పాటు చేసిన 20 కార్పొరేషన్లకు రూ.3965.99 కోట్లు, బీసీ-2 కోసం ఏర్పాటు చేసిన రెండు కార్పొరేషన్లకు రూ.996.93 కోట్లు మొత్తం రూ.12270.66 కేటాయింపులు చేసినట్లు మంత్రి వివరించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు సింగంపల్లి ఆశ్రమోన్నత విద్యార్థినులు



పాడేరులో జిల్లాస్థాయి ప్రతిభా పత్రాలను అందుకుంటున్న గిరిజన విద్యార్థినులు

**రాజవొమ్మంగి, మార్చి 24 ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్ర పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విద్యాశాఖ సంయుక్తంగా వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం 23 తేదీ గురువారం జరిగింది. ఈఎక్స్ పోలో రాజవొమ్మంగి మండలం సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థినులు ప్రతిభను చాటారు. 139 పాఠశాలలు నుండి వచ్చిన విద్యార్థులు 403 ప్రాజెక్టులను చేయగా, వాటిలో 10 ఉత్తమ ప్రాజెక్టులను ఎంపిక చేసారు. ఈపోటీలో ఎంపికకు జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ రామ్మూర్తి నాయుడు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలకు చెందిన వి.జాహ్నవి, జీవితలక్ష్మి లు ఇరువురు పనికి రాని వస్తువులు నుండి వినియోగపడే వస్తువులను తయారు చేసి ప్రాజెక్టును చూపించడంతో జిల్లాస్థాయిలో ప్రధమ స్థానాన్ని పొంది, ప్రతిభా పురస్కార పత్రాలను పాడేరు మండల విద్యాధికారిణి సిహెచ్.సరస్వతిదేవి నుండి ఇద్దరు విద్యార్థినులు అందుకోవడం జరిగిందని సింగంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుబ్రమణ్యేశ్వరి తెలిపారు. ఈనెల 28న విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఇద్ధరు విద్యార్థినులు వెళ్ళనున్నట్లు ఇ.యం.డిపి. జిల్లా మేనేజర్ దిలీప్‌కుమార్ తెలిపారని హెచ్ఎం సుబ్రమణ్యేశ్వరి అన్నారు. విద్యార్థినులకు చక్కటి తర్ఫీదుని ఉపాధ్యాయురాలు శాంతిపాప ఇచ్చారన్నారు. పనికి రాని వస్తువులను సేకరించి వాటినుండి గ్యాస్ బండ ట్రాలీ, బుక్‌స్టాండ్, డస్ట్ బిన్ కుండీలు, గ్లాస్ స్టాండ్, నేమ్ బోర్డులు ఇలా 14 రకాలను విద్యార్థి నులు తయారు చేసి ప్రదర్శించారని సుబ్రమణ్యేశ్వరి తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం సింగంపల్లి పాఠశాలలో విద్యార్థినులు, ఉపాధ్యాయురాలును ఉపాధ్యాయ బృందంఅభినందించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీబాయి,గౌతమి, స్రవంతి, సత్యవతి, ప్లారెన్స్‌మణి, నళిని, జాస్మిన్, రాజ్యలక్ష్మి, లక్ష్మి, వార్డెన్ వరలక్ష్మి, సిబ్బంది లక్ష్మి పాల్గొన్నారు.

## టిడిపి గెలుపు..వైఎస్సార్సీ పతనానికి నాంది

### అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు శివరామచంద్రరాజు



రాజవొమ్మంగిలో విజయోత్ససంబరాల్లో టిడిపి శ్రేణులు

**రాజవొమ్మంగి, మార్చి 24, ప్రభాతవార్త:** టిడిపి ఎమ్మెల్సీ గెలుపు వైసిపి పార్టీ పతనానికి నాంది అని అరకు పార్లమెంట్ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలో శుక్రవారం టిడిపి ఎమ్మెల్సీ విజయంపై మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు అధ్యక్షతన టిడిపి పార్టీ శ్రేణులు విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేసారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో శివరామచంద్రరాజు మాట్లాడుతూ వైసిపి పార్టీ గుర్తుతో నెగ్గి టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి పసుమర్తి అనురాధను గెలిపించారంటే సొంతపార్టీలో వ్యతిరేకత ఉందంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ గెలుపు ఖాయమని ధీమాను వ్యక్తం చేసారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు స్థానాల్లో టిడిపి అభ్యర్థులు గెలుపొందారని వెల్లడించారు. మేదావి అయిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం వైపు నడిపించగలరని అన్నారు. ప్రజలు జరుగుతున్న పరిణామాలను అర్ధం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్ధిరాజు, అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామ చంద్రరాజు,మండల టిడిపి ప్రధానకార్యదర్శి ముప్పన కేశవ్, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి, మాజీ సర్పంచ్ లోతా లక్ష్మణ రావు,మాకాడ బుల్లమ్మ, జెట్టి మధు, పెదిరెడ్ల సత్తిబాబు, మనువర్తి రామ కృష్ణ చౌదరి, నక్కా రాజు, షేక్ బాజీ, ముప్పన సావిత్రి, కోటిలింగ వీర బాబు, మరిచెట్ల రామలక్ష్మి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నిరాదరణకు గురైన ఆలయాల అభివృద్ధికి చర్యలు: అంజూరు

**శ్రీకాళహస్తి,మార్చి 24ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో వెలసి నిరాదరణకు గురైన ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న కాలభైరవ ఆలయం,చక్రేశ్వరస్వామి ఆలయం, చల్లేశ్వరస్వామి, వీరభద్ర స్వామి ఆలయ బాలాలయ స్థాపనకు పరిశీలన చేసిన ఆయన మీడియాతో మాట్లాడుతూ అనుబంధ ఆలయాల్లో బాలాలయ స్థాపన చేసి జీర్ణోద్ధారణ ఆధునిక పనులు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు.

**ఆలయాల పరిశీలన:** ఈ మేరకు ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్స్ మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన 17 అనుబంధ ఆలయాలకు మహాకుంభాభిషేకం చేసి పూర్వ వైభవం తీసుకురావటానికి కృషి చేస్తున్నట్లు వివరించారు.ఈ దివ్యక్షేత్రంలో పురాణ ప్రసిద్ది చెందిన ఆలయాలను వారు పరిశీలించారు. మహాశివరాత్రి ముందు మూడు ఆలయాలకు కుంభాభిషేకం నిర్వహించగా తాజాగా మరో నాలుగు అనుబంధ ఆలయాలకు మహా కుంభాషేకం నిర్వహించుటకు చేపట్టాల్సిన పనులను పరిశీలించారు. ఇప్పటికే చల్లేశ్వరస్వామి ఆలయానికి 19లక్షలు వెచ్చించి ఆధునీకరణ పనులు చేపట్టి గర్భాలయ పనులు చేయాల్సి ఉండగా బాలాలయ స్థాపన చేయటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ముత్యాలమ్మగుడివీధిలోని చక్రేశ్వరస్వామి ఆలయాన్ని పరిశీలించామన్నారు.ఈ ఆలయంలో రూ.19లక్షలతో ఆర్చి నిర్మాణం ఫ్లోరింగ్ పనులను చేపట్టినట్లు తెలిపారు.ఈ పనులతో ఆలయ రూపు రేఖలు గణనీయంగా మారిపోతాయన్నారు. దాంతో ఆలయం ఎంతో ఆకర్షణీయంగా మారిందన్నారు. అలాగే శ్రీకాళహస్తి దేవస్థానం బిక్షాల గాలిగోపురం సమీపంలో వీర భద్ర స్వామి ఆలయ పనులు చేపట్టామని గర్భాలయానికి బాలాలయ పనులు చేపట్టామని వివరించారు. ఇక్కడ ఎక్కడా లేని విధంగా వీరభద్రస్వామి సతీ సమేతంగా ఉండటంతో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుం దన్నారు.దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన ఆలయాన్ని ఆధునీకరించి మహా కుంభాభిషేకానికి సిద్దం చేసామన్నారు. త్వరలో బాలాలయ స్థాపన కార్యక్ర మాలకు మూహూర్తం ఖరారు చేయనున్నట్లు ఛైర్మెన్ వివరిం చారు.ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఇంజనీరింగ్‌శాఖకు చెందిన డిఇఇ శ్రీనివాసులురెడ్డి, రాజా, పవన్‌కల్యాణ్,సూర్యప్రసాద్, బాలాజి,సుదర్శనం రెడ్డి పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న ఆలయ ఛైర్మెన్ అంజూరు తారకశ్రీనివాసులు

## సిఎంను కలుసుకున్న నూతనంగా ఎన్నికైన ఆరుగురు ఎంఎల్‌సీలు



**విజయవాడ,మార్చి24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాసంక్షేమమే మన బాధ్యత,ఆ మేరకు ముందడుగులు వేయాలని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.ప్రజలు మనపై నమ్మకం పెట్టుకున్నారు, అందుకు అనుగుణంగా మీరు పనిచేయందన్నారు.వైకాంగ్రెస్ తరపున శాసనసభ నుంచి ఎంఎల్‌సీలుగా ఎన్నికయిన ఆరుగురు సూర్యనారాయణరాజు, పోతుల సునీత, మర్రి రాజశేఖర్, ఏసురత్నం,బొమ్మి ఇశ్రాయిల్,జయమంగళ వెంకట రమణ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని అసెంబ్లీలోని ఆయన ఛాంబర్‌లో శుక్రవారం సాయంత్రం కలుసుకున్నారు.తమపై ఎంతో విశ్వాసంతో శాసనమండలికి ఎంపిక కావడానికి సహకరించినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా వారిని సీఎం జగన్ వారిని అభినందించారు.శాసనమండలి సభ్యులపైన ఎంతో బాధ్యత ఉందన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను సరిగ్గా అమలు అయ్యే దిశలో వ్యవహరించాలన్నారు.ఇంటింటికి సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయా? అనే అంశంపై కీలకంగా దృష్టిపెట్టి అర్హత వున్న లబ్దిదారులకు సంక్షేమం అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎంను కలిసిన ఎంఎల్‌సీలతో పాటు మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు,ఉషాచరణ్,తానేటి వనిత, ఎంఎల్ఏ దూలం నాగేశ్వరరావు ఉన్నారు.అంతకు ముందు నాయీ బ్రహ్మణ కార్పోరేషన్ ఛైర్మన్ సిద్దవటం యానాదయ్య, డైరెక్టర్లు,నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గుంటుపల్లి రామదాసులు సీఎం జగన్‌ను కలుసుకున్నారు. ట్రస్టు బోర్డుల్లో నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించినందుకు, కేశఖండన వృత్తికారులకు నెలకు రూ.20వేలు ఆదాయాన్ని వర్తింపచేసినందుకు సీఎం జగన్ వారు ధన్యవాదాలు తెలిపారు.

**జాతీయ భద్రత,మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై జరిగిన సదస్సులో సీఎం జగన్** బెంగుళూరు కేంద్రంగా కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా హాజరైన జాతీయ భద్రత,మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై జరిగిన సదస్సులో సీఎం వైఎస్ జగన్ ఏపీ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున తాను వ్యక్తిగత సదస్సుకు హాజరు కాలేక పోయినట్లు సీఎం జగన్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు వివరించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలను అరికట్టేందుకు అత్యంత కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ విషయంలో తమ రాష్ట్రం కేంద్ర ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

## 2047నాటికి ప్రపంచంలోనే టెక్నాలజీలో భారత్ సూపర్ పవర్

### చెన్నై ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి

**తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:** తల్లిదండ్రులు పిల్లల నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించాలని, పిల్లల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలని చెన్నై ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి తల్లిదండ్రులకు సూచించారు .2047నాటికి ప్రపంచంలోనే భారతదేశం టెక్నాలజీ పరంగా సూపర్ పవర్‌గా అవతరిస్తుందని చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు.శుక్రవారం సాయంత్రం తిరుమలలో టిటిడి ఆధ్వర్యంలోని ఎస్వీఉన్నతపాఠశాల 51వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్టఅతిధిగా ప్రొఫెసర్ కామకోటి, ముఖ్యఅతిధిగా టిటిడిజెఇఒ సదాభార్గవి హాజరై ఎస్వీ ఉన్నతపాఠశాలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి విద్యాప్రమాణాలతో అత్యుత్తమ విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామి హృదయానికి దగ్గరగా ఉన్న తిరుమల ఎస్వీ ఉన్నతపాఠశాల ఒక విద్యార్థి, ఒక ఉపాధ్యాయుడుతో ప్రారంభమై ప్రస్తుతం 25మంది ఉపాధ్యాయులు, 675మంది విద్యార్థులతో అలరారుతోందన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఎస్వీ ఉన్నతపాఠశాలను సింఘానియా ఎడ్యుకేషన్ ట్రస్ట్ సహకారంతో రాష్ట్రంలోనేగాక దేశంలోనే అత్యున్నతమైన విద్యా సంస్థల్లో ఒకటిగా తీర్చిదిద్దు తున్నట్లు వివరించారు. అనంతరం పలు సాంస్కృతిక, నృత్యకార్యక్రమాలు అతిథులను అలరించాయి. ఈ కార్యక్రమంలో రేమండ్స్ ఉపాధ్యక్షుడు సంజీవిసారిన్, సింఘానియా ఎడ్యుకేషనల్ ఇన్సి ట్యూషన్ డైరెక్టర్ రేవతి శ్రీనివాసన్, విద్యార్థులు పాల్గొన్నారు.



## వెంకన్న ఆలయంలో ఏప్రిల్‌లో ఆ మూడురోజులు విశేషం!



### గృహస్థభక్తులకు వసంతోత్సవ టిక్కెట్లు 27న విడుదల

**తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:** వసంతరుతువులో ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి మూడురోజులు వేసవి నుంచి ఉపశమనం కల్పించేందుకు జరిపించే వసంతోత్సవాలు రానున్న ఏప్రిల్‌లో మూడు రోజులు నిర్వహిస్తారు. ఆ మూడురోజులు ఆలయానికి పడమరవైపు ఉన్న వసంతమండపంలో జరగనున్న ఈ ఉత్సవాలకు సంబంధించి ఏప్రిల్ 3,4,5 తేదీల్లో మూడురోజులు ప్రతిరోజూ మధ్యా హ్నం 2గంటల నుంచి 4గంటల వరకు మలయప్ప ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఈ సేవలో పాల్గొనే భక్తులకు ఈనెల 27వతేదీ ఉదయం 10గంటలకు పరిమితంగానే టిక్కెట్లు విడుదల చేస్తున్నారు. భక్తులు "తిరుపతిబాలాజీ.ఎపి.జివోవి,ఇన్" వెబ్‌సైట్ ద్వారా బుక్ చేసుకోవాలి.

**-ఏప్రిల్ 3నుంచి వసంతోత్సవాలు:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమలేశునికి వైఖానస ఆగమోక్తంగా 'వసంతోత్సవాలు' ఏటా నిర్వహిస్తారు. ఈ ఏడాది రానున్న ఏప్రిల్3వతేదీ సోమవారం నుంచి 5వతేదీ బుధవారం వరకు మూడురోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ద పౌర్ణమికి ముగిసేలాగా ఆలయానికి పశ్చిమాన ఉన్న వసంతమండపంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. 3వతేదీ ఉదయం 7గంటలకు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి నాలుగు మాఢవీధులలో ఊరేగుతూ వసంతమండపానికి చేరుకుంటారు. ఇక్కడ వసంతోత్సవ నివేదనలు పూర్తయిన తరువాత తిరిగి ఉత్సవమూర్తులు ఆలయానికి చేరుకుంటారు. రెండవరోజు ఏప్రిల్ 4వతేదీ ఉభయదేవేరులతోకలసి స్వామివారు ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాఢవీధులలో ఊరేగుతారు. అనంతరంవసంతమండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 5వతేదీ శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామితో బాటు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణీ సమేత కృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగిసాయంత్రం ఆలయానికి చేరుకుంటారు. ఈ మూడురోజులు ప్రతిరోజూ మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు పాలు,తేనె, పెరుగు, చందనం, పసుపు, కొబ్బరిజలంతో స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 6గంటల నుంచి 6.30గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వసంతోత్సవంలో వసంతమండపాన్ని సహజసిద్ధ ప్రకృతివనంగా తీర్చిదిద్దడంతోబాటు సుగంధపుష్పాలు, పండ్లు నివేదిస్తారు. ఈ ఉత్సవాలు సందర్భంగాఆలయంలో 4వతేదీ మంగళవారం అష్టదళపాద పద్మారాధన, 3వతేదీ నుంచి 5వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.

## వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్ లగేజీ కేంద్రంలో కాంట్రాక్టు కార్మికుడే నిందితుడు

**తిరుమల,మార్చి 24ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల కొండపై కొందరు కాంట్రాక్టు కార్మికులు గంజాయిబ్యాచ్‌కు కీలకంగా వ్యవహరిస్తున్నారనే విషయం గుప్పుమంది. ఇప్పటికే గంజాయి తిరుమల కొండపై దొరుకుతుందనే ఆరోపణలకు తావిచ్చేలా తాజాగా శుక్రవారం మధ్యాహ్నం తిరుమలలో పవిత్రమైన వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లోని లగేజీకేంద్రంలో పనిచేసే సులభ కార్మికుడి వద్ద గంజాయి ప్యాకెట్ దొరకడంతో సంచలనంగా మారింది. ఈ విషయం గుర్తించిన టిటిడి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ విజిలెన్స్ అధికారులు కార్మికుడిని పట్టుకున్నారు. అతని వద్ద నుంచి సుమారుగా 100గ్రాముల పైగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తిరుపతికి చెందిన గంగాధరం తిరుమలలో సులభ కార్మికుడుగా పనిచేస్తున్నాడు. ఇతను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లో లగేజీ కేంద్రంలో భక్తుల లగేజీలు తీసుకుని డిపాజిట్ చేస్తుంటాడు. శుక్రవారం మధ్యాహ్నం విధుల్లో ఉన్న అతనువాలకంపై అనుమానం రావడంతో విజిలెన్స్ సిబ్బంది తనిఖీచేశారు. ఏకంగా గంజాయిని కాలికి ఓ కవర్లో చుట్టుకున్నాడు. ఫ్యాంట్‌ను పైకిలాగడంతో ప్యాకెట్ గమనించారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకుని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అయితే తిరుపతి అలిపిరి తనిఖీకేంద్రంలో తప్పించుకుని దీన్ని ఎలా కొండకు తీసుకురాగలిగాడనేది ఆశ్చర్యం.



## 'ఏజెంట్' నుంచి 'ఏందే..ఏందే' పాట

యంగ్ అండ్ డైనమిక్ హీరోఅఖిల్ అక్కినేని, స్టైలిష్ మేకర్ సురేందర్‌రెడ్డి క్రేజీ కాంబినేషన్ పాన్‌ఇండియా ప్రాజెక్టు 'ఏజెంట్'.. ఈ వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్స్‌లో ఒకటిగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. భారీస్థాయిలో రూపొందుతున్న ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. హిప్ హాఫ్ తమిళ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో ఫస్ట్ సింగిల్ మళ్లీ మళ్లీ పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచింది.. శుక్రవారం ఈచిత్రం నుంచి 'ఏందే ..ఏందే' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాట లవ్లీగా రొమాంటిక్‌గా ఉంది.. ఆస్కార్ విజేత చంద్రబోస్ ఈపాటను రాశారు.. తెలంగాణ నుడికారం ఉట్టిపడేట్టు రాసిన పదాలు అద్భుతమైన సొగసును తీసుకొచ్చాయి.. అఖిల్ ఈ పాటలోన కూల్ అండ్ స్టైలిష్‌గా కన్పిం చారు. అఖిల్ , సాక్షివైద్య కెమిస్ట్రీ చాలా ఎట్రాక్టివ్‌గా ఉంది..అందమైన విదేశీ లొకేషన్స్‌లో రూపొంది చాలా వండర్‌గాఉంది.. ఈచిత్రం మమ్ముట్టి కీలకపాత్రలోకన్పించనున్నారు.. ఏకె ఎంటర్‌టైన్ మెంట్స్, సురేందర్2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. అజయ్ సుంకర, దీపారెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## నందమూరి కళ్యాణ్‌రామ్‌కు ఉత్తమ నటుడిగా ఉగాది పురస్కారం

మహాపురుషుడు ఎన్టీఆర్ తెలుగువారి ఆరాధ్య దైవం ..తాతగారిలాంటి వారితో నన్ను పోల్చవద్దు..ఆయన స్థాయిని నేను చేరుకోలేను..అని ఎన్టీఆర్ మనుమడు, నందమూరి హరికృష్ణ కుమారుడు నటుడు నందమూరి కళ్యాణ్‌రామ్ అన్నారు.. శ్రీకళాసుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో25వ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం చెన్నై మ్యూజిక్ అకాడమీలో ఘనంగా నిర్వహించారు.. కళ్యాణ్‌రామ్, హాస్యనటుడు ఆలీ, డివివి దానయ్య, తదితరులు పాల్గొన్నారు.. సంస్థ వ్యవస్థాపకుడు బేతిరెడ్డి శ్రీనివాస్ స్వాగతం పలికారు.. ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్



నరసింహన్ పాల్గొన్నారు.. విశిష్ట అతితులుగా ప్రముఖ గాయని పి.సుశీల, నిర్మాత మైత్రి రవి శంకర్, వ్యాపారవేత్త ముప్పా పద్మయ్య తదితరులు పాల్గొన్నారు. తొలుత బాపుబొమ్మ పురస్కారాన్ని నటీమణి ఈశ్వరీరావు, బాపూరమణల పురస్కారాన్ని సినీ దర్శకుడు హన రాఘవపూడి, మహిళా రత్న పురస్కారాన్ని వైద్యరంగానికి చెందిన స్వర్ణలత, నృత్యకారిణి మేనకా పిపి బోరా అందుకున్నారు... ఉత్తమ నటుడి అవార్డును బింబిసార చిత్రానికిగానూ నటుడు నందమూరి కళ్యాణ్‌రామ్ అందుకున్నారు.. ఉత్తమ నటి అవార్డును నటీమణి సమంత తరపున ఆమె బంధువులు అందుకున్నారు. ఉత్తమచిత్ర అవార్డును బింబిసార ప్రతినిధులు అందుకున్నారు. లతా మంగేష్కర్ పురస్కారాన్ని శ్రీలేఖ, విఎస్ఆర్ స్వామి పురస్కారాన్నా సినిమాటోగ్రాఫర్ వంశీ పచ్చిపులుసు స్వీకరించారు. ప్రముఖ వ్యాపారవేత్త వల్లేపల్లి శశికాంత్, సుభాష్‌చంద్రబోస్ విశిష్ట అవార్డులు, ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్ ప్రధాన నిర్వాహకులు రమేష్ జీవిత సాఫల్యపురస్కారాన్ని అందుకున్నారు..

## 'ఏందిరా ఈ పంచాయతీ'



సహజతాన్విఇకి దగ్గరగా ఉండే సినిమాలు. రా అండ్‌రస్టిక్ కంటెంట్‌తో వచ్చే సినిమాలకు ఇపుడు ఫుల్ డిమాండ్ ఉంది.. ప్రస్తుతం మేకర్లంతా కూడ తమత మూలాల్లోకి వెళ్లి కథలు రాసుకుంటున్నారు. గ్రామీణ వాతావరణాన్ని తెరపైచూపించేందుకు ఎక్కువగా ఇష్టపడుతున్నారు.. ఆడియెన్స్ సైతం అలాంటి సినిమాలను ఆదరిస్తున్నారు. కమర్షియల్‌గా విజయాన్ని కూడ అందిస్తున్నారు.. ఈ క్రమంలోనే 'ఏందిరా ఈ పంచాయతీ' అనే సినిమా రాబోతోంది.. ప్రభాత్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రదీప్ కుమార్.ఎం నిర్మిస్తున్నారు. ఈ మూవీతో గంగాధర్.టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రంతో భరత్, విషికా లక్ష్మణ్‌లు హీరోహీరోయిన్లుగా ఎంట్రీ ఇవ్వబోతున్నారు. తాజాగా ఈమూవీ టైటిల్ లోగో పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ టైటిల్ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. ఊరి వాతావరణం, అందులో ఉండే గొడవలు, రకరకాల మనుషుల గురించి ప్రతీకంగా చూపించినట్టు అన్పిస్తోంది.. కత్తెర, కోడి, బోరింగ్, తాటి చెట్లు, మనుషులు పరిగెత్తటం , వంటివి టైటిల్ పోస్టర్‌లో కన్పిస్తున్నాయి. అంటే ఒక ఊళ్లో ఉండే సహజమైన వాతావరణాన్ని తెరపై ఆవిష్కరించబోతున్నట్టు తెలుస్తోంది.. కాశీ విశ్వనాథ్, తోటపల్లి మధు, రవి వర్మ, ప్రేమ్‌సాగర్, సమీర్,విజయ్, చిత్తూరు కుర్రాడు తేజ తదితరులు నటిస్తున్నారు.

# ఏ జీవిగా జన్మించినా నవ్వించే వరమివ్వమని దేవుణ్ణి కోరుకుంటా

2023 నూతన తెలుగు సంవత్సరం శోభకృత్ ఉగాది సందర్భంగా ఫిలిం నగర్ కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు... ఎఫ్ఎన్‌సిసి స్థాపించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హాస్యబ్రహ్మ బ్రహ్మానందను ఘనంగా సత్కరించారు.. తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముఖ్య

### 'హాస్యబ్రహ్మ' బ్రహ్మానందం

అతిథులుగా పాల్గొన్నారు.. తొలుత ఎఫ్ఎన్‌సిసి అధ్యక్షుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు, సెక్రటరీ ముళ్లపూడి మోహన్,కమిటీ సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేశారు.. ఈసందర్భంగా బ్రహ్మానందను శాలువా,గజమాలతో సత్కరించారు.. ఈసందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ, ఇవాళ జరిగిన సన్మానంతో హృదయం మొత్తం సంతోషంతో నిండిపోతే... నోరు మూగబోతుంది.. అనే సామెత గుర్తుకొస్తుందన్నారు .ఒక కళాకారుడు రంగస్థలంపై ఎపుడూ అబద్ధాలు చెప్పకూడదని, అంతకు మించిన దుర్మార్గం ఇంకోటి ఉండదన్నారు. నాకు జరిగిన సన్మానం జీవితంలో మర్చిపోలేనిదని అన్నారు. ఈ వేదిక నుంచి మనస్ఫూర్తిగా చెబుతున్నానని అన్నారు. ఇంత భారీగా ఈ కార్యక్రమం ఉంటుందని అస్సలు అనుకోలేదన్నారు. మన పండగలు పూర్వాపరాలు, హిందువుల సంస్కృతుల గొప్పతనాన్ని తెలియజేస్తూ కళాకారులు చేసిన నృత్యప్రదర్శన అద్భుతంగా ఉందన్నారు.. ఇన్ని కోట్ల మందిని నవ్వించటం నేను పూర్వజన్మలో చేసుకున్న సుకృతం అన్నారు. అందరూ మోక్షం కోరుకుంటారని, అంటే జన్మరాహిత్యం, మరో జన్మ ఉండకూడదు అని. కానీ నేను దేవుడ్ని మోక్షం వద్దు. మళ్లీ మళ్లీ జన్మించాలని, ఆ జన్మల్లో నేను ఏ



జీవిగా పుట్టినా సరే నా తోటి జీవులను న్వించే వరం ప్రసాదించమని కోరుకుంటాను అన్నారు. ఉత్తేజ్ రాసిన సన్మానపత్రం చాలా గంభీరంగా ఉందన్నారు. నా హృదయాన్ని తాకిందన్నారు. ఇంతమంది మహామహుల మధ్య గడిపిన ఈ క్షణాలు నాకు ఎప్పటికీ మర్చిపోలేని తీపిగుర్తు అన్నారు.. నాకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అని పేర్కొన్నారు. మంత్రి తలసాని మాట్లాడుతూ, గిన్నిస్ బుక్ రికార్డు సాధించి కోట్లాది ప్రేక్షకుల హృదయాల్లో బ్రహ్మానందంగారు స్థానం సంపాదించుకున్నారని అన్నారు.. బ్రహ్మానందంగారు మన తెలుగు చిత్ర పరిశ్రమకు చెందినవారు కావటం మనందరికీ గర్వకారణం అన్నారు.. త్రివిక్రమ్ మాట్లాడుతూ, మనకు భౌతికంగా కన్పించే బ్రహ్మానందంవేరు, మానసికంగా శిఖరాగ్రానికి చేరిన బ్రహ్మానందం వేరని అన్నారు. ఆయన చాలా లోతైన వ్యక్తి అన్నారు.. ఎంతో విజ్ఞానం ఉన్న ఉత్తములు అన్నారు.. మానసికంగా ఆయన స్థాయి నుంచి ఎన్నో మెట్లు దిగి ఈ కమెడియన్ పాత్రను పోషిస్తున్నారని అన్నారు. తుమ్మల రంగారావు, ముళ్లపూడి మోహన్, పి.రాజశేఖరరెడ్డి, కాజా సూర్యనారాయణ, వివిఎస్ఎస్ పెద్దిరాజు, తమ్మారెడ్డి భరద్వాజ, మురళీమోహన్ రావు, శైలజ జుజాల, బాలరాజ్, ఎ.గోపాల్‌రావు, ఏడిద రాజా, వడ్లపట్ల మోహన్,సామ ఇంద్రపాల్‌రెడ్డి, సిహెచ్ వరప్రసాదరావు, సురేష్ కొండేటి, వైవిఎస్ చౌదరి, వేణురాజు, చాముండేశ్వరీనాథ్, ప్రణీత్ గ్రూప్ చైర్మన్ నరేంద్ర, రాహుల్ సిప్లిగంజ్, నటుడు కృష్ణుడు, హైపర్ ఆది, శివారెడ్డి, డాక్టర్ కెవిఆర్ , ఫిలిం ఛాంబర్ ప్రెసిడెంట్ బసిరెడ్డి, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, నటి రాగిణి, వందేమాతరం శ్రీనివాస్, ఎఫ్ఎన్‌సిసి పర్చేజ్ కమిటీ చైర్మన్ శివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



న్యూ ఈవెంట్‌లుక్: తాజాగా హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కార్యక్రమంలో సౌత్‌స్టార్ భామ హనీ రోస్

**రవితేజ తాజా చిత్రం 'రావణాసుర'.. సుధీర్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా, రవితేజ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 7న సమ్మర్ కానుకగా రాబోతోంది. ఈసందర్భంగా కథ, డైలాగులు అందించిన రచయిత శ్రీకాంత్ విస్సా మీడియాతో మాట్లాడారు..**



## అదే అంతిమ లక్ష్యం

**ఎక్కువగా రవితేజ సినిమాలకే పనిచేస్తుంటారు.. ఆ కిటుకు ఏంటి?**

కిటుకు లేదండి.. మా వేవ్ లెంగ్త్ మ్యాచ్ అవుతుందని అనుకుంటా.. నేను చెప్పే కథ ఆయనకునచ్చుతుంది.. ఇక టైగర్ నాగేశ్వరరావు విషయానికొస్తే..రవితేజగారు ప్రాజెక్టులోకి రాకముందే దర్శకుడు వంశీతో కలిసి ఈ ప్రాజెక్టుకు పనిచేస్తున్నాను.. దానికి నేను మాటల రచయితను.. అంతకు ముందు ఖిలాడి చిత్రంతో రవితేజగారితో కలిసిపనిచేశాను.

**ఇప్పటికే చాలా సినిమాలు రాశారు.. మీ బలం ఏంటి? మీ జర్నీ గురించి ?**

నాకు సినిమాపై మొదటి నుంచి ఇష్టం ఉండేది.. రైటింగ్ అంటే ప్యాషన్ .సినిమాలకు రాకముందే నేను రాసిన రెండు నవలలు పబ్లిష్ అయ్యాయి... ఇంజనీరింగ్ పూర్తిచేసిన తర్వాత కొన్నాళ్లు ఉద్యోగం కోసం బెంగళూరు వెళ్లాను.. తర్వాత సినిమాల్లో పనిచేయాలని హైదరాబాద్‌కు వచ్చాను.. మొదట కొండా కృష్ణంరాజు గారికి ఒక కథ చెప్పాను.. ఆయనకు నచ్చింది. ఆయన చైతన్య దంతులూరి గారికి విన్పించారు.. ఆయనికీ నచ్చింది.. ముందు ఆయన రాసుకున్న కథకి డైలాగులు రాయమన్నారు. అలా బసంతి మూవీకి రాశాను.. అక్కడి నుంచి ప్రయాణం మొదలైంది..

**రావణాసుర జోనర్ ఏంటి? ఎలాంటి కథ?**

రావణాసుర థ్రిల్లర్ మూవీ.. రవితేజగారిసినిమాలో ఉండే ఎంటర్‌టైన్‌మెంట్, ఎనర్జీ,. సాంగ్స్, ఫన్, అన్నిఎలిమెంట్స్ ఉంటూనే మరో డిఫరెంట్ ఎలిమెంట్ ఉంటుంది.

**రావణాసురుడు కొందరు దృష్టిలో హీరో..ఇందులో రవితేజ నెగిటివ్ షేడ్ ఉన్న హీరో అనుకోవచ్చా?**

రావణాసురుడు కొన్ని మంచి లక్షణాలు ఉన్నాయి... అతను తపసున చేశాడు.. వీణ విద్వాంసుడు.. చెల్లెలు అంటే చాలా ఇష్టం.. తన రాజ్య ప్రజలను బాగాచూసుకున్నాడు.. కాంచన లంకను కట్టాడు.

**రవితేజ రచయితకి ఇచ్చే సలహాలు ఎలా ఉంటాయి? ఎలా హెల్ప్ అవుతాయి?**

రావణాసుర కథ ఐడియా రవితేజగారితో డిస్కస్ చేస్తున్నపుడే వచ్చింది. ఆయన ఇచ్చిన ఇన్‌పుట్స్ వలనే ఫారియా, రవితేజ గారి మధ్య వచ్చే సీన్స్ ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చాయి..

**దర్శకత్వం చేయాలని ఉందా?**

దర్శకత్వం చేయాలని ఉంది. అదే అంతిమ లక్ష్యం కదా... కానీ అపుడే కాదు..రచయితగా చాలా కమిట్‌మెంట్స్ ఉన్నాయి.. ప్రస్తుతం రచనపై దృష్టిపెట్టాను.

**మీ కొత్త ప్రాజెక్టులు?**

కళ్యాణ్‌రామ్‌గారి 'డెవిల్' విడుదలకు రెడీ అయ్యింది.. టైగర్ నాగేశ్వరరావు కి మాటలు రాశాను.. పుష్ప2 కోసం వర్క్‌చేస్తున్నా.. ఇంకొన్ని సినిమాలు చర్చల్లో ఉన్నాయి.

## డాక్టర్ నరేష్, పవిత్ర లోకేష్ 'మళ్లీ పెళ్లి'



నవరసరాయ డాక్టర్ నరేష్ వికె పరిశ్రమలో 50 గోల్డెన్ ఇయర్స్‌ను పూర్తిచేసుకున్న సందర్భంగా తాజాగా గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును అనౌన్స్ చేశారు. ఈచిత్రంలో నరేష్‌కు జోడీగా పవిత్రా లోకేష్ నటిస్తున్నారు. మెగా మేకర్ ఎంఎస్ రాజు ఈచిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు.. నరేష్ స్వయంగా నిర్మిస్తున్నారు. తెలుగు, కన్నడ, భాషల్లో రూపొందుతున్న ఈచిత్రంలో లెజండరీ ప్రొడక్షన్ బ్యానర్ విజయ కృష్ణ మూవీస్‌ను నరేష్ పున:ప్రారంభించారు.. ఈచిత్రం టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌ను విడుదలచేశారు.. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రానికి మళ్లీ పెళ్లి అనే టైటిల్‌ను ఖరారుచేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఓ అందమైన ఇంటిముందు పవిత్ర లోకేష్ ముగ్గు వేస్తుండగా, సాంప్రదాయ దుస్తుల్లో నరేష్ ఆ ముగ్గు వేయటానికి అనందంగా చూస్తూ కన్పిస్తున్నారు.. ఈ పోస్టర్ చాలా ఆసక్తికరంగా ఉంది.. సినిమా పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని తెలుస్తోంది.. నరేష్,పవిత్ర అందమైన కెమిస్ట్రీని ప్రజెంట్ చేస్తూ విడుదల చేసిన గ్లింప్స్‌కు మంచి స్పందన వస్తోంది.. సీనియర్ నటి జయసుధ, శరత్‌బాబు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నారు.. ఈ వేసవిలో సినిమాను విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు ప్రకటించారు.

## 'యమ డ్రామా' టైటిల్ ఆవిష్కరణ



యముడి పాత్రను సెంటరన ఆఫ్ అట్రా క్షన్‌గా చేసుకుని సోసియో ఫాంటసీ కథాంశంతో వచ్చిన చిత్రాలన్నీ ప్రేక్షకుల ఆదరణ పొందాయి.. ఆ కోవలో అన్ని వయస్సుల వారిని ఆకట్టుకునేలా యమ డ్రామ చిత్రాన్ని మలిచిన యూనిట్‌కు అభి నందనలు తెలియజేస్తున్నానని ప్రముఖ నటి విజయశాంతి అన్నారు.. ఫిల్మీ మెజీషియన్స్ పతాకంపై యువచంద్ర, శివకుమార్, కౌటిల్య , సుదర్శన్ రెడ్డి హీరోలుగా, ప్రియాంక శర్మ, నేహాదేశ్ పాండే, హామీద హీరోయిన్లుగా నటిస్తున్నారు. టి.హర్షచౌదరి దర్శకత్వం వహిస్తున్నారు.. తోటకూర శివరామకృష్ణారావు నిర్మించిన ఈసినిమా విడుదలకు సన్నద్ధమవుతోంది.. ఈచిత్రం టైటిల్ లోగోను హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సినీనటి విజయశాంతి ఆవిష్కరించారు.. అనంతరం ఆమె మాట్లాడారు. నేటి ట్రెండ్‌ను దృష్టిలో పెట్టుకుని యూత్‌ఫుల్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కించినట్టుగా తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు హర్షచౌదరి, నిర్మాత టి.శివరామకృష్ణారావు మాట్లాడారు. సాయికుమార్, పోసాని, శివన్నారాయణ, వేణు వండర్స్, జెన్ని, గౌతంరాజు నటిస్తున్నారు.

## యూత్‌ను టార్గెట్ చేస్తూ 'రేవ్ పార్టీ'



సినిమాకు నేడు గ్లోబల్ మార్కెట్ ఓపెన్ అయ్యింది.. పాన్ ఇండియా స్థాయి నుంచి పాన్ వరల్డ్ స్థాయికి ప్రాంతీయ సినిమా ఎదిగింది.. దానికి తగ్గట్టుగానే ప్రేక్షకుడి ఆలోచన మారింది.. సినిమాను చూసే కోణం మారింది... మూవీ లవర్స్ అభిరుచికి తగ్గట్టుగానే నేటి తరం దర్శకుడు తెరకెక్కించే చిత్రాల్లో ఆ వైవిధ్యం కొట్టొచ్చినట్టు కన్పిస్తుంది.. వినూత్నమైన సినిమాను అలరించే ప్రేక్షకుల కోసం వస్తున్న సినిమా రేవ్ పార్టీ.. బోనగాని ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రాజు బోనగాని దర్శకత్వ సారథ్యం లో పాన్‌ఇండియాస్థాయిలో తెరకె క్కుతోంది.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో చిత్రీకరణ జరుపుకోవటానికి సిద్ధ మైంది.. ఉగాది సందర్భంగా శుక్రవారం పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నిర్మాత అభిషేక్ అగర్వాల్, టైగర్‌నాగేశ్వర్ దర్శకుడు వంశీ, మేజర్, గూఢచారి డైరెక్టర్ శశికిరణ్ తిక్కా, యుఎఫ్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ చిత్రంతో క్రిష్ సిద్ధిపల్లి హీరోగా నటిస్తున్నారు.. దర్శకుడు రాజు మాట్లాడుతూ, ఒకే షెడ్యూల్‌లో ఈచిత్రాన్ని పూర్తిచేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

## 'నారాయణ అండ్ కో'

యంగ్ హీరో సుధాకర్ కోమాకుల ప్రస్తుతం చిన్న పాపిశెట్టి దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్లపై పాపిశెట్టి బ్రదర్స్ తో కలిసి సుధాకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. తాజాగా ఈచిత్రం టైటిల్‌ను విడుదల చేశారు.. ఈచిత్రానికి నారాయణ అండ్ కో అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఫిక్స్‌చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ హీరో, అతని కుటుంబాన్ని పరిచయం చేస్తోంది. ఇది ఒక విలక్షణ మైన కుటుంబ కథా చిత్రం.. ఆమని, దేవిప్రసాద్ ఇద్దరు అబ్బాయిల తల్లిదండ్రులుగా నటించారు. హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఈచిత్రం షూటింగ్ పార్ట్‌పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది..


























BREZZA

E-BOOK* TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI ARENA DEALERSHIP

**AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN:** (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. **S.B. MOTORS:** (RAJAHMUNDRY) CALL: 0883-2442410. **SATTI BABU:** (KAKINADA) CALL: 0883-2442410. **JAYABHERI:** (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. **E-OUTLETS: VARUN:** (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. **JAYABHERI:** (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. **SATTI BABU:** (TUNI) CALL: 0883-2442410. **S. B. MOTORS:** (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Terms and conditions apply. Creative Visualization. Black Glass on the vehicle is due to lighting effect. Features and accessories shown may not be part of standard fitment. Images used are for illustration purposes only **Ex – Showroom Price Delhi.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.